

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

జగన్ మార్క్ అంటూ కొత్త నాటకాలు తెరపైకి తెచ్చారు. విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచడం జగన్ మార్క్, పెట్రోల్, డీజిల్ ధరలు యథేచ్ఛగా పెంచడం జగన్ మార్క్ రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం.. జగన్ మార్క్ గంజాయి సరఫరాలో ఏపీ నంబర్ వన్.. జగన్ మార్క్, డ్వాక్రా మహిళలలో పొదుపు చేయించడం టీడీపీ మార్క్ పేద పిల్లల చదువుల కోసం విదేశీ విద్య అందించడం టీడీపీ మార్క్, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ.. టీడీపీ మార్క్ రైతు బిడ్డలను లక్షాధికారులను చేయడం టీడీపీ మార్క్. - నారా చంద్రబాబునాయుడు


రక్షిత తాగునీరూ ఇవ్వలేరా జగన్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన లోకేష్ 2

ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ - లోకేష్ 5

తప్పుచేసి దొరికిన దొంగ సజ్జల - ధూళిపాళ్ల 14




## పార్టీ కోసం కష్టపడిన నేతల భవిష్యత్ కూడా చూడాలి

- వైసీపీ ముఖ్యనేతలు టచ్‌లోకి వస్తున్నారు
- అందరినీ తీసుకోలేము కదా
- పార్టీ నేతలతో సమావేశంలో స్పష్టం చేసిన చంద్రబాబు

6

# హోదా గురించి ఏనాడైనా అడిగారా

- రాష్ట్రం పరువు తీస్తున్న ఎంపీలు
- గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
- సాలూరు శంఖారావం సభలో లోకేష్

5



32 కౌంట్‌డౌన్ కామెంట్రీ



విశాఖ రాజధానిగా ఏర్పడే వరకూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగిస్తే బావుంటుందని వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ అభ్యర్థి వైవీ సుబ్బారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఉన్నదాన్ని ఉంచలేదు
లేనిదాన్ని.. తేల్చలేదు
ఉండీ, లేకున్నాదాన్ని
ఆంధ్ర ఎటూ.. కాంచలేదు

మేధావుల సభకెళ్లే
మతితక్కువ సుబ్బన్నా!
రాజధాని ఊసెత్తకు
నవ్వుతారు.. ఫక్కున!!

పొరబాటున ఒక్కమాట
పళ్లు-రాల గొట్టెకదా..
అరకొరగా తమరి తెలివి
ఎల్లలన్ని దాటెగదా..!!

నోరుజారు పాటవాన్ని
మరోమారు చూపకు..
పదవి జారు మాటలను
పెదవి జారబోనీకు!

-మహాదేవ

## చేనేతలకు చేయూతనిస్తా

- చేనేతల వస్త్రాలను ప్రమోట్ చేస్తా..
- చంద్రబాబు సీఎం అయితేనే చేనేతలకు సంక్షేమం
- రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో చేనేత మహిళలు విజ్ఞతతో ఆలోచించాలి
- చేనేత మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

8



## గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

- టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ
- ప్రజల్ని పిచ్చివాళ్లను చేసేలా సుబ్బారెడ్డి మాటలు
- అన్ని పార్టీలు, ప్రజల అభిప్రాయం మేరకే రాజధానిగా అమరావతి నిర్ణయం
- వాస్తవాలకు ప్రతిరూపం 'రాజధాని ఫైల్స్'
- జగన్‌ను రాష్ట్రంలోనే లేకుండా తరిమేయాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు



7

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో

## వైసీపీకి షాక్

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ముగ్గురు జడ్పీటీసీలు, నేతలు



11

ముఖ్యమంత్రి కావటమే

## నా సంకల్పం.. జీవన లక్ష్యం

జగన్‌రెడ్డి అంతరంగాన్ని వెల్లడించిన 'యాత్ర-2'

13

రా కదిలిరా సభకు

## పోలీసుల అడ్డంకులు

- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం

4

కార్యకర్తలే

## మాకు శ్రీరామ రక్ష

- వారిని ఆదుకోవడం మా కర్తవ్యం
- నిజం గెలవాలి పర్యటనలో భువనేశ్వరి వ్యాఖ్యలు
- కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం అందజేత

9

చైతన్యరథం

# రక్షిత తాగునీరూ ఇవ్వలేరా

## జగన్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన లోకేష్

- ఇద్దరు చనిపోయినా ప్రభుత్వానికి పట్టదా
- సీఎంకు కనీసం సమీక్షించే తీరిక లేదా
- జగన్ మీద సినిమా తీస్తే భూములు కట్టబెట్టేస్తారా
- బీసీలు కలిసికట్టుగా పోరాడి జగన్ బ్యాక్‌బోన్ విరిచేయాలి
- సూపర్-6తో మరింత మెరుగైన సంక్షేమం



పార్వతీపురం: ప్రజలకు సురక్షిత తాగునీరు కూడా అందించలేని అసమర్థ పాలకుడు జగన్‌రెడ్డి అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదో చెత్త ప్రభుత్వం. నిన్నగాక మొన్న గుంటూరులో కార్పొరేషన్ సరఫరా చేసిన కలుషిత నీరు తాగి ఇద్దరు చనిపోయారు. వందలాది మంది ఆసుపత్రి పాలయ్యారు. పరిస్థితి ఇంత సీరియస్‌గా ఉన్నా ఈ ప్రభుత్వానికి సమీక్ష చేసే తీరిక కూడా లేదని లోకేష్ దుయ్యబట్టారు. పార్వతీపురంలో బుధవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఈ మధ్య జగన్‌రెడ్డి ఎక్కడా కనిపించడం లేదు.. మీకు ఎక్కడైనా కనిపిస్తున్నారా.. తాడేపల్లి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సరఫరాచేసిన నీళ్లు తాగి జగన్‌రెడ్డికి డయేరియా వచ్చింది. అందుకే ఎప్పుడన్నా బయటకు వచ్చే ముఖ్యమంత్రి ఈ మధ్య అసలు బయటకు రావటం లేదని లోకేష్ ఎద్దేవా చేశారు.

ఆరోగ్యశాఖ మంత్రి రజినీని అడుగుతున్నా.. అమ్మా రజినీ... నాడు మహానాడులో చంద్రబాబు నాటిన తులసి మొక్కనని చెప్పుకున్నావ్.. మరి వైసీపీలో చేరాక జగన్ నాటిన గంజాయి మొక్కగా ఎలా మారారమ్మా అని లోకేష్ ప్రశ్నించారు. పరిస్థితి విషమిస్తున్నా ముఖ్యమంత్రి, కనీసం ఆరోగ్యశాఖ మంత్రి కూడా సమీక్ష చేయలేదు. ఇదొక దున్నపోతు ప్రభుత్వం. ముల్లకర్ర తీసుకుని కొట్టాలని లోకేష్ అన్నారు.

### అల్లూరి నడిచిన నేలలో..

మా శంఖారావం సభకు వైకాపా దిష్టి తగిలినట్లుంది. మొదటిసారి సభలో జనరేటర్ కాలిపోయింది. ఈ సమావేశానికి విచ్చేసిన పెద్దలు,నా కుటుంబ సభ్యుల సమానులైన పార్టీ కార్యకర్తలకు నమస్కారాలు. ఉత్తరాంధ్ర దద్దరిల్లింది. ఉత్తరాంధ్ర యూత్ పవర్ అదిరిపోయింది. ఉద్యమాల,పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర గడ్డ. ఫ్యాన్‌కు షాకిచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. విజయనగరం జిల్లా పేరు చెప్పగానే గుర్తొచ్చేది రాజసం. ఉత్తరాంధ్ర అంటే పైడితల్లి అమ్మవారు గుర్తుకు వస్తారు. అల్లూరి సీతారామరాజు నడిచిన నేల ఈ విజయనగరం నేల. ఇలాంటి పవిత్ర నేలపై అడుగుపెట్టడం నా అదృష్టంగా భావిస్తున్నానని లోకేష్ అన్నారు.

### నీ సొంత భూమి ఇవ్వొచ్చుగా..

జగన్‌రెడ్డికి సినిమా పిచ్చి ఎక్కువైంది. పవన్ లాగా సినిమాల్లో పోటీ పడాలనుకుంటున్నారు. ఆ వంకర నవ్వుతో సినిమా చేయలేడు. ఇమేజ్ పెంచుకోవడానికి సినిమాలు తీస్తాడు. ఓవైపు వ్యూహం, మరోవైపు యాత్ర సినిమా అంటారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు ఫ్రీగా టికెట్లు ఇచ్చినా సినిమా చూడటం లేదు. సినిమా అట్టర్ ఫ్లాప్. వైకాపా పని అయిపోయింది, ఇక అంతిమయాత్రే అంటున్నారు. మొదటిరోజు కూడా ఎవరూ చూడలేదు. కానీ సినిమా తీసి నష్టపోయిన ప్రొడ్యూసర్ జగన్‌రెడ్డి దగ్గరికి వెళ్లి ఆదుకోమంటే ఛీ పో అన్నారు. అతడికి కోపం వచ్చి అంతిమయాత్ర పోస్టర్ వేసి చూపించారు. డబ్బులు ఇవ్వకపోతే అంతిమయాత్ర సినిమా తీస్తాననడంతో భయపడిపోయి హార్సిలీ హిల్స్‌లో ఖరీదైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చారు. అది ప్రజల కోసం తీసిన సినిమా కాదు.. మీ మెప్పు కోసం తీసిన సినిమా. వాళ్లకు భూమి ఇవ్వాలనుకుంటే తాడేపల్లిలోనో, ఇడుపుల పాయలోనో రెండు ఎకరాలు ఇవ్వొచ్చు కదా. బెంగుళూరులో 32ఎకరాల్లో ప్యాలెస్ ఉంది కదా. అందులో రెండు ఎకరాలు ఇవ్వొచ్చు కదా. ప్రజల సొమ్మును ఎందుకు అప్పనంగా ఇస్తున్నావ్? ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా లూటీ చేస్తున్నాడని లోకేష్ మండిపడ్డారు.

### ఛీకొట్టిన జనం

జగన్ ను చూస్తే పిట్టల దొర గుర్తుకు వస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఖేలో ఇండియాను ఆడుదాం ఆంధ్రా అనిమార్చారు. అదికాస్తా విఫలమైంది. మా జీవితాలతో ఆడిందిచాలు, ఇక వెళ్లండి అని జనం ఛీకొట్టారు. ఆడుదాం ఆంధ్రాలో కూడా రాజకీయాలు తీసుకువచ్చారు. ఎన్నికల ముందు నియోజకవర్గానికో స్టేడియం నిర్మిస్తామన్నారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తామన్నారు. ఏ నియోజకవర్గంలో అయినా అవి ఏర్పాటుచేశారా? జగన్ ఐపీఎల్ టీం పెడతామంటున్నారు. దాని పేరు కోడికత్తి వారియర్స్. ఆ టీమ్‌లో ప్లేయర్స్‌గా బాబాయిని గొడ్డలితో నరికిచంపిన ఆల్ రౌండర్ అవినాష్‌రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్ యాదవ్, అరగంట స్టార్ అంబటి రాంబాబు,గంట స్టార్ అవంతి శ్రీనివాస్, సీనియర్ బ్యాట్స్‌మెన్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ ఎంపీ మార్గాని భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, కమెడియన్ బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆటగాళ్లగా ఉంటారని లోకేష్ ఎద్దేవా చేశారు.

### బీసీలు కలిసికట్టుగా పోరాడాలి

నాకు కులం లేదు, పార్టీ లేదు, మతంలేదు అంటాడు. ఇప్పుడు కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారు.కొత్తగా వైకాపా నాయకులు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారు. అది కాస్తా తుస్సుమంది. జగన్ సామాజిక అన్యాయం చేస్తున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యేలే చెబుతున్నారు.అసలు వైకాపాలోనే సామాజిక న్యాయం లేదు. ఇప్పటివరకు 63మంది ఎమ్మెల్యేలను మార్చారు. 16 మంది ఎంపీలను ట్రాన్స్‌ఫర్ చేశారు. వారిలో 90 శాతం మంది బీసీ, ఎస్సీలే ఉన్నారు. వారి పార్టీకి చెందిన బీసీ నాయకుడు జంగా కృష్ణమూర్తి ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నారు. ఆయనకు తగిన గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు.

పద్మశాలి వర్గానికి చెందిన వైసిపి ఎంపీ సంజీవ్ కూడా తనకు తగిన గౌరవం లేదని చెప్పారు. బీసీలను ఎదగనివ్వడం లేదన్నారు.ఎమ్మెల్యే పార్థసారథి సీఎంను కలిసేందుకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదు. బీసీలకు రావాల్సిన 27సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి. స్థానికసంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్ తగ్గించి 16,500 పోస్టులు దూరం చేశారు. బీసీలకు నేను హామీ ఇస్తున్నా..10శాతం రిజర్వేషన్లు మళ్లీ తీసుకొస్తాం. అమర్‌నాథ్ గౌడ్ అనే బీసీ విద్యార్థిని కిరాతకంగా కొట్టి, పెట్రోల్ పోసి తగలబెట్టారు. తన అక్కను ఏడిపిస్తున్నారని అడిగినందుకు వైకాపా నేత ఈ దురాగతానికి పాల్పడ్డారు.ఆ సోదరుడి అక్కను మా తల్లి భువనేశ్వరి చదివిస్తున్నారు.బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్‌బోన్ అన్నారు. ఇప్పుడు జగన్ వారి వెన్నెముకను విరుస్తున్నారు. బీసీలపై 27వేల కేసులు పెట్టారు. జయహో బీసీ అంటూ కలిసికట్టుగా పోరాడి బీసీలంతా జగన్ వెన్నెముక విరగ్గొట్టాలి. ఏపీ వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు అందరూ కలిసికట్టుగా నడవాలి. దామాషా ప్రకారం నిధులు కేటాయించి కార్పొరేషన్లు బలోపేతం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### గాలిపైనా పన్ను వేస్తారు

జగన్‌రెడ్డి కటింగ్,ఫిట్టింగ్ మాస్టర్.బల్లపైన బులుగు బటన్ నొక్కి అకౌంట్‌లో రూ.10వేసి, బల్లకింద ఉన్న రెడ్ బటన్‌తో వందరూపాయలు లాగేస్తున్నారు. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. లిక్కర్ రేట్లు పెంచారు. చెత్తపైన పన్ను వేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి బాదుడే బాదుడు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్, పెన్షన్‌లు కట్... ఇలా 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ తో లిక్కర్ రేట్లు పెంచారు. చివరికి గాలిపైనా పన్నువేసే వ్యక్తి జగన్ అని లోకేష్ దుయ్యబట్టారు.

### సూపర్-6తో మెరుగైన సంక్షేమం

ఏపీకి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. కేజీ రూ.2కే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రూ.50కే హార్స్ పవర్ మోటార్ ఇచ్చారు. చంద్రబాబు దీపం పథకం వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారు. మీ కష్టాలను తీర్చే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుంది. అందుకే చంద్రబాబునాయుడు- పవనన్న సూపర్-6 హామీలు ప్రకటించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అప్పటివరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. ప్రతి ఏడాది డీఎస్సీ భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తాం. జీవో 3 పునరుద్ధరించి షెడ్యూలు ఏరియాలో గిరిజనులకే ఉద్యోగాలు ఇస్తాం. స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇస్తాం, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు మన ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి రైతుకు అండగా నిలబడేందుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు ఇచ్చి ఆదుకునే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

### పసుపు జెండాను చూస్తే చాలు..

టీడీపీ అంటే కార్యకర్తల పార్టీ. వైకాపా వారికి ఉత్సాహం రావాలంటే బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ కావాలి. మన కార్యకర్తలకు పసుపు జెండాను చూస్తే ఉత్సాహం వస్తుంది. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వంద కోట్లు ఖర్చు చేశాము. చనిపోయిన కార్యకర్తల కుటుంబాల పిల్లలను మా తల్లి భువనేశ్వరి చదివిస్తున్నారు.

### ఒక్క హామీ అయినా..

పాదయాత్రలో విజయనగరం జిల్లాకు జగన్ 50 హామీలు ఇచ్చారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తిచేస్తామన్నారు, చేశారా? రామతీర్థం ప్రాజెక్టు పూర్తిచేస్తామన్నారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తిచేయలేదు. గోస్తనీ-చంపావతి నదుల అనుసంధానం చేయలేదు. రామభద్రాపురం, పెద్దగడ్డ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి చేయలేదు. సాలూరు బై పాస్ రోడ్డు, పాలేరు నదిపై డ్యామ్ నిర్మాణం, స్వర్ణముఖి-చింతగడ్డపై బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. ఏమైనా చేశారా? పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తామనే హామీని నిలబెట్టుకోలేదు. కనీసం రోడ్డుపై గుంతలు కూడా పూడ్చలేకపోతున్నాడు. నాడు, నేడు ఎప్పుడూ విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయే.

రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు నిర్మించాం. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు భూసేకరణ చేశాం. టిడ్కో ఇళ్లు కట్టించాం. అయినా 2019లో మనం ఓడిపోయాం. ఉత్తరాంధ్ర ప్రజలకు హామీ ఇస్తున్నా..మరో 2 నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది. పరిశ్రమలు తెచ్చి స్థానికంగా ఉద్యోగాలు అందించే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటానని లోకేష్ హామీ ఇచ్చారు.

### టీడీపీ హయాంలోనే అభివృద్ధి

పార్వతీపురంలో చిరంజీవి మాస్టారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వెయ్యి కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. రూ.350 కోట్ల తండాలకు రోడ్లు వేశాం. పార్వతీపురం హెడ్ క్వార్టర్ లో పేదలకు 560 టిడ్కో ఇళ్లు నిర్మించాం. 66 కోట్లతో తాగునీటి సమస్యను పరిష్కరించాం. ఏరియా ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేశాం. జంఝావతి రిజర్వాయర్ కు రూ.43 కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం పనులు నిలిపివేసింది. హార్టికల్చర్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్, రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా ఆనాడు ఏర్పాటుచేశాం. టీడీపీ పాలనలో పార్వతీపురం నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచిందని లోకేష్ అన్నారు.

### అవినీతికి చిరునామాగా..

నేడు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే జోగారావు. ఆయనకు అవినీతి రావు అని పేరు పెట్టాలేమో. ఎక్కడ భూమి కనిపించినా కబ్జా చేస్తున్నారు. ఎక్కడ చెరువు కనిపించినా పట్టాలు సృష్టిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను కూడా అమ్ముకుంటున్నారు. పెద్ద సైకో జగన్ రెడ్డి అయితే చిన్న సైకో జోగారావు. ఏకంగా ఎమ్మార్వో సంతకాన్నే ఫోర్జరీ చేస్తున్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను ఎక్కడా చూడలేదు. టీడీపీ అధికారంలోకి రాగానే ఎంక్వైరీ వేసి, కబ్జా చేసిన భూములన్నీ స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు ఇస్తామని లోకేష్ అన్నారు.

### మోడల్ పట్టణంగా పార్వతీపురం

2024లో టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపించండి. పార్వతీపురానికి బైపాస్ రోడ్డు వేస్తాం, జంఝావతి రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తాం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. ఆదారు మినీ రిజర్వాయర్ ద్వారా తండాలకు మంచినీరు ఇస్తాం, సీతానగరం, బలిజపేట మండలాలకు తోటపల్లి నుంచి సాగునీరు అందిస్తాం.

పార్వతీపురం శివార్లలో డంపింగ్ యార్డ్ తీసుకువచ్చే బాధ్యత, పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకుంటాం. స్పోర్ట్ స్టేడియం నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు

అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. మన టీడీపీ కౌన్సిలర్ నారాయణ రావుని కొట్టి ఆయనపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. దానికి కారణం తాగునీరు అందించాలని, వార్డుని డెవలప్ చేయాలని అడగడమే? ఆయనపై కేసులు పెట్టి పది రోజులు వార్డుకు తాగునీరు రాకుండా చేశారు.

ఎంత అన్యాయం? చట్టాన్ని అతిక్రమించిన వారి పేర్లు రెడ్ బుక్ లో రాసుకున్నా. వారిని జైలుకు పంపిస్తాం. నాపై 22 కేసులు పెట్టారు. రెడ్ బుక్ పైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. ఇక్కడే ఉంటా రండి. చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టారు. 40 ఏళ్లు ప్రజాసేవ చేశారు. ఆయనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదు. అవినీతిపై చర్చకు సిద్ధం. వైసిపి పాలనలో ఎక్కువ కేసులున్న కార్యకర్తలకు అంతపెద్ద నామినేటెడ్ పదవులు ఇస్తాం. వచ్చే రెండు నెలలు కష్టపడి టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ సిద్ధంగా ఉంటుంది. మన లక్ష్యం ఒక్కటే ఆంధ్ర రాష్ట్రం నుంచి సైకో జగన్ ను తరిమికొట్టాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం



# రా కదిలిరా సభకు పోలీసుల అడ్డంకులు

- ❑ వ్యవస్థలను అడ్డం పెట్టుకొని రాజకీయం
- ❑ ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే కుట్ర
- ❑ ఏర్పాట్లు పూర్తయిన తర్వాత అడ్డంకులు సృష్టిస్తున్న ప్రభుత్వం
- ❑ అధికారంతో సభను అడ్డుకోలేరు
- ❑ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం

పర్చూరు: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన రా కదలిరా కార్యక్రమానికి అధికార పార్టీ అడ్డంకులు సృష్టిస్తుంది. వైసీపీ ప్రభుత్వం.. పోలీస్ అధికారులతో తన మార్కు రాజకీయానికి తెర లేపింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు సభ నిర్వహణకు అన్ని అనుమతులు కోరుతూ నిర్వాహకులు దరఖాస్తులు సైతం చేశారు. దీంతోపాటు అధినేత రాక కోసం హెలిప్యాడ్ అనుమతికి సైతం ఆర్ అండ్ బి అధికారులకు దరఖాస్తు చేశారు. లక్షలాది మందితో సభ నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంకొల్లు లోని పావులూరు రోడ్డులో గల ఓ రైతు దేవాదాయ శాఖ భూములను లీజుకు తీసుకోవడంతో ఆ స్థలంలో సభ నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులకు రైతు సమ్మతితో దరఖాస్తు చేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అగ్ర నేతలతో బహిరంగ సభకు తారక రామ విజయభేరి ప్రాంగణంగా నామకరణం చేసి భూమి పూజ కార్యక్రమాన్ని సైతం కనులు పండుగ నిర్వహించారు. భూమిని చదును చేసి అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత రాత్రి సమయంలో దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారని, పోలీసులు పనులు నిలిపివేయాలంటూ హుకుం జారీ చేశారు. రైతు ఇష్ట ప్రకారం లిఖితపూర్వకంగా బహిరంగ సభ నిర్వహణకు అన్ని శాఖలకు దరఖాస్తు చేసి వారి అనుమతితోనే పనులు పూర్తి చేశారు. లక్షలాది మందితో సభ నిర్వహిస్తున్నారని సభను భగ్నం చేసేందుకు ప్రభుత్వ పెద్దలు కుట్రపన్నారు. దీనిలో భాగంగా బహిరంగ సభను అడ్డుకోవాలనే దురుద్దేశంతో పోలీసులతో వైసిపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుంది. అయితే దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు కాపీని అడిగినప్పటికీ స్పందించకుండా పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సభ నిలిపివేసేందుకు ప్రభుత్వ శాఖలతో అడ్డంకులు సృష్టించడాన్ని ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కుట్రలను మానుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# యువనేత నారా లోకేష్ ఉమ్మడి విజయనగరం జిల్లా శంఖారావం

## 15-2-2024 (బుధవారం) కార్యక్రమ వివరాలు

**రాజాం అసెంబ్లీ నియోజకవర్గం**

**ఉదయం**

10.15 - విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రసంగం ప్రసంగం.
10.20 - విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగమాధవి ప్రసంగం.
10.25 - మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.32 - రాజాం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వై.రాజు ప్రసంగం.
10.34 - రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీ మోహన్ ప్రసంగం.
10.36 - రాజాం శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 -పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
11.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా బాబు సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
12.10 - యువనేత నారా లోకేష్ చీపురుపల్లి చేరిక.
12.45 - చీపురుపల్లి పట్టణంలో భోజన విరామం.

**చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం**

**మధ్యాహ్నం**

2.15 - విజయనగరం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రసంగం.
2.20 - విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగ మాధవి ప్రసంగం.
2.25 - మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
2.32 - చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వి.శ్రీనివాసరావు ప్రసంగం.
2.34 - చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున ప్రసంగం.
2.36 - చీపురుపల్లి శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
2.56 - పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.26 - పార్టీ కేడర్ కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
3.28 - పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.29 - పార్టీకేడర్ తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.00 - యువనేత ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**ఎచ్చెర్ల నియోజకవర్గం**

**సాయంత్రం**

4.45 - విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రసంగం.
4.50 - విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగ మాధవి ప్రసంగం.
4.55 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
5.02 -ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త విశ్వక్ సేన్ ప్రసంగం.
5.04 - ఎచ్చెర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కళా వెంకట్రావు ప్రసంగం.
5.06 - ఎచ్చెర్ల శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.26 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
5.56 - పార్టీ కేడర్ కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
5.58 -టిడిపి కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
5.59 - పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.00 - రోడ్డుమార్గం ద్వారా నెల్లిమర్ల ప్రయాణం.
6.40 - నెల్లిమర్ల చేరుకుని, అక్కడ బస చేస్తారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

# వాలంటీర్లకు వందనం

\- సాక్షి వార్త



### నిప్పులాంటి నిజం

- రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు అరాచక శక్తులుగా మారారు. ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామనే ముసుగులో గ్రామాల్లో, పట్టణాల్లో కొందరు వాలంటీర్లు మారీచుల అవతారం ఎత్తి సాగిస్తున్న అసాంఘిక కార్యకలపాలకు అంతే లేకుండా పోయింది.
- మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలకు పాల్పడటం, ఇసుక అక్రమ రవాణా, వృద్ధుల పింఛన్ల సొమ్ము కాజేయడం, అక్రమ మద్యం తరలించడం, ఖాళీగా వున్న స్థలాలు ఆక్రమించడం, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం, హత్యలకు పాల్పడటం ఇలా లెక్కకు మించి నేరాలకు పాల్పడుతున్నారు.
- ఇటువంటి దుర్మార్గులకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అంటూ ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయాల ప్రజాధనం ఖర్చు చేసి పురస్కారాలు ఇవ్వడం సిగ్గుచేటు.
- రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లకు వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం.. ఏటా 1,566 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. గడిచిన నాలుగున్నరేళ్లలో 6వేల 264 కోట్ల రూపాయలు చెల్లించింది. ఏటా పురస్కారాలు, సత్కారాల ఖర్చులు, సెల్ ఫోన్ బిల్లులు, సాక్షి పత్రిక కొనుగోళ్ల కింద చెల్లించే రూ.825 కోట్లు కూడా కలిపితే వీరిపై వెచ్చిస్తున్న మొత్తం 7,089 కోట్ల రూపాయలు.
- ఇక వాలంటీర్లకు శిక్షణ పేరుతో ముఖ్యమంత్రి జగన్ తన సొంత పార్టీ రాజకీయ వ్యవహారాలు నడిపించేందుకు ఏర్పాటు చేసిన ఫీల్డ్ అపరేటింగ్ ఏజెన్సీకి నాలుగేళ్లలో కట్టబెట్టిన సొమ్ము 270 కోట్ల రూపాయలు. ఇది కూడా కలిపితే అయ్యే మొత్తం 7వేల 359 కోట్ల రూపాయలు.
- ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తూ వాలంటీర్లతో జగన్ ప్రజలకు అందిస్తున్న సేవ.. పింఛన్లు ఇవ్వడం, ఇతర పథకాల అమలుకు సహాయకారులుగా వినియోగించడమే. ఇది పైకి కన్పించే వాస్తవం. కానీ సేవ ముసుగులో ఎన్నికల్లో వైసీపీకి ఓటు వెయ్యకపోతే పథకాలు, పింఛన్లు రద్దు చేస్తామని వీరి ద్వారా ఓటర్లను బెదిరిస్తున్నారు.
- పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకొచ్చే భాధ్యతను, ముఖ్యమంత్రి బహిరంగ సభలకు జనాన్ని తరలించడానికి కూడా వాలంటీర్లను ఉపయోగించుకొంటున్నారు. రానున్న ఎన్నికల్లో వీరి ద్వారా పెద్దఎత్తున నగదు పంపిణీ చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్ రెడ్డి చూస్తున్నారు. దీనిపై ఎన్నికల సంఘం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి.

చైతన్యరథం

# హోదా గురించి ఏనాడైనా అడిగారా

- రాష్ట్రం పరువు తీస్తున్న ఎంపీలు
- గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
- సాలూరు శంఖారావం సభలో లోకేష్

సాలూరు: వైసీపీ ఎంపీలు ఏరోజైనా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కోసం కేంద్రాన్ని అడిగారా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. పైపెచ్చు రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడ్డారు. సాలూరులో బుధవారం జరిగిన శంఖారావం సభలో యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ 25కు 25 ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకువస్తామన్నారు.. మొత్తం వైసీపీకి 31 మంది ఎంపీలు ఉంటే ఏం పీకారని ధ్వజమెత్తారు. ఏనాడు ప్రత్యేక హెూదా గురించి అడగలేదు. పైగా కేంద్రంలో వైకాపా ఎంపీలు మన పరువు తీశారు. ఒక ఎంపీనేమో జిప్పులు విప్పదీసి అన్నీ చూపిస్తాడు, మరోఎంపీ బాబాయిని లేపేసిన వ్యక్తి.. సీబీఐ అరెస్ట్ చేసేందుకు వస్తే కర్నూలు ఆసుపత్రిలో దాక్కుంటాడు. ఓ ఎంపీ టిక్ టాక్, యూట్యూబ్ రీల్స్‌లో బిజీగా ఉంటాడు. ఓ ఎంపీ భార్య, కొడుకుని కిడ్నాప్ చేస్తే మొత్తం కుటుంబం పారిపోయి హైదరాబాద్ లో బతికే పరిస్థితి. ఇంకో పిల్లిగడ్డం ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నాడు. జగన్ కేసుల్లో ఏ-2. జగన్ చేసిన అవినీతి లెక్కలన్నీ పుస్తకంలో రాసుకోవడం ఆయన పని. అన్ని అవినీతి వ్యవహారాల్లో తన వాటా ఉందా అని చూసు కుంటాడు. ఆయన విశాఖపట్నంపై పడి పందికొక్కులా గా భూములు లాక్కున్నాడు. ప్రధాని దగ్గరకు వెళ్లి హెూదా అడగలేదు..వాళ్లను జైలుకు పంపవద్దని వేడు కుంటాడు. ఒక్క ఎంపీ అయినా ఏనాడైనా మన రాష్ట్రం గురించి ఆలోచించారా అని లోకేష్ ప్రశ్నించారు.



### రిమోట్ కంట్రోల్ ఎమ్మెల్యే

సాలూరులో గెలవకపోయినా టీడీపీ హయాంలో సాలూరును అభివృద్ధి చేశాం. హైవే కనెక్టివిటీ తీసుకువచ్చాం. ఓవర్ బ్రిడ్జిలు, బైపాస్ లు కూడా నిర్మించాం. జిగిరాం జూట్ మిల్ ను మనం తీసుకువస్తే ఇప్పుడు మూసేశారు. బీటీ, సీసీ రోడ్లు, డ్రెయిన్లు వేసింది టీడీపీ ప్రభుత్వం. సాలూరు పట్టణంలో నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించాం. అవి కూడా ఇవ్వలేని స్థితిలో వైకాపా ఉంది. 100 పడకల ఆసుపత్రికి నిధులు కేటాయిస్తే వైకాపా వచ్చిన తర్వాత వదిలేశారు. రాజన్న దొరని 4 సార్లు గెలిపించారు. ఉపముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. అలాంటప్పుడు ఎలా అభివృద్ధి చేయాలి? ఆయన వద్ద ఇంకులేని పెన్ను ఉంది. కానీ ఇంకు చిన్న శీను దగ్గర ఉంటుంది. ఆయన ఇంకు పోస్తేనే ఈ పెన్ను రాస్తుంది. రిమోట్ కంట్రోల్ ఎమ్మెల్యే. చిన్న శ్రీను వద్ద రిమోట్ ఉంటుంది. లెఫ్ట్ తిరగమంటే లెఫ్ట్, రైట్ తిరగమంటే రైట్ తిరుగుతారు.

### అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

ఉపముఖ్యమంత్రి అయినా మన జీవితాల్లో మార్పు వచ్చిందా? ఒకసారి కోర్టు ద్వారా ఎమ్మెల్యే అయ్యారు. పెద్ద ఎత్తున భూకబ్జాలు చేసి బినామీ పేర్లపై పెట్టారు. గిరిజనుల సమస్యలను ఒక్కటి కూడా పరిష్కరించలేక పోతున్నారు. 2024లో టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. రెండేళ్లలో 100పడకల ఆసుపత్రిని పూర్తిచేస్తాం. యుద్ధ ప్రాతి పదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఐటీడీఏలకి తగిన నిధులు ఇచ్చి తండాల్లో ఇళ్లు నిర్మిస్తాం. ఇక్కడ లారీ బిజినెస్ పై చాలా మంది ఆధారపడిఉన్నారు. లారీ డ్రైవర్,ఓనర్లను కలిశా. వారిపైనా బాదుడే బాదుడే. రెండు నెలలు ఓపిక పడితే దేశంలోనే అతి తక్కువ పన్ను వేసే బాధ్యత తీసుకుంటాం. మూతపడిన జూట్ మిల్లు తెరిపించే బాధ్యత మేం తీసుకుంటాం. కియా మాదిరిగా ఉత్తరాంధ్రకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకువస్తాం. సెజ్ ఏర్పాటుచేసి స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తాం. జీవో 3 పునరుద్దరిస్తాం. గిరిజనులకు ఆగిపోయిన 17 సంక్షేమ కార్యక్రమాలు పునురుద్ధరిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ నియోజకవర్గాల్లో 7కు 7 టీడీపీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని లోకేష్ అన్నారు.





# ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్

- మొత్తం దోచేస్తున్నారు
- తిన్నదంతా కక్కిస్తాం
- పనిచేసే వారికే పదవులు
- బొబ్బిలి శంఖారావం సభలో లోకేష్

ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. బొబ్బిలిలలో బుధవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ మూడు రాజధానులు అని మూడు ముక్కలాట ఆడారు. ఒక్క ఇటుక వేయలేదు. ఈ ప్రాం తాన్ని దోచుకునేందుకు మూడు కుటుంబాలకు జగన్ లైసెన్స్ ఇచ్చారు. బొత్స, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి కలిసి భూములు, చెరువులు కబ్జా చేస్తున్నారు. టీడీపీ రాగానే తిన్నదంతా కక్కిస్తాం. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారు. మూతపడి న షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని చెప్పి మోసం చేశారు. ఏకంగా రూ.500కోట్ల ప్రజా ధనంతో విశాఖ లో ప్యాలెస్ కట్టుకున్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం కనీసం భూములు కూడా కేటాయిం చలేదు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పెద్దలు పోరాడి తీసుకువచ్చా రు. దీనిని ప్రైవేటీకరించేందుకు జగన్ కుట్ర పన్నారు. కానీ ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై ప్లాంట్ అమ్మాలని చూస్తున్నాడు. అవసరమైతే ఆ ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఆ బాధ్యత మనం తీసుకుంటాం. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిం చేలా చేస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

### పౌరుషాల గడ్డ బొబ్బిలి

ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర..పోరాటాల గడ్డ ఉత్త రాంధ్ర. పౌరుషాల పురిటిగడ్డ ఈ బొబ్బిలి. తాడేపల్లి కొంపలో మియావ్ అనే పిల్లి ఉంది. మనమంతా గట్టిగా పోరాడితే మియావ్ అనే పిల్లి అక్కడి నుండి పారిపోతుంది. శ్రీపైడితల్లి అమ్మవారున్న పుణ్యభూమి ఈ ఉమ్మడి విజయనగరం జిల్లా అని లోకేష్ అన్నారు.

### తగ్గేదే లేదు

2019 నుంచి 2024 వరకు మనపై అనేక కేసులు పెట్టారు. నాపై 22 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ కేసు



పెట్టారు. అటెమ్ట్ మర్డర్ కేసు పెట్టారు. 2019కి ముందు ఏనాడూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేదు. అయినా ఈ లోకేష్ తగ్గేదే లేదు. ఏ అధికారి చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టారో, వైకాపా నాయకులు ఇబ్బంది పెట్టారో వారి పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయి. జనసేన వాళ్లు కూడా పేర్లు పంపిస్తున్నారు. రెండు నెలలు ఓపిక పట్టండి. వారిపై జ్యుడీషియరీ ఎంక్వైరీ వేసి జైలుకు పంపే బాధ్యత నేను తీసుకుంటానని లోకేష్ స్పష్టం చేశారు.

### మొదట ఫోన్ చేసింది పవనన్న

ఎన్టీఆర్ మీ అందరికీ రాముడు, చంద్రబాబు దేవుడు,లోకేష్ వైకాపా వాళ్లకు మూర్ఖుడు. చంద్రబాబు ను ఆనాడు అక్రమంగా రిమాండ్‌కు పంపిస్తే నాకు మొదట ఫోన్ చేసింది పవనన్న. మీకు అండగా నిల బడతానని, ఏం కావాలన్నా ఒక్క ఫోన్‌చాలని చెప్పారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పవన్ రాష్ట్రానికి వస్తుంటే ఆయన విమానానికి పర్మిషన్ క్యాన్సిల్ చేసిందీ ప్రభుత్వం. రోడ్డు మార్గంలో రావాలని ప్రయత్నిస్తే ఏపీ బోర్డర్ లో 3గంటలు ఆపేశారు. ఆంధ్రా ఏమైనా పాకిస్థానా? ఈ సద్దాం హుస్సేన్ పాలన వల్ల ఆంధ్రా పాకిస్థాన్ లా మారిపోయింది. అందుకే సైకో జగన్‌ను తరిమి కొట్టాలని చంద్రబాబు-పవన్ నిర్ణయించుకున్నారు. పవనన్న చెప్పినట్లు హలో ఏపీ-బైబై వైసిపి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తుంది. వారికి రూ.5 ఇస్తే చాలు. వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### పనిచేసే వారినే ప్రోత్సహిస్తా

టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సీనియర్లు, జూనియర్లు అందరినీ గౌరవిస్తా. కానీ పనిచేసే వారినే ప్రోత్సహిస్తా. కార్యకర్త లందరూ ప్రతిగడపకు వెళ్లి సూపర్-6 కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. టీడీపీ కార్యక్రమాలను ప్రజ ల్లోకి బాగా తీసుకెళ్లిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి ఇస్తానని లోకేష్ చెప్పారు.

### టీడీపీ హయాంలోనే అభివృద్ధి

బొబ్బిలి నియోజకవర్గంలో సుజయకృష్ణరంగారావు మంత్రిగా ఉన్నప్పుడు అద్భుతంగా అభివృద్ధి చేశారు. రోడ్లు, బ్రిడ్జిలు, ఇళ్లు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేశారు. కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే గురించి మాట్లాడే పరిస్థితి లేదు. పక్క నియోజకవర్గా ల్లో కనీసం ఇంకుపెన్ను ఉన్న ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ ఈ నియోజకవర్గంలో పెన్నుకు ఇంకును మరొ కరు పోసే పరిస్థితి. కొండదేవుల పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును టీడీపీ ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం ఆపేసింది. వెంగళరాయసాగర్ విస్తరణ పనులు మనం ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం ఆపేసింది. పెద్దగడ్డ నీళ్లను రామభద్ర పురం గడ్డ ఆయకట్టుకు అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. వేదావతి బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం. జిల్లాలో పెండింగులో ఉన్న సీసీరోడ్లు, బీటీ రోడ్లు కూడా వేస్తాం. తప్పకుండా డిగ్రీ కాలేజీ, ఇంటర్ కాలేజీ, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

### క్యాన్సర్ ఆసుపత్రి తీసుకొస్తా

మన జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి తీసుకురావాల్సిన అవసరం ఉంది. నా ముద్దుల మావయ్య.. మీ అందరి బాలయ్య హైదరాబాద్‌లో కేన్సర్ ఆసుపత్రి నిర్వహిస్తున్నారు.

నా భార్య బ్రాహ్మణి కూడా చెప్తోంది..ఏపీ నుండి క్యాన్సర్ పేషెంట్లు వస్తున్నారని చెప్పింది. ఎన్జీవో లేదా ప్రభుత్వం తరపున క్యాన్సర్ ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటు చేస్తాం.

లైబ్రరీ కూడా ఏర్పాటుచేస్తా. ఎరుకలపాకం సర్పం చ్‌ను ఈ ప్రభుత్వం వేధించి ఇబ్బంది పెడుతోంది. పాలవలస గౌడ్ ను కూడా వేధించారు. పేర్లు ఎర్రబుక్ లో రాసుకున్నా ఎవర్నీ వదలను.

### వడ్డీతో సహా చెల్లిస్తా

టీడీపీ బలం కార్యకర్తలే. నాయకులు పార్టీ వీడినా కార్యకర్తలు ఉన్నారు. కార్యకర్తల పార్టీ అంటే టీడీపీ. ఎన్టీఆర్ ఏముహూర్తంలో టీడీపీని పెట్టారో కానీ జండా చూస్తేనే నూతన ఉత్సాహం వస్తుంది. చంద్రబాబు పిలుపునిస్తే చాలు రోడ్లపైకి వస్తాం. నాపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదు. బాంబులకు బయపడని మేము చిల్లర కేసులకు భయపడతామా. రెండు నెలలు మీరు కష్టపడండి. చట్టాన్ని చుట్టంగా మార్చుకుని మిమ్మల్ని వేధించిన వారిపేర్లు ఎర్రబుక్‌లో ఉన్నాయి...దీన్ని చూస్తే వైసీపీ నేతలకు ఉచ్చపడుతున్నాయి. కోర్టుకు వెళ్లి నన్ను అరెస్టు చేయాలని చెప్తున్నారు. తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు.? చట్టాన్ని ఉల్లంఘించిన వారిని మాత్రమే నేను వదిలిపెట్టను అని చెప్పా. మా ప్రభుత్వం వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తా. అందరి నినాదం.. హలో ఏపీ.. బైబై వైసీపీ కావాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

# పార్టీ కోసం కష్టపడిన నేతల భవిష్యత్ కూడా చూడాలి

- వైసీపీ ముఖ్యనేతలు టచ్‌లోకి వస్తున్నారు
- అందరినీ తీసుకోలేము కదా
- పార్టీ నేతలతో సమావేశంలో స్పష్టం చేసిన చంద్రబాబు

అమరావతి: వైసీపీ ముఖ్యనేతలు టచ్‌లోకి వస్తున్నారని... అలాగని ఆ పార్టీ నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేమని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నీ ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఉండవల్లిలోని నివాసంలో పలువురు పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రా..కదలిరా, లోకేశ్ శంఖారావం సభలతో పాటు వివిధ రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పార్టీ నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, కంభంపాటి రామ్మోహన్‌రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలకు అటుఇటుగా కేవలం 56 రోజులే ఉందని, పార్టీ నేతలు పూర్తిగా ఎలక్షన్ మూడ్‌లోకి రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు టీడీపీలోకి వస్తారన్న ప్రచారాన్ని చంద్రబాబు వద్ద నేతలు ప్రస్తావించగా.. వైసీపీలోని ముఖ్యనేతలు పార్టీకి టచ్‌లోకి వస్తున్న మాట నిజమే అని అధినేత నిర్ధారించారు.

అలా అని వైసీపీ నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేమని.... అన్నీ ఆలోచించే నిర్ణయాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. పొత్తులు, చేరికల వల్ల పార్టీలో కష్టపడిన నేతలకు నష్టం జరగకూడదు. ఇన్నాళ్లూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న నాయకుల గురించి కూడా ఆలోచిదాలి. వారి భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. దానికే అధిక ప్రాధాన్యత ఇస్తాం అని తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అంశంపైనా చంద్రబాబు వద్ద పార్టీ నాయకులు ప్రస్తావించారు. చంద్రబాబు స్పందిస్తూ... రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని పోటీకి నిలబెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు.



## ఏపీలో అక్రమ మైనింగ్‌పై హైకోర్టు సీరియస్




అమరావతి: రాష్ట్రంలో అక్రమ మైనింగ్‌పై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది. అక్రమ మైనింగ్‌పై అనేక పిటిషన్లు వస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. అధికారులు దీనిని ఆపకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కోర్టు హెచ్చరించింది. చిత్తూరు జిల్లాలో అక్రమ మైనింగ్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. అక్రమ మైనింగ్‌పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని హైకోర్టులో చిత్తూరు జిల్లా అనంతపురం పంచాయతీలోని శెట్టిప్పంతంగల్ సర్పంచ్ పిటిషన్ దాఖలు చేశారు. యథేచ్ఛగా అక్రమ మైనింగ్ జరుగుతోందని పిటిషనర్ తరుపు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చిత్తూరులో అక్రమ మైనింగ్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో పరిస్థితి ఇలానే ఉందంటూ హైకోర్టు వ్యాఖ్యలు చేసింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోకుంటే మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.

## నేడు 'విధ్వంసం' పుస్తకావిష్కరణ

సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం విజయవాడలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు. గురువారం సాయంత్రం 7 గంటలకు విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్ లో పుస్తకావిష్కరణ జరుగుతుంది. పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరిస్తారు. పుస్తక తొలి గ్రహీతగా పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని పుస్తకంలో ఆలపాటి సురేష్ కుమార్ పొందుపరిచారు. మొత్తం 185 అంశాలతో పుస్తకం రూపొందించారు.




# ప్రజా చైతన్యానికి అక్షరమే ఆయుధం

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- నీరుకొండ ప్రసాద్ రాసిన 'అక్షరాస్త్రం' పుస్తకావిష్కరణ





అమరావతి : ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధంగా నిలవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను వ్యాసాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ సీనియర్ జర్నలిస్ట్ నీరుకొండ ప్రసాద్ రాసిన 'అక్షరాస్త్రం' పుస్తకాన్ని బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మీడియాపై ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలు, జర్నలిస్టులపై అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకం ప్రజలను ఆలోచింపచేసేలా ఉందన్నారు. వైసీపీ నేతల అరాచకాలు, అక్రమాలను వెలుగులోకి తెస్తూ ప్రసాద్ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

- టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ
- ప్రజల్ని పిచ్చివాళ్లను చేసేలా సుబ్బారెడ్డి మాటలు
- అన్ని పార్టీలు, ప్రజల అభిప్రాయం మేరకే రాజధానిగా అమరావతి నిర్ణయం
- వాస్తవాలకు ప్రతిరూపం 'రాజధాని ఫైల్స్'
- జగన్‌ను రాష్ట్రంలోనే లేకుండా తరిమేయాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు

కోటబొమ్మాళి: రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి ఎకరాకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చే బాధ్యతను అధికారంలోకి వచ్చాక టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. రానున్న 58 రోజుల పాటు ప్రతి నిమిషం గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని కార్యకర్తలకు అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అచ్చెన్నాయుడి సమక్షంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు కుటుంబసభ్యులతో సహా బుధవారం టీడీపీలో చేరారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినాన చిన్నసాన ఎంపీటీసీ సభ్యుడు రాజశేఖర్, చినసాన మాజీ సర్పంచ్ నాగేశ్వరరావులతో పాటు వందలాది కుటుంబాలు టీడీపీలో చేరడం నిజంగా శుభపరిణామం అన్నారు. టీడీపీ కుటుంబంలోకి వస్తున్న ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నాం. టెక్కలి నియోజకవర్గంలో ప్రత్యేక పారిశ్రామికవాడ ఏర్పాటుచేయిస్తాను. ఉద్యోగాలు రానివారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి స్వయం ఉపాధి పొందేలా చూస్తానన్నారు.



## టెక్కలిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ఎన్నికలు 58 రోజులే ఉన్నాయి. ఇక నుంచి ప్రతి నిమిషం ఎన్నికల కోసమే పనిచేయాలి. అందరం ఒకే మాటపై నిలబడి, గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం. టెక్కలి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తాను. టెక్కలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నా శక్తియుక్తులు వెచ్చిస్తాను. 2014-19లో చేయాల్సినంత అభివృద్ధి చేసి చూపించాను, మరలా అధికారంలోకి వచ్చి ఉంటే టెక్కలి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలిచేది. కొత్తగా టీడీపీలో చేరిన వారిని అభినందిస్తున్నాం. రాజశేఖర్, నాగేశ్వరావులతోపాటు పార్టీలో చేరిన వారందరం కలసికట్టుగా ప్రజల కోసం, రాష్ట్రం కోసం పనిచేద్దాం. ఇక్కడి జనం కరువు బారిన పడి వలస పోతున్నారని గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను జగన్ ప్రభుత్వం నడపలేని దుస్థితికి తీసుకొచ్చి, చివరకు దొంగలకు అప్పగించింది. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు.. రాష్ట్రం గురించిన ఆలోచన లేదు. మాట్లాడితే బూతులు తిట్టడమే. మనకు బూతులు రావా..తిట్టడం తెలియదా? కానీ ప్రజల కోసం పనిచేసేవాళ్లం కాబట్టి, సంయమనంతో ఓర్పుతో వ్యవహరించాం. ఐదేళ్లపాటు ఎన్నో ఒడిదొడుకులు, దుర్మార్గాలు, తప్పుడు కేసులు తట్టుకొని నిలబడ్డామని అచ్చెన్నాయుడు అన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమా వాస్తవాలకు ప్రతిరూపం

టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే రాజధాని అమరావతి రూపురేఖలే మారిపోతాయి. రాజధాని ఫైల్స్ అనే సినిమా వచ్చింది. అమరావతి రాజధానిగా ఎందుకు ఏర్పడింది.. ప్రజలు ఎంతగా సహకరించారు.. భూములిచ్చిన రైతులు ఎంతగా రాజధాని కోసం పాటుపడ్డారనే వాస్తవాలన్నీ ఆ సినిమాలో ఉన్నాయి. ఆ వాస్తవాలు ప్రజలకు తెలియకూడదు.. అమరావతిని నాశనం చేయడానికి తాను చేసిన దుర్మార్గాలు ప్రజలకు తెలియకూడదని జగన్ రెడ్డి ఆ సినిమాను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. సినిమా ప్రదర్శిస్తే థియేటర్లు మూసేస్తామని యజమానుల్ని బెదిరిస్తున్నాడు. సినిమా రిలీజ్ చేయవద్దని డిస్ట్రిబ్యూటర్లను భయపెడుతున్నాడు. రాజధాని ఫైల్స్ సినిమా ప్రజలు చూసేలా నాయకులు, కార్యకర్తలు తమవంతు కృషి చేయాలి. థియేటర్ల యాజమాన్యాలకు అండగా నిలిచి వాస్తవాలు ప్రజలకు తెలిసేలా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి అని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. నిర్మాణ పనులు మొదలెట్టింది. రాజధాని నిర్మాణంతో రాష్ట్రవ్యాప్తంగా భూములధరలు పెరిగాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలు కుదేలయ్యాయి. జగన్ ప్రభుత్వం పోతోందని తెలిసే రాజధాని ప్రాంతంలో మరలా భూముల ధరలు పెరుగుతున్నాయి. మూడు నెలల ముందు రాజధాని ప్రాంతంలో గజం రూ.12వేలు ఉంటే, మొన్నటికి మొన్న రూ.30 వేలకు పెరిగిందని అచ్చెన్నాయుడు తెలిపారు.

## ప్రాంతాల మధ్య చిచ్చురేపాడు

రాష్ట్రప్రజలు సుఖంగా, సంతోషంగా ఉండటం జగన్‌రెడ్డికి ఇష్టం లేదు. ప్రజల ఆనందాన్ని జగన్‌రెడ్డి సహించలేడు.అందుకే 2019ఎన్నికల్లో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి జగన్ లబ్ధి పొందాడు. ఈ సారి ఆ పాచిక పారదని ప్రాంతాల మధ్య రాజధానుల పేర్లతో చిచ్చురేపాడు. అప్పుడు, ఇప్పుడు ఒకే మాట చెప్పాను... జగన్‌రెడ్డి పచ్చిమోసగాడని, అతని మాటలు నమ్మవద్దని. ఉత్తరాంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టి, ఈ ప్రాంతంలోని సహజసందను కొల్లగొట్టాడు. విశాఖపట్నం కేంద్రంగా రూ.40వేలకోట్ల విలువైన భూముల్ని దోచేశాడు. ఎంతోమంది పారిశ్రామికవేత్తల్ని బెదిరించి వారి ఆస్తులు దోచేశారు. ఆఖరికి ప్రజలు కూడా తమ ఆస్తులకు కాపలా కాసుకునే పరిస్థితి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వైసీపీ నేతలు సాగించిన దోపిడీపై ప్రశ్నించామని విశాఖను రాజధాని చేయడం అచ్చెన్నాయుడికి, టీడీపీకి ఇష్టం లేదని అప్పుడు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడారు. ప్రజల్ని రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశారు. చివరకు రాష్ట్రానికి రాజధాని ఏదంటే సమాధానం చెప్పలేని దుస్థితికి వచ్చారు. ఇప్పుడేమో సిగ్గులేకుండా హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించాలంటున్నారని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు.

## ప్రజల్ని పిచ్చివాళ్లను చేయడానికే..

రాజ్యసభ సభ్యుడిగా వెళ్లబోతున్న వైవీ సుబ్బారెడ్డికి నిజంగా సిగ్గుందా? భవిష్యత్‌లో హైదరాబాద్ నే ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరతాం అని సుబ్బారెడ్డి చెప్పడం ప్రజల్ని పిచ్చివాళ్లను చేయడమే. తెలివిఉండే మాట్లాడాడా లేక పిచ్చిపట్టి మాట్లాడాడా? తన కుటుంబానికి పిచ్చి ఉందని ప్రజలు కూడా పిచ్చివాళ్లు అనుకొని సుబ్బారెడ్డి మాట్లాడాడా? ప్రజల్ని పిచ్చివాళ్లను చేయడానికే సుబ్బారెడ్డితో జగన్ అలా మాట్లాడించాడా? తొలుత మూడు రాజధానులు అనుకున్నాం..కానీ చేయలేకపోయాం. ఇప్పుడు అవన్నీ పక్కన పెట్టేయండి. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలి అంటాడా. ఇవి మతిలేని వాళ్లు మాట్లాడే మాటలు. 5 కోట్ల మంది ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలి. జగన్ రెడ్డి... వైసీపీ నేతలు రాజకీయాలకు అనర్హులు. భూతద్దంలో వెతికినా కనిపించని విధంగా వారిని తరిమికొట్టి ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

## అన్ని పార్టీలు, ప్రజల అభిప్రాయం మేరకే..

హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా కూడా మనకంటూ ఒక రాజధాని ఉండాలి.. ఎవరూ మనల్ని హేళన చేయకూడదు.. తప్పుపట్టకూడదని భావించి ఆనాడు చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా, వారు మెచ్చేలా అన్నిపార్టీలు, ప్రజల అభిప్రాయం ప్రకారం అమరావతిని రాజధానిగా ప్రకటించి, రాజధాని నిర్మాణ పనులు చేపట్టారు. మూడేళ్లలోనే సచివాలయం.. శాసనసభ.. హైకోర్ట్ భవనాలతో పాటు, ఐఏఎస్, ఇతర అధికారుల నివాస భవనాలు కూడా నిర్మించారు. ఆనాడు ఆయన నిర్మించిన భవనాల్లో ఉండే ఐదేళ్లుగా జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం దుర్మార్గమైనపాలన వెలగబెట్టిందని అచ్చెన్నాయుడు అన్నారు.

## ఎంతో కష్టపడితేనే..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు దేశానికే రోల్ మోడల్ గా నిలిపితే, జగన్ రెడ్డి నేడు ఏపీ పేరు చెబితే దేశమంతా అసహ్యించుకునే పరిస్థితికి తీసుకువచ్చాడు. 30ఏళ్ల పాటు రాష్ట్రాన్ని వెనక్కు తీసుకెళ్లాడు. రేపు చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి అయినా ఎంతో కష్టపడితే తప్ప రాష్ట్రానికి ఒక రూపు రాదు. జగన్ రెడ్డికి దగ్గరి వారే అతన్ని భరించలేక వేరేదారి చూసుకుంటున్నారు. తల్లిని, చెల్లిని రోడ్డున పడేసిన వాడు తమను పడేయడా అనే ఆందోళనలో వైసీపీ నేతలున్నారు. నెల్లూరు జిల్లాలో గతంలో వైసీపీ అభ్యర్థుల్ని గెలిపించి, ఆ పార్టీ నుంచి రాజ్యసభ ఎంపీగా గెలిచిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తే, జగన్ రెడ్డికి దండం పెట్టే పరిస్థితికి వచ్చాడు. ఎంతో మంది వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ రెడ్డికి ఎంతో దగ్గరివారు కూడా ఆయనకు గుడ్ బై చెప్పి వేరే దారి చూసుకుంటున్నారు. ఇవన్నీ చూశాక జగన్ రెడ్డిని నమ్ముకొని ఎవరైనా ఉంటారా?

ఆఖరికి తల్లి..చెల్లే జగన్‌రెడ్డి దుశ్చర్యలు, దుర్మార్గాలతో ఆయనకు ఎదురు తిరిగారు. ఎంత దుర్మార్గుడు అయినా కుటుంబాన్ని బాగా చూసుకుంటాడు. ఎందుకంటే తనవాళ్లను బాగాచూసుకునే వ్యక్తి.తమను కూడా బాగా చూసుకుంటాడని అతనివెంట ఉండేవారు నమ్ముతారు. కానీ జగన్‌రెడ్డి కుటుంబాన్నే రోడ్డున పడేస్తే, తమను మాత్రం ఎందుకు రోడ్డున పడేయడనేది ఇప్పుడు వైసీపీ నేతలందరి ఆలోచన. తెలుగుదేశం-జనసేన కలిశాక వైసీపీ చాలా వరకు ఖాళీ అయ్యింది. చంద్రబాబు గేట్లు ఎత్తితే వైసీపీలో జగన్ రెడ్డి తప్ప ఎవరూ ఉండరని అచ్చెన్నాయుడు అన్నారు.

## జగన్‌ని రాష్ట్రంలో లేకుండా చేయాలి

రాష్ట్రాన్ని అప్పులమయం చేయడం తప్ప ఎక్కడైనా సరైన సంక్షేమం, నిజమైన అభివృద్ధి ఉన్నాయా? ఎవరిని అడిగినా ఇంత దరిద్రపు ప్రభుత్వాన్ని, దిక్కుమాలిన నాయకుడిని చూడలేదని చెబుతున్నారు. తెలుగుదేశం-జనసేన కూటమి అత్యధిక సీట్లు, అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ జగన్మోహన్‌రెడ్డి లాంటి నాయకుడు రాష్ట్రంలో లేకుండా చేయడమే మనందరి ధ్యేయం కావాలి. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలన ఎంత నష్టం కలిగించిందో ప్రతి ఒక్కరూ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. వారిమెదళ్లలో నాటుకునేలా జగన్‌రెడ్డి సాగించిన దారుణాల్ని, వాస్తవాల్ని చెప్పాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# ఓటర్ల తుది జాబితాలోని అవకతవకలు సరిచేయండి

- టీడీపీ ఫిర్యాదులపై స్పందించేలా అధికారులను ఆదేశించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి షరీఫ్ లేఖలు

అమరావతి: తుది ఓటర్ల జాబితాలో లెక్కకుమించి కనపడుతున్న అవకతవకలపై టీడీపీ తరఫున ఇప్పటికే పలు ఫిర్యాదులు చేశామని, వాటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీచైర్మన్ ఎంఏ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఈఓకు బుధవారం షరీఫ్ ఆయా నియోజకవర్గాలకు సంబంధించి 10 లేఖలు రాశారు. గత జనవరి 22న ఓటర్ల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఫామ్-6, 7, 8/8ఏ లకు సంబంధించి టీడీపీ తరఫున అనేక ఫిర్యాదులు చేశాము. అయితే ఆ ఫిర్యాదులకు సంబంధించి ఎటువంటి సమాచారం ఎన్నికల సంఘం వెబ్ పోర్టల్‌లో కనిపించడం లేదు. పేర్లు సరిదిద్దటం, ఓట్ల తొలగింపు, చేర్పులు లాంటి ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా సంబంధిత నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇవ్వండి. రాజానగరం అసెంబ్లీ ఓటర్ల లిస్టులోని డబుల్, త్రిబుల్ ఎంట్రీలను తొలగించాలని అక్కడి ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను ఆదేశించండి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2,287 మరణించిన వారి ఓట్లు, 3,318 డబుల్ ఓట్లు తొలగించలేదు. గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆ ఓట్లు తొలగించాలని కృష్ణా జిల్లా కలెక్టరుకు సైతం ఫిర్యాదు చేశారు. కానీ నేటికీ వాటిని



తొలగించలేదు. ఈ ఓట్లను తొలగించేందుకు జిల్లా కలెక్టరుకు, జిల్లా ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేయండి. చిలకలూరిపేట అసెంబ్లీలోని 134,143 పోలింగ్ స్టేషన్లలో 97 మంది చనిపోయిన వారి ఓట్లు ఇప్పటికీ తొలగించలేదు. నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ 32 లో 39 మంది చనిపోయిన వారి ఓట్లు, రెండు డబుల్ ఎంట్రీలను తొలగించలేదు. చిత్తూరు జిల్లా, చంద్రగిరి అసెంబ్లీలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో వివిధ కారణాలతో 68 ఓట్లు తప్పుగా నమోదు చేయబడ్డాయి. శృంగవరపుకోట, గంగాధర నెల్లూరు, పలమనేరు, విజయవాడ తూర్పు, విజయనగరం, రాయదుర్గం, సింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలలో చోటుచేసుకున్న అవకతవకలను లేఖల్లో షరీఫ్ ప్రస్తావించారు. లేఖలతో పాటు వాటికి సబంధించిన ఆధారాలను కూడా జత చేశారు.

చైతన్యరథం

# చేనేతలకు చేయూతనిస్తా

- చేనేతల వస్త్రాలను ప్రమోట్ చేస్తా..
- చంద్రబాబు సీఎం అయితేనే చేనేతలకు సంక్షేమం
- రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో చేనేత మహిళలు విజ్ఞతతో ఆలోచించాలి
- చేనేత మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి



ధర్మవరం: ధర్మవరం చేనేత వస్త్రాలను ప్రమోట్ చేసి చేయూతనందిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థాయికి ధర్మవరం పట్టు వస్త్రాలు వెళ్లడం ఏపీకి గర్వకారణమని భువనేశ్వరి అన్నారు. అదేవిధంగా శిల్పకళావైభవ పట్టుచీర ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కి ఎక్కడం ధర్మవరం చేనేతల గొప్పతనానికి నిదర్శనమని అభినందించారు. ధర్మవరం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా రాఘవేంద్రస్వామి కళ్యాణమండపంలో నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేనేత మహిళలతో బుధవారం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చేనేతలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో చేనేత మహిళలు చేనేత పరిశ్రమలో వాడే పరికరాలు, ముడి పదార్థాలను భువనేశ్వరికి చూపించారు. వాటిద్వారా వస్త్రాలను ఎలా తయారు చేస్తారో భువనేశ్వరికి వివరించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ....ధర్మవరం చేనేత చీరలకు 125 సంవత్సరాల చరిత్ర ఉంది. ధర్మవరంలో తయారుచేసే రక్షాబంధన్ చీర గురించి నాకు తెలుసు. సంపంగి చీర, పుష్పవల్లి, రంగవల్లి పట్టు చీరల గురించి నాకు తెలుసు. ధర్మవరం గొప్పదనం గురించి తెలియజేయడానికి పద్మవర్ణిణి పట్టుచీర ఒక్కటి చాలు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి మొదటినుండి కృషి చేస్తున్న పార్టీ టీడీపీ. సగం ధరకే చేనేత వస్త్రాల పథకం తెచ్చి చేనేత రంగానికి ఊతమిచ్చిన ఘనత నా తండ్రి నందమూరి తారకరామారావుకే దక్కుతుంది. చంద్రబాబు పాలనలో చేనేతలకు గుర్తింపుకార్డులు ఇచ్చి రూ.50వేలు వరకు సబ్సిడీలు అందించి ఆదుకున్నారు. నూలుమీద సబ్సిడీని 10శాతం నుండి 40శాతానికి పెంచిన వ్యక్తి చంద్రబాబు. చేనేతలకు పనులు లేని సమయంలో భృతి ఇచ్చి ఆదుకున్న వ్యక్తి చంద్రబాబు. 50ఏళ్లు నిండిన చేనేతలకు ప్రతినెల పెన్షన్ ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే చేనేతలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారు. గతంలో చేనేతలకు చంద్రబాబు అందించిన పథకాలను పునరుద్ధరిస్తారు. చేనేతలకు ఇప్పటికే చంద్రబాబు కొన్ని హామీలు ఇచ్చారు. మగ్గం ఉన్న చేనేతలకు 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు. మరమగ్గాలు ఉన్నవారికి 500యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నారు. ముడిసరుకు కొనుగోలుకు రాయితీలతో పాటు రుణాలు మంజూరు చేస్తామని మీకు చంద్రబాబు హామీ ఇచ్చారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు అయ్యేలా చూస్తామని, కేంద్రం ఒప్పుకోకపోతే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. చేనేతలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్లను నిర్మిస్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేతల కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం అందిస్తారు. చేనేత పరిశ్రమలో మహిళల భాగస్వామ్యం చాలా అవసరం. వాళ్ల సహకారం లేకపోతే చేనేత పరిశ్రమ రాణించడం కష్టం. చేనేతలంతా ధైర్యంగా ఉండండి..మీకు మంచిరోజులు రాబోతున్నాయి. ఆడపిల్లలు చదువుకోవాలి, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి అని నా తండ్రి, నా భర్త కోరుకున్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం స్థాపించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఈ రెండింటినీ సాధించడానికి ఎప్పుడూ కట్టుబడి ఉంది. పేదరికం అనేది ఆడపిల్లల చదువుకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతోనే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం వినుకొండలో 1200 మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేసి శిక్షణ ఇప్పించాం. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను రాయలసీమకు తీసుకురావడం వల్ల ఇక్కడి భూముల విలువ పెరిగింది. అంతేకాకుండా అనంతపురం జిల్లాకు చంద్రబాబు కియా పరిశ్రమ తెచ్చి వేలాది ఉద్యోగాలు వచ్చేలా చేశారు. అంతేకాకుండా అనంతపురం జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్, ఫుడ్ పార్క్, పార్క్ మోబిస్ ఇండియా, హార్డ్‌వేర్ క్లస్టర్లు, స్మార్ట్ సిటీ వంటి పరిశ్రమలు తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఉద్యాన పంటల హబ్ గా అనంతపురం జిల్లాను చంద్రబాబు తీర్చి దిద్దారు. లోకేష్ ఇక్కడ పాదయాత్ర చేసే సమయంలో మిషన్ రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చారు. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్ హబ్ గా చేస్తానని హామీ ఇచ్చారు. ఇవన్నీ జరగాలంటే రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో మహిళలు ఓటు అనే ఆయుధాన్ని దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వాడాలి. భవిష్యత్తులో చేనేత పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను..అని భువనేశ్వరి అన్నారు. చేనేత మహిళలు, మహిళా కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు భువనేశ్వరి స్పందించారు.

**ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ....**

రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తి చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యకర్తలు, తెలుగువారంతా ఆగ్రహానికి గురయ్యారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుపై తిరుగులేని పోరాటం చేయడంలో భువనేశ్వరి కీలకపాత్ర పోషించారు. మహిళలు, పార్టీ కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపిన వ్యక్తి భువనేశ్వరి. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను నేరుగా వచ్చి పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించడానికి భువనేశ్వరి నేరుగా ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. ధర్మవరం చేనేతలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకోవాలని భువనేశ్వరి చొరవ చూపినందుకు ధన్యవాదాలు. చేనేతలను అన్ని విధాలా ఆదుకున్న ఘనత చంద్రబాబుదే. రాష్ట్ర భవిష్యత్తు మారాలని భువనేశ్వరి ఏ విధంగా పట్టుదలతో కృషి చేస్తున్నారో చూసి రాష్ట్రంలోని మహిళలంతా తిరిగి తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఉంది. ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరేసేందుకు మహిళలు కంకణబద్ధులు కావాలని కోరుతున్నా. చేనేతలకు అధునాతన యంత్రాలు, పరికరాలు ఇచ్చి ముందుకు నడిపిన ఘనత చంద్రబాబుది. చేనేతలను మరిన్ని అడుగులు ముందుకు వేయించేందుకు యువనేత నారా లోకేష్ సంసిద్ధంగా ఉన్నారు. ధర్మవరంలో పాదయాత్ర చేసిన సందర్భంలో చేనేతల కష్టాలను లోకేష్ స్వయంగా తెలుసుకుని, చేనేతలకు ఏమేం చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేతల భవిష్యత్తు మారుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నానని శ్రీరామ్ అన్నారు.

**ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ....**

ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా భువనేశ్వరి ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. ప్రకృతి విపత్తుల సమయంలోనూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సహాయక చర్యలను చేపట్టి రాష్ట్ర ప్రజలకు భువనేశ్వరి అండగా నిలుస్తున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని బ్యాంకు అకౌంట్లలో వేసి సరిపట్టే మార్గం ఉన్నా.. నేరుగా కార్యకర్తల ఇళ్లకే వచ్చి వారిని పరామర్శిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తాత రాజారెడ్డి చేనేతలను చంపిన విషయాన్ని రాష్ట్రం నేటికీ మర్చిపోలేదు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను నడిరోడ్డుమీద గొంతుకోసి చంపేశారు. నేతన్న నేస్తం పథకాన్ని అరకొరగా అందిస్తూ చేనేతలకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. జాతీయ చేనేత దినోత్సవం రోజునే చేనేతలు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారు. చేనేత మహిళనైన నన్ను క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఎమ్మెల్సీగా చేసిన ఘనత చంద్రబాబుది. చేనేతలంటే జగన్మోహన్‌రెడ్డికి చాలా చిన్న చూపు. అందుకే వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతూ... చంపుతూ పేట్రేగిపోతున్నారు. చేనేతలను చిన్న చూపు చూసే జగన్ సర్కార్ చెంప చెళ్లుమనేలా రానున్న ఎన్నికల్లో చేనేతలు తమ తీర్పును ఇవ్వాలని అనురాధ కోరారు.

---

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు

## ఎన్నికల్లో కీలక విధులు అప్పగించొద్దు

- పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు వద్దు
- కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

అమరావతి: ఏపీలో ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీచేసింది. గ్రామ, వార్డు, సచివాలయాల ఉద్యోగులకు ఎన్నికల విధులను అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూనే, కీలకమైన విధులు మాత్రం వారికి అప్పగించొద్దని స్పష్టం చేసింది. ఎన్నికలకు సంబంధించి ప్రధాన విధులు వారికి అప్పగించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటర్లకు ఇంకు రాసే పనుల లాంటి విధులను మాత్రమే అప్పగించాలని ఈసీ ఆదేశించింది. ఇందుకు సంబంధించి ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా కీలక సూచనలు చేశారు. అర్హులైన గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులను పోలింగ్ పార్టీలుగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు అప్పగించొచ్చని సూచించారు. ఈ మేరకు అన్ని జిల్లాల అధికారులకూ కీలక సూచనలు జారీ చేశారు. ప్రతీ పోలింగ్ పార్టీలోనూ అర్హులైన ఒక రెగ్యులర్ గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగిని నియమించుకోవచ్చని వెల్లడించింది. బీఎల్ఓలుగా వ్యవహరించిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని మాత్రం పోలింగ్ విధుల్లోకి తీసుకోవద్దని ఈసీఐ తేల్చి చెప్పింది. బీఎల్ఓలకు పోలింగ్ రోజున, ఎన్నికల విధులు కాకుండా ఇతర విధులు అప్పగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని స్పష్టం చేసింది. గ్రామ, వార్డు వలంటీర్లకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎన్నికల సంబంధిత విధులు అప్పగించవద్దని స్పష్టం చేస్తూ ఈసీఐ ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్లుగానూ వాలంటీర్లను అనుమతించవద్దని ఈసీఐ తేల్చి చెప్పింది.

---




## సీఎం జగన్ చైర్‌లో కూర్చుని మంత్రి అమర్నాథ్ రివ్యూ

ఘటనపై టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర వ్యంగ్యంగా ట్వీట్

పాపం ఆయన మాత్రం ఏం చేస్తాడు...

పోటీకి సీటు ఇవ్వలేదని... సెక్రటేరియట్‌కు వెళ్లి ఏకంగా సీఎం సీట్లో కూర్చున్నాడు.

ముఖ్యమంత్రి కుర్చీ అంటే కేవలం చైర్ కాదు... అదొక హోదా! వీళ్లకు అర్థం కాదు....వీళ్ళ పోకడలకు అర్థం లేదు.

---

## సాక్షి మీడియాకు, ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- *నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ప్రకటనలు*
- *సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించలేదన్న పిటిషనర్*
- *సీబీఐ విచారణకు డిమాండ్*

అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ముఖ్యంగా సాక్షి మీడియాకు లబ్ధి చేకూర్చేలా ఉన్నాయంటూ, వీటిపై చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలంటూ ఏపీ ప్రభుత్వానికి, సాక్షి మీడియాకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. మూడు వారాలకు కేసు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు నిబంధనలను ఉల్లంఘిస్తూ వేల కోట్ల విలువైన ప్రభుత్వ ప్రకటనలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడంపై చెన్నుపాటి సింగయ్య అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాక్షి పేపర్‌ను ప్రింట్ చేస్తున్న జగతి పబ్లికేషన్స్‌కు, సాక్షి టీవీని నడుపుతున్న ఇందిరా టెలివిజన్‌కు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా, ఆ సంస్థలకు లాభం చేకూర్చేలా వందల కోట్ల ప్రకటలను ఇచ్చిందని, దీనిపై విచారణ జరిపి వృథా చేసిన ప్రభుత్వ ధనాన్ని వైసీపీ నుండి రికవరీ చేయాలని పిటిషనర్ కోరారు. వ్యక్తులను గొప్పగా చిత్రీకరిస్తూ ప్రకటనలు ఇవ్వకూడదని, గత ప్రభుత్వాలను విమర్శిస్తూ కూడా ప్రభుత్వ ప్రకటనలు ఉండరాదని సుప్రీంకోర్టు 2015లో మార్గదర్శకాలను ఇచ్చింది. అయితే ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించి వైసీపీకి రాజకీయ ప్రయోజనాలు చేకూర్చేలా ప్రభుత్వ ఇచ్చిన ప్రకటనలపై సీబీఐతో విచారణ జరిపించాలని పిటిషనర్ కోరారు. 2019 జూన్ నుండి ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలు వైసీపీకి లబ్ధి చేకూర్చేలా ఆ పార్టీ జెండా రంగులను తలపించేలా ఉన్నాయని పిటిషనర్ తెలిపారు. ప్రభుత్వ ప్రకటనల్లో రాజకీయ ఉద్దేశాలు ఉండరాదన్న సుప్రీంకోర్ట్ మార్గదర్శకాలను ఉల్లంఘించారని, వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా ప్రకటనలు ఇచ్చారని పిటిషనర్ తెలిపారు. ఈ కేసును విచారించిన హైకోర్ట్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం సుప్రీంకోర్ట్ నిబంధనల మేరకే ప్రకటనలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కార్యకర్తలే మాకు శ్రీరామ రక్ష

- వారిని ఆదుకోవడం మా కర్తవ్యం
- నిజం గెలవాలి పర్యటనలో భువనేశ్వరి వ్యాఖ్యలు
- కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం అందజేత









ధర్మవరం: తెలుగుదేశంపార్టీ కార్యకర్తలే చంద్రబాబుకు, మాకు శ్రీరామ రక్ష అని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలు ఆపదలో ఉంటే ఆదుకోవడం తన కర్తవ్యమని అన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా భువనేశ్వరి పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మొదటగా ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, సంజీవపురం గ్రామంలో పార్టీ కార్యకర్త ముళ్లగూరి వెంకటరాముడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక వెంకటరాముడు(75), గత ఏడాది సెప్టెంబర్ 11న గుండెపోటుతో మృతిచెందారు. వెంకటరాముడు భార్య కుల్లాయమ్మ, కుమార్తె మాధవీలత, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో మరో కార్యకర్త చక్కిరయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చక్కిరయ్య(43), గత ఏడాది సెప్టెంబర్ 25న గుండెపోటుతో మృతిచెందారు. చక్కిరయ్య భార్య నీలమ్మ, కుమారుడు ప్రదీప్, కుమార్తె పల్లవి, తల్లి నారాయణమ్మ లను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, వేపకుంట గ్రామంలో పార్టీ కార్యకర్త బెస్త నారాయణ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. బెస్త నారాయణ(55), గత ఏడాది సెప్టెంబర్ 15న గుండెపోటుతో మృతిచెందారు. నారాయణ భార్య తిమ్మక్క కుమారుడు పుల్లయ్యప్ప, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం రామగిరి మండలం, పోలేపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ కార్యకర్త కంపల్లి వెంకటరాముడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరాముడు(49), గత ఏడాది అక్టోబర్ 13న గుండెపోటుతో మృతిచెందారు. వెంకటరాముడు భార్య నళినాక్షి, కుమారులు తేజ, పూర్ణచంద్ర నాయుడు, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ దర్గా ప్రాంతంలో పార్టీ కార్యకర్త అబ్దుల్ రహీమ్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. రహీమ్(84), గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతి చెందారు. రహీమ్ కుమారులు మొహమ్మద్ జావెద్, ఇస్మాయేల్ జబీఉల్లా, అబీద్, కుమార్తె నూర్ ఆయేషాలను భువనేశ్వరి ఓదార్చారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం రాత్రి బసప్రాంతానికి చేరుకున్నారు.







## కియా పరిశ్రమ వద్ద ఫొటో దిగిన భువనేశ్వరి

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కియా పరిశ్రమ ముందు ఫోటో దిగారు. విక్టరీ సింబల్, ఇదిగో చంద్రబాబు తెచ్చిన కియా పరిశ్రమ...చూస్తున్నారా? అంటూ పరిశ్రమలు తీసుకురాలేని నాయకులను ప్రశ్నిస్తున్నట్లుగా ఫోటోలు దిగారు. నిజం గెలవాలి పర్యటన సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో భువనేశ్వరి బుధవారం పర్యటించారు. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం రాత్రి బస ప్రాంతానికి వెళుతూ..దారిలో కియా పరిశ్రమ వద్ద ఆగారు. కాసేపు కియా పరిశ్రమను హైవే పై నిలబడి పరిశీలించారు. పరిశ్రమవైపు చేయి చూపిస్తూ ఫోటో దిగారు. కుటుంబ సభ్యులు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధతో కలిసి కియా పరిశ్రమ ముందు ఫోటో దిగారు.

## మీ నైపుణ్యం..

# విశ్వజనీనం

ధర్మవరం చేనేతల కళకు చేయూతనిస్తా. మీ నైపుణ్యానికి 125 ఏళ్ల చరిత్రవుంది. ఇక్కడ తయారయ్యే రక్షాబంధన్, సంపంగి, పుష్పవల్లి, రంగవల్లి పట్టు చీరల ప్రత్యేకత నాకు ఎరుకే. మీ చేనేత కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి ఒక్క 'పద్మవర్షిణి' పట్టుచీర చాలు. చేనేతల అభివృద్ధికి ఆదినుంచీ కృషి చేస్తున్న పార్టీ టీడీపీ. సగం ధరకే చేనేత వస్త్రాల పథకం తెచ్చి చేనేతకు నా తండ్రి ఎన్టీఆర్ ఊతమివ్వడం నాకు తెలుసు. చంద్రబాబు పాలనలో చేనేతలకు గుర్తింపుకార్డులిచ్చి రూ.50వేలు వరకు సబ్సిడీలు అందించిందీ తెలుసు. నూలుమీద సబ్సిడీని 10నుండి 40 శాతానికి పెంచిన వ్యక్తి చంద్రబాబే. చేనేతలకు పనులు లేని సమయంలో భృతినిచ్చి ఆదుకున్న నాయకుడూ చంద్రబాబే. 50ఏళ్లు నిండిన చేనేతలకు ప్రతినెలా పెన్షన్ ఇచ్చి ఆదుకున్నాడు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే చేనేతలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారు. గతంలో చేనేతలకు చంద్రబాబు అందించిన పథకాలనూ పునరుద్ధరిస్తారు. అందుకు నాదీ పూచీ.

–ధర్మవరం చేనేత మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి.



ఎంత గొప్ప కళ!



ఈ పట్టు'చీరవుతుందా..!

అమ్మ నవ్వింది..



చీరె నచ్చింది..





మీ కష్టంలో కష్టాన్నవుతా..

మీ ప్రేమ
నా గుండెల్లో
పదిలం..





నీ చిర్నవ్వే.. నా విజయం

చైతన్యరథం

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీకి షాక్





## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ముగ్గురు జడ్పీటీసీలు, నేతలు





అమరావతి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారు. వైసీపీకి చెందిన ముగ్గురు జడ్పీటీసీలు, కౌన్సిలర్ సహా పలువురు నేతలు బుధవారం టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలోని చంద్రబాబు సమక్షంలో శ్రీకాళహస్తి జడ్పీటీసీ కె.వెంకటసుబ్బారెడ్డి, ఏర్పేడు జడ్పీటీసీ కె.తిరుమలయ్య, తొట్టెంబేడు జడ్పీటీసీ పి.అర్చనాదేవి, శ్రీకాళహస్తి 32వ వార్డు కౌన్సిలర్ వి.హరి నాయుడు, తొట్టెంబేడు మాజీ జడ్పీటీసీ పి.వెంకటాచలం టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన జడ్పీటీసీలు మాట్లాడుతూ....జడ్పీటీసీలుగా తాము గెలిచామే తప్ప ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ చేపట్టలేకపోయామన్నారు. స్థానిక సంస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీలో తమను బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో అవినీతి తప్ప...అభివృద్ధి జరగడం లేదని వాపోయారు. టీడీపీ హయాంలో నియోజకవర్గంలో పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు జరిగిందని, తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలొచ్చాయని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి అభివృద్ధి జరగాలంటే మళ్లీ టీడీపీనే రావాలని వారు ఆకాక్షించారు. పార్టీలో చేరిన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీలను మోసగించిన జగన్‌రెడ్డి!

- క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం, పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇస్తాం
- క్రిస్టియన్ మైనారిటీలకు యువనేత లోకేష్ హామీ

బొబ్బిలి: జగన్ రెడ్డి పాలనలో క్రిష్టియన్ మైనార్టీలను అన్ని విధాలుగా వంచనకు గురిచేశారని యువనేత నారా లోకేష్ అన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలోని 32 మండలాల పరిధిలోని చర్చి ఫాదర్లు, పాస్టర్ హెడ్ లు, పాస్టర్లు బొబ్బిలి నియోజకవర్గం బాడంగి శంఖారావం సభకు ముందు యువనేత లోకేష్ తో భేటీ అయి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మణిపూర్ లో క్రిష్టియన్ మైనార్టీలపై పెద్దఎత్తున దాడులు జరిగితే జగన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. పాస్టర్లు మాట్లాడుతూ... రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అసెంబ్లీలో తమ వాణి వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్రిష్టియన్ మైనార్టీలకు ప్రత్యేక కార్పోరేషన్, బైబిల్ కాలేజి ఏర్పాటుచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో క్రిస్టియన్లు టీడీపీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్రలో క్రిష్టియన్ మైనార్టీలు సమస్యలను స్వయంగా చూశానని, తెలుగుదేశం పార్టీకి కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేదన్నారు. తెలుగువారందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో తమపై దుష్ప్రచారంతో పాటు అనేక ఆరోపణలు చేశారని, వాటిని తిప్పికొట్టలేకపోయామని, చేసిన మంచిని తాము చెప్పుకోలేకపోయామన్నారు. ఇతర మతాలను కించపరిచే విధంగా ఎప్పుడూ వ్యవహరించలేదన్నారు. అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

**సమాజంలో విద్వేషాలు రగల్చిన జగన్!**

జగన్ రెడ్డి పాలనలో సమాజంలో విద్వేషాలు పెరిగాయని, ఇది మంచిది కాదని లోకేష్ చెప్పారు. రాజకీయాలు కలుషితమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా విభేదించుకున్నా చంద్రబాబు, వైఎస్ మధ్య సాన్నిహిత్యం ఉండేదన్నారు. జగన్ రెడ్డి వెనుక క్రిష్టియన్ మైనార్టీలు ఉన్నారని తాను నమ్మడం లేదన్నారు. రామతీర్థంలో రాముడి తల తీసివేస్తే చంద్రబాబు స్వయంగా వెళ్లారని, రేపు చర్చి, మసీదులపై దాడులు జరిగినా ఇదే విధంగా తెలుగుదేశం స్పందిస్తుందన్నారు. తెలుగుదేశం పాలనలో క్రిస్మస్ కానుక ఇవ్వడంతో పాటు చర్చిల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని, చర్చి భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడామన్నారు. విజయవాడ బరియల్ గ్రౌండ్ ఆక్రమణకు గురికాకుండా చంద్రబాబు చర్యలు తీసుకోవడాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. క్రిష్టియన్ కాలనీల్లో పెద్దఎత్తున రోడ్లు వేశామన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించడం తన తల్లి తనకు నేర్పిందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మ్యారెజ్ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో పాత విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు.

**క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం!**

పాస్టర్లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు క్రిష్టియన్ మైనార్టీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. చర్చిల నిర్మాణాలకు సహకారం అందిస్తామన్నారు. అందరం కలిసికట్టుగా ఉండాలని, ఎక్కడా విద్వేషాలు రెచ్చగొట్టుకోకూడదన్నారు. బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటుతో పాటు ప్రహరీలు నిర్మిస్తామన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాల్లో 25వేల కి.మీల సీసీ రోడ్లు నిర్మించామని, జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చారన్నారు. వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో క్రిష్టియన్ మైనార్టీల జెరూసలేం యాత్రకు సబ్సిడీని పెంచుతామని, పాస్టర్లకు ఇళ్లు కట్టించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. బైబిల్ కాలేజికి సహకరిస్తామని చెప్పారు. తమపై అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తాను 4 దశాబ్దాలు ఉంటానని, ప్రజలకు సేవ చేస్తానని లోకేష్ తెలిపారు.







చైతన్యరథం

# పార్వతీపురంలో యువనేతకు వినతుల వెల్లువ

పార్వతీపురం: పార్వతీపురంలో వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేత లోకేష్‌కు పెద్దఎత్తున వినతిపత్రాలు సమర్పించారు. వీఆర్ఏ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌కు సమస్య లు విన్నవిస్తూ జీవో నెం.104 ప్రకారం వీఆర్వో ప్రమో షన్లు ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న ప్రమోషన్ కోటాను 70శాతానికి పెంచాలని విన్నవించారు. యూటీఎఫ్ ప్రతినిధులు లోకేష్‌కు వినతపత్రం ఇస్తూ ఏజెన్సీలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను గిరిజనులతోనే భర్తీ చేసేలా గతంలో ఇచ్చిన జీవో నెం.3ని పున రుద్ధరించాలని కోరారు.

అదేవిధంగా ప్రాథమిక విద్యా రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న జీవో నెం.117ను రద్దు చేయాలని విన్నవించారు. సీపీఎస్, జీపీఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరా రు. గోపాలమిత్ర అసోసియేషన్ ప్రతినిధులు సమస్యను విన్నవిస్తూ గత 24 సంవత్సరాలుగా పశుసంవర్థక శాఖలో పనిచేస్తున్న 2600 మంది గోపాలమిత్రలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలు సావధానంగా విన్న లోకేష్ రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.















# వచ్చేది మన ప్రభుత్వమే

## - పార్వతీపురం టీడీపీ ఇన్‌ఛార్జి బోనెల విజయ్‌చంద్ర

పార్వతీపురం: తెలుగుజాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుంది, పార్టీ లేకుండా చేస్తారన్నవారు కాలగర్భంలో కలిసిపోయారని పార్వతీపురం నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బోనెల విజయ్‌చంద్ర అన్నారు. పార్వతీపురంలో బుధవారం జరి గిన శంఖారావం సభలో ఆయన మాట్లాడు తూ లోకేషన్న శంఖారావం కార్యక్రమానికి ప్రభంజనంలా తరలివచ్చిన కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. జగన్‌రెడ్డి నాలుగేళ్ల పది నెలల పాలనలో రాష్ట్రం మొత్తం అతలాకుతలం చేశారు. కార్యకర్తల ను గుండెల్లో పెట్టుకుని చూసుకునే నాయ కుడు యువనేత లోకేష్. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ. వైసీపీ లా శవరాజకీయాలపై పుట్టిన పార్టీ కాదు. జగన్ సిద్ధం అంటున్నారు, వైసిపిని బంగా ళాఖాతంలో కలపడానికి జనం సిద్ధంగా ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే మన ఇళ్లపైకి గూండాలను, పోలీసులను పంపి వేధిస్తు న్నారు. వాళ్లకు వడ్డీతో సహా తిరిగి చెల్లించే రోజు దగ్గర్లోనే ఉంది. వైసిపి సైకోల టైమ్ అయిపోయింది... ఇక రాబోయే సమయం



మనది. సూపర్ సిక్స్ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి టిడిపి-జనసేన ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసుకుందాం. మనపిల్లల భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలి. పంచభూతా లతో సహా దేనినీ వదలకుండా జగన్ అడ్డ గోలుగా దోచుకుంటున్నారు. దేశంలోని సీఎంలు అందరికంటే ధనికుడిగా జగన్ ఎదిగారు. అరాచక పాలనతో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. రాబోయే 20ఏళ్ల కాలానికి మన బిడ్డల గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు. అందుకు హైదరాబాద్ నగరమే ఉదాహరణ. వైసిపికి అభ్యర్థులు దొరకని పరిస్థితి నెలకొంది, చెత్త ఎక్కడైనా చెత్తే, అభ్యర్థులను మారిస్తే ఉపయోగం లేదు. బటన్‌రెడ్డి పనైపోయింది, ప్రజలు వైసిపి ప్రభుత్వం పీకనొక్కడానికి సిద్ధంగా ఉన్నారు. రాబోయేది టిడిపి-జనసేన ప్రభు త్వమే.స్వర్ణాంధ్రను సాధించేది చంద్రబాబు నాయుడే. చంద్రబాబుని గౌరవ సభలో సీఎంగా చూడటానికి టీడీపీ - జనసేన కూటమిని అఖండ మెజారిటీతో గెలిపించు కోవాలి. యువగళంలో లోకేష్ మా ప్రాం తానికి వస్తారని ఆశించాం, దురదృష్టవ శాత్తు చంద్రబాబు అరెస్టుతో ఇక్కడకు రాలేకపోయారు. చంద్రబాబుని సైకో పాలకులు అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైల్లో ఉంచారు. శంఖారావంలో భాగంగా ప్రజలగళాన్ని విన్పించేందుకు యువనేత ఇక్కడకు రావడం ఆనందంగా ఉందని విజయ్‌చంద్ర అన్నారు.

# వైసీపీ నేతల విచ్చలవిడి దోపిడీ

## - పార్వతీపురం జనసేన సమన్వయకర్త మోహన్‌రావు

పార్వతీపురం: వైసీపీ నేతలు పార్వతీ పురంలో విచ్చలవిడి దోపిడీకి తెరతీశారని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మోహన్ రావు ధ్వజమెత్తారు. పార్వతీపురంలో బుధ వారం జరిగిన శంఖారావం సభలో జన సేన సమన్వయకర్త మోహన్‌రావు మాట్లా డుతూ ప్రకృతి అందాలను ప్రపంచానికి చూపిన నేల ఉత్తరాంధ్ర, వంగపండు పాట ఈ నాటికీ పదిలంగానే ఉంది. ఈ ప్రాం తంలో 3 పంటలు పండే భూములున్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా బీళ్లుగా మారుతున్నాయి. ఉత్తరాంధ్రలో వైసిపి నేత లు ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌ల పేరుతో అడ్డంగా దోచేస్తున్నారు. పార్వతీపురంలో చెరువులు, ప్రభుత్వ భూములు మాయం చేసి, ఇక్కడ వైసిపి సన్నాసులు సంతకంచేసి పనికిరాని పట్టాలిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని దోపిడీ పార్వతీపురం నియోజకవర్గంలో జరుగుతోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అమరావతిలో చంద్రబాబు 100 ఎకరాలు కేటాయిస్తే, వైసిపి సన్నాసులు 16ఎకరాల్లో పెట్టిన అంబేద్కర్ విగ్రహం పేరుతో కూడా 200 కోట్లు కొట్టేశారు. వేలకోట్ల రూపాయల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి విగ్రహం పెడితే సరిపోతుందా? జగన్ ప్రభుత్వాన్ని ఆరు అడుగుల గోయితీసి పాతిపెడతాం. వెనుకబడ్డ పార్వతీపురం అభివృద్ధి కోసం చంద్రబాబు, పవన్, లోకేష్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మోహన్‌రావు అన్నారు.

# సైకో సర్కారును ఇంటికి పంపిద్దాం

## - ద్వారపురెడ్డి జగదీష్

పార్వతీపురం: రాష్ట్రంలో ప్రభుత్వం మార టం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం తథ్యమని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మె ల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. పార్వతీ పురంలో బుధవారం జరిగిన శంఖారావం సభలో జగదీష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మార్పురావాల్సి న సమయం ఆసన్నమైంది. 3132 కి.మీ.ల పాదయాత్రచేసిన యువనేత లోకేష్ శంఖా రావం సభ ద్వారా మన ముందుకు రావ డం ఆనందంగా ఉంది. సైకో సర్కారును ఇంటికి పంపడానికి టిడిపి-జనసేన కార్య కర్తలు సంయుక్తంగా ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు.

# సుబ్బారెడ్డి నోట జగన్‌రెడ్డి మాట

- బినామీ ఆస్తులు కాపాడుకోవడానికే హైదరాబాద్ పాట
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

అమరావతి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన మనసులోని మాటను వైవీ సుబ్బారెడ్డి నోట పలికించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. బినామీ ఆస్తులను కాపాడుకునేందుకే ఇన్నాళ్లు విశాఖ పాట పాడి, కొత్తగా హైదరాబాద్ రాగం అందుకున్నారని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. విశాఖలో జగన్ రెడ్డి రూ.40 వేల కోట్ల విలువైన బినామీ ఆస్తుల్ని కూడగట్టుకున్నాడు. అందుకే ఇప్పటి వరకు విశాఖే రాజధాని అన్నాడు. రాష్ట్ర ప్రజలు, కోర్టులు చట్ట వ్యతిరేక చర్యలకు బ్రేక్ వేశాయి. ఇప్పుడు హైదరాబాద్‌లో జగన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ముఠాకు చెందిన వేల కోట్ల బినామీ ఆస్తుల కోసం మళ్లీ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటూ కొత్త నాటకానికి తెరలేపారు. గతంలో అమరావతికి 30 వేల ఎకరాలుండాలని అన్నాడు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నానన్నాడు. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతానని ప్రజల్ని నమ్మించాడు. అధికారంలోకి వచ్చాక అమరాతిని నాశనం చేశాడు. యువతకు ఉద్యోగ, ఉపాధి దూరం చేశాడు. రైతుల త్యాగాన్ని హేళన చేశాడు. బూటు కాళ్లతో హింసించాడు. కర్నూలు న్యాయ రాజధాని అని చెప్పి కర్నూలుకు వచ్చే హైకోర్టు బెంచి రాకుండా చేశాడు. మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాడు. రాజధానులని చెప్పి మూడు ప్రాంతాల్లో బినామీ ఆస్తులు పోగేసుకున్నాడు. ఇప్పుడు హైదరాబాద్ పేరుతో నాలుగో ముక్క తెరపైకి తీసుకొచ్చాడు. ఉమ్మడి ఆస్తుల్ని ధారాదత్తం చేసిన రోజున ఉమ్మడి రాజధాని అనే విషయం గుర్తు లేదా? బినామీ ఆస్తుల్ని కాపాడుకోవడం కోసం ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు రేపడం జగన్ రెడ్డి అరాచకానికి పరాకాష్ట. కుట్రలు, కుతంత్రాలతో రాజధాని విధ్వంసం, రైతుల్ని మహిళల్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను హింసించిన జగన్ రెడ్డి అరాచకం స్థాయి ఎలాంటిందో రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే అర్థమవుతుంది. రాజధానుల పేరుతో డ్రామా తప్ప ఏ ప్రాంతాన్నీ అభివృద్ధి చేయని దుర్మార్గపు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడు. మరో 60 రోజుల తర్వాత అధికారంలోకి వస్తాం. అమరావతిని పూర్తి చేస్తాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి చూపుతాం. రాష్ట్రాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుపుతామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



## ముఖ్యమంత్రి కావటమే నా సంకల్పం.. జీవన లక్ష్యం

# జగన్ రెడ్డి అంతరంగాన్ని వెల్లడించిన 'యాత్ర-2'

- చనిపోయి నన్ను సీఎంని చేశావు.. థ్యాంక్స్ నాన్నా!
- యాత్రలో జగన్ ఇచ్చిన హామీల ఊసేలేని వైనం
- ముఖ్యమంత్రిలోని అపరిచితుడిని ప్రజలకు గుర్తు చేసిన తీరు
- విశ్వసనీయత మాటల్లోనే.. చేతల్లో కాదంటున్న జగన్ రెడ్డి
- జైళ్లు కడప వారికి సొంతిళ్లులాంటివన్న సినిమా
- జగన్‌కు జాకీ వేయబోయి గాలి తీసిన యాత్ర-2

రాష్ట్రంలో గత ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిన ఐదేళ్ల తరువాత ఆయన కనుసన్నల్లో నిర్మితమైన 'యాత్ర-2' అనే సినిమా ఈ నెల 8న భారీ ప్రచారం మధ్య విడుదలైంది. ఈ సినిమా ద్వారా ఏం చెప్పాలనుకున్నారోగానీ.. జగన్ రెడ్డి నైజాన్ని, అంతరంగాన్ని వెల్లడిస్తూ ఒక సందేశాన్ని మాత్రం స్పష్టంగా ఇచ్చారు. అదేమంటే.. జగన్ రెడ్డి సంకల్పం, జీవిత లక్ష్యం రాష్ట్ర ముఖ్యమంత్రి కావటమని. తన ఆశయాన్ని నెరవేర్చుకున్న జగన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు చెప్పుకున్నారు. "నీవు చనిపోయి నీ కొడుకును గెలిపించి నీవే గెలిచావు నాన్నా" అన్న సినిమాలోని జగన్ రెడ్డి డైలాగ్ అంతరార్థం అదేకదా!

యాత్ర-2 సినిమా తండ్రి మరణానంతరం చనిపోయిన సానుభూతిపరుల కుటుంబాల ఓదార్పు యాత్ర, దానిపట్ల కాంగ్రెస్ నాయకత్వం వ్యతిరేకత, ఆయన జైలుకు పోవటం, జగన్ రెడ్డి 2014 ఎన్నికల్లో ఓడిపోవడం, 2019 ఎన్నికలకు ముందు ఆయన చేసిన పాదయాత్ర, అనంతరం ఎన్నికల్లో ఆయన విజయం, ఈ పరంపరలో కాంగ్రెస్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుల పాత్ర, రాజకీయాల చుట్టూ తిప్పారు.

వైఎస్ఆర్ మరణానంతరం నుండి 2019 ఎన్నికల వరకు జగన్ రెడ్డి తనను రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించుకున్న తీరు, తదనంతర విజయాలకు మాత్రమే పరిమితమైన యాత్ర-2 సినిమాలో తమకు నచ్చినవాటిని మాత్రమే చూపించి, ఆ కాలంలో స్వీయ ప్రచారం మేరకు ప్రజలకు నమ్మజూపిన జగన్ రెడ్డి సులక్షణాలను తెరపై ప్రదర్శించారు. వాటివల్లనే జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయి తన సంకల్పాన్ని నెరవేర్చుకున్నట్లు చిత్రీకరణ చేశారు గానీ.. అధికారంలోకి వచ్చాక ఆయన నడవడికను విశ్లేషించే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు.

ఈ సినిమా స్క్రిప్ట్, చిత్రీకరణ స్థాయి ఎంత దారుణంగా ఉందంటే.. చంద్రబాబు, వైఎస్సార్‌ల మధ్య వ్యత్యాసాన్ని చూపే ప్రయత్నంలో.. అధికారంలో ఉండికూడా ముఖ్యమంత్రి చంద్రబాబు తన కొడుకుని ఎన్నికల్లో గెలిపించుకోలేకపోయారని.. మరణించిన తన తండ్రి వైఎస్ఆర్ కొడుకు జగన్ ముఖ్యమంత్రి కావడానికి కారకుడై విజయం సాధించారని సూత్రీకరించారు. మరి 2014 ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓడిపోవడంలో తండ్రి వైఎస్ఆర్ పాత్ర ఏమిటి? నాన్నా.. నీవు చనిపోకపోయివుంటే నాకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చివుండేదికాదు అనే కదా ఈ సూత్రీకరణ పరమార్థం! ఇది జగన్ నైజానికి అద్దం పడుతోంది.

### అధికారమే పరమావధి

వైఎస్సార్ మరణానంతరం తాను ముఖ్యమంత్రి అవ్వాలని జగన్ రెడ్డి గట్టి ప్రయత్నం చేశారని పత్రికల్లో వార్తలొచ్చినా, వాటి గురించి ప్రజలు విస్తృతంగా చర్చించిన వాస్తవానికి విరుద్ధంగా.. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే జగన్ ను ముఖ్యమంత్రి చేయాలని కోరినట్లు, దాన్ని కాంగ్రెస్ హైకమాండ్ నిర్దాక్షిణ్యంగా తిరస్కరించినట్లు సినిమాలో చూపారు. అనుభవరాహిత్యుడైన జగన్ కు అధికార వాంఛ లేకుంటే తండ్రి శవం పక్కన అటువంటి మాటలు, ప్రయత్నాలు అనుచితమని వారించి వుండేవారు కదా!

ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో సీనియర్ నాయకుడు కొణిజేటి రోశయ్యను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రతిపాదిస్తూ జగన్ రెడ్డి క్లుప్తంగా మాట్లాడినప్పుడు, ఆ తరువాత ఆయన ముఖంలో స్పష్టంగా వెల్లడైన ఆగ్రహం, నిరసన ధోరణులను సినిమాలో చిత్రీకరించిన తీరు జగన్ రెడ్డిలో గూడుకట్టుకున్న అధికార వాంఛకు అద్దం పట్టింది.

2014 ఎన్నికల్లో ఓడిన జగన్ రెడ్డి నైరాశ్యంతో, పూర్తిగా డీలా పడి, దైన్యంగా కూర్చున్నట్లు యాత్ర-2 సినిమాలో చూపిన తీరు కూడా ఆయన అధికార వాంఛను, అది నెరవేరక పోవడంతో ఆయన మానసిక పరిస్థితిని స్పష్టంగా వెల్లడించింది.

కేవలం సంకల్ప బలంతో జగన్ రెడ్డి పలు అవరోధాలను అధిగమించి 125 సంవత్సరాల కాంగ్రెస్‌ను, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును తలవంచేలా చేశారు అని సినిమాలో కామెంట్రీ పెట్టారు. అయితే.. ఆయన సంకల్పమేంటి? సినిమాను చిత్రీకరించిన విధం కేవలం ముఖ్యమంత్రి



కుర్చీ పొందటమే ఆ సంకల్పమని మాత్రమే చెప్పగలిగింది. జగన్ మంచి కోసమైనా ఆ సంకల్పం పేద, బడుగు, బలహీనవర్గాల ఉన్నతి అని ఏ కోశాన చెప్పలేదు. ఈ వాదనలను బలపరుస్తూ 'నేను విన్నాను.. నేను ఉన్నాను' అని చెప్పిన జగన్ రెడ్డి నాటి పాదయాత్రలో ప్రజలకిచ్చిన పలు హామీల్లో ఏ ఒక్కటి చూపలేదు.

### జగన్‌లోని అపరిచితుడిని గుర్తు చేసిన సినిమా

కేవలం అధికారం కోసం మాత్రమే జరిగిన జగన్ పాదయాత్రను చూపిన యాత్ర-2 ముఖ్యమంత్రి అయ్యాక ఆయనలో దాగివున్న అపరిచితుడిని ప్రజలకు స్పష్టంగా వెల్లడించింది. నాటి జగన్ కు ఇచ్చిన బిల్డప్, నేటి జగన్‌కు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు చర్చించుకునేట్లు చేయటంలో మాత్రం ఈ సినిమా విజయం సాధించింది. ఇచ్చిన మాటను ఏ పరిస్థితుల్లోను ఉల్లంఘించొద్దని తండ్రి వైఎస్ఆర్ చెప్పినట్లు, ఎన్నికల్లో ఒకసారి ఓడిపోయినా ఓకే గానీ.. విశ్వసనీయతను మాత్రం కోల్పోవటం జగన్ కు ఇష్టంలేదని, అమలు పరచలేని రైతు రుణమాఫీ వంటి హామీలను జగన్ ఇవ్వరని కొన్ని పవర్ ఫుల్ డైలాగులు సినిమాలో చొప్పించారు.

730 హామీలిచ్చి కేవలం 21 మాత్రమే అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విశ్వసనీయతను నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. రైతుల రుణాలు మాఫీ చేయలేనని చెప్పటం గొప్ప అయితే, అదే విశ్వసనీయతకు ప్రతీక అయితే.. రాజధానిగా అమరావతికి మద్దతిచ్చి దాన్ని ఎందుకు విధ్వంసం చేసినట్లు? మద్యపాన నిషేధం హామీని ఎందుకు ఉల్లంఘించినట్లు? ఓపీఎస్ రద్దు హామీని ఎందుకు గాలికి వదిలేసినట్లు? 18-59 ఏళ్ల వయసు ఉన్న మహిళలకు నెలవారీ పింఛన్ హామీని ఎందుకు గోదాట్లో కలిపినట్లు? పోలవరాన్ని పూర్తి చేసే విషయంలో పెట్టిన 4 గడువులను ఎందుకు తుంగలో తొక్కినట్లు? సామాజిక న్యాయమే ఊపిరిగా చెప్పుకునే జగర్ రెడ్డి దళితులపై నిరంతరం జరుగుతున్న దాడులపట్ల ఎందుకు ఉపేక్షిస్తున్నట్లు? బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులను ఎందుకు ఉత్సవ విగ్రహాలుగా మార్చినట్లు? వీటికి జగన్ రెడ్డి వద్ద సమాధానం లేదు కనుకనే యాత్ర-2 సినిమా జగన్ రెడ్డి తన యాత్రలో ఇచ్చిన హామీల జోలికి పోలేదు. అయితే.. ముఖ్యమంత్రిలోని ఈ అపరిచితుడిని మాత్రం ప్రజలు మరోసారి గుర్తు చేసుకునే విధంగా చేయటంలో పూర్తిగా సఫలమైంది.

తండ్రి వైఎస్సార్.. జీవితంలో, రాజకీయాల్లో ఓర్పు, సహనం అవసరమని జగన్ కు సలహా ఇచ్చారని చెప్పిన సినిమా అమూల్యమైన ఆ సలహాకు పూర్తి విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్నాడని అన్యాపదేశంగా వెలిబుచ్చింది. ప్రతిపక్ష నాయకులపై జగన్ కక్షపూరిత ధోరణులు, ప్రశ్నించే స్వపక్షీయులపట్ల పగ సాధింపు ఈ ధోరణికి తార్కాణాలని ఈ సినిమా చెప్పకనే చెప్పింది.

జగన్ రెడ్డి 16 నెలలు జైలులో ఉన్నప్పుడు చెల్లెలు షర్మిల పోషించిన పాత్ర గురించి ఈషణ్మాత్రమైనా ప్రస్తావించలేదు. తల్లి విజయమ్మను చూపించిన ఒక షాట్ లో షర్మిల వాయిస్ మాత్రం ఒకచోట వినపడటం గమనార్హం.

సుఖసంతోషాలలో ఓలలాడిన జగన్ రెడ్డి జైలులో ఎలా ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నాడు అని ఒక కాంగ్రెస్ జాతీయ నాయకుడు అడిగినప్పుడు.. 'ఆయన కడప వాడు సార్' అంటూ ఒక రెడ్డి గారి చేత సమాధానం చెప్పించిన సినిమా, కడప వాళ్లకు జైలు కొత్తకాదు, వాళ్లకు అలవాటే, జైలు వాళ్లకు సొంత ఇల్లు లాంటిది అనే అర్థం వచ్చేలా చిత్రీకరించటం ఆ జిల్లా ప్రజలను గౌరవించటమా? అవమానించటమా?

ఈ విధంగా వాస్తవాలను మరుగుపరచి ఎన్నికల తరుణంలో జగన్ రెడ్డికి జాకీ వేసి లేపటానికి నిర్మించిన యాత్ర-2 సినిమా ఆయనకు మేలు కంటే హానే ఎక్కువగా చేసింది.

కొసమెరుపు: మంగళవారం చిలకలూరిపేటలోని ఒక థియేటర్ లో మధ్యాహ్నం 2.40 నిమిషాలకు మ్యాట్నీ ప్రారంభం కానుండగా పావుగంట ముందు వరకు 33టికెట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. సినిమా మొదలయ్యే సమయంలో సమీపంలోని సంకురాత్రిపాడు గ్రామం నుంచి ఒక ట్రక్కులో 28 మందిని స్థానిక వైసీపీ నేత సినిమాకు తీసుకొచ్చారు. 50కిపైగా జనం సినిమాకు వస్తామని చెప్పి.. ఆఖరు నిమిషంలో పనులున్నాయని తప్పించుకున్నట్లు ఆ నేత తెలిపారు. ఇది యాత్ర-2 సినిమా సాగుతున్న తీరు..

# జగన్‌రెడ్డి ముఠా దోపిడీలు, దుర్మార్గాలను ప్రశ్నించకూడదా?

**విలేకరి పరమేశ్వరరావుపై వైసీపీ ఇసుక మాఫియా దాడి దుర్మార్గం**

**- మండిపడ్డ అచ్చెన్నాయుడు**

అమరావతి: జగన్‌రెడ్డి, అతని ముఠా దోపిడీలు, దుర్మార్గాలు చేస్తుంటే మౌనంగా చూస్తూ ఉండాలా, ప్రశ్నించేవారిపై దాడులు చేస్తారా అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అమరావతి ఈనాడు విలేకరి పరమేశ్వరరావుపై వైసీపీ నేతల దాడి దుర్మార్గం అని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఖండించారు. వైసీపీ నేతల ఇసుక దోపిడిని వెలుగులోకి తెచ్చినందుకే పరమేశ్వరావుపై దాడి చేశారు. జగన్ రెడ్డి...నువ్వు, నీ ముఠా దోపిడీలు, దుర్మార్గాలు చేస్తుంటే ప్రశ్నించకూడదా? విలేకరులు ఉంది ఎందుకు? మీ దారుణాలు కళ్లప్పగించి చూడడానికా? జగన్ రెడ్డి పాలనలో విలేకరులపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతల ఇసుక దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్క చేయకుండా వైసీపీ నేతలు రేయింబవళ్లు ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇస్తే, జగన్ రెడ్డి ఆ విధానం రద్దు చేసి 130 మంది భవన నిర్మాణ కార్మికుల్ని బలిగొన్నాడు. ఇసుకలో దోచుకున్న సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలు బొక్కిన ఇసుక కిలోల లెక్కన లెక్కించి వారి లెక్కలు తేలుస్తాం. ఈనాడు విలేకరిపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



# తప్పుచేసి దొరికిన దొంగ సజ్జల

- అలవాటయిన రీతిలో బుకాయింపులు
- 15 రోజుల వ్యవధిలో రెండు నియోజకవర్గాల్లో ఓట్ల నమోదుకు దరఖాస్తులా
- సజ్జల అన్నీ తెలిసి కావాలనే రెండుచోట్ల ఓటుహక్కు పొందాడు
- తప్పు ఒప్పుకోకుండా టీడీపీపై నిందలేస్తే సరిపోతుందా?
- విషయం బయటకు పొక్కాకే జనవరి 31న ఫాం 7 దరఖాస్తు
- ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం సజ్జలకు ఏడాది జైలుశిక్ష లేదా జరిమానా విధించాలి
- ఈఆర్వోలు, ఇతర సిబ్బందిపై కూడా కఠినచర్యలు తీసుకోవాలి
- టీడీపీ నేత ధూళిపాళ్ల ధ్వజం

అమరావతి: రెండు నియోజకవర్గాల్లో ఓట్లు నమోదుకు దరఖాస్తులు పెట్టుకుని అడ్డంగా దొరికిన దొంగ సజ్జల రామకృష్ణారెడ్డి అలవాటైన రీతిలో బుకాయిస్తున్నాడని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సజ్జల రామకృష్ణారెడ్డి నైతికత, అనైతికత అని పెద్దపెద్ద మాటలు మాట్లాడుతూ టీడీపీపై నిందలేస్తున్నాడని మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా ఉన్న తన కొడుకు సజ్జల భార్గవ్‌రెడ్డితో కలిసి దొంగ ఓట్లు సృష్టించే బాధ్యత నెత్తినేసుకున్నాడని ధూళిపాళ్ల విమర్శించారు.

### చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికే టీడీపీపై నిందలు

తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సజ్జల టీడీపీపై నిందలేస్తున్నాడు. పొన్నూరు నియోజకవర్గంలో ఓటుహక్కు పొందడానికి 2023, అక్టోబర్ 13వ తేదీన ఆయన దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తు బీఎల్వో దృష్టికి నవంబర్ 4న వచ్చింది. అదే రోజున బీ.ఎల్.వో మొత్తం వెరిఫై చేసి, అదే నెల 9వ తేదీ నాటికి సజ్జలకు ఓటు హక్కు కల్పించారు. ఆ తర్వాత వెంటనే ఆయనకు ఎపిక్ కార్డు అందించారు. ఈ వివరాలన్నీ ఆయన అధికారులకు అందించిన ఫామ్-6 రిఫరెన్స్ నంబర్ ప్రకారం ఆన్ లైన్లో పరిశీలిస్తే ఎవరికైనా కనిపిస్తాయి. సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పినట్టుగానే ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు పొన్నూరు నియోజకవర్గంలో ఓటు హక్కు లభించింది. భారత ఎన్నికల సంఘం ప్రొఫార్మా ప్రకారం, ఫామ్-6కు లోబడి మొదటిసారి తాను ఓటుహక్కుకు దరఖాస్తు చేస్తున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. తానిచ్చిన సమాచారం తప్పయితే, అదే డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా సెక్షన్ : 31.. రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ - 1950 ప్రకారం తప్పుడు సమాచారం ఇచ్చినవారు ముమ్మాటికీ శిక్షార్హులే అవుతారు. సదరు సెక్షన్ ప్రకారం తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి ఒక ఏడాది జైలుశిక్ష కానీ, జరిమానా గానీ లేదా రెండూ విధించవచ్చని ఫామ్-6 డిక్లరేషన్లోనే స్పష్టంగా ఉందని ధూళిపాళ్ల చెప్పారు.

### చట్టరీత్యా నేరమని సజ్జలకు తెలియదా?

ఇన్నివివరాలు స్పష్టంగా ఉంటే, పొన్నూరు నియోజకవర్గంలో ఓటుహక్కు పొందడానికి ముందే సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి, కొడుకు భార్గవ్ రెడ్డి, కోడలు దీపిక పేర్లతో మంగళగిరిలో ఓట్ల నమోదుకు ఫామ్-6 దరఖాస్తులు ఎవరు పెట్టారో సజ్జలే చెప్పాలి. ఫామ్-6 దరఖాస్తులు ప్రాసెస్ అయ్యి ఓటుహక్కు పొందాక, విషయం బయటకు పొక్కడంతో ఓట్లు తొలగించాలంటూ ఫామ్-7 దరఖాస్తు పెట్టారు. 2023, అక్టోబర్ 13వ తేదీన పొన్నూరు నియోజకవర్గంలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న సజ్జల కుటుంబం, అదే నెల 27వ తేదీన మంగళగిరి నియోజకవర్గం పరిధిలో ఓటుహక్కు కావాలని మరలా దరఖాస్తు చేసింది. పొన్నూరు నియోజకవర్గ పరిధిలో ఫామ్-6 దరఖాస్తులు పెట్టిన సజ్జల కుటుంబం మరలా మంగళగిరి నియోజకవర్గంలో ఫామ్-6 దరఖాస్తులు ఎలాపెడుతుంది? అలా పెట్టడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ సలహాదారు సజ్జలకు తెలియదా? ఒకే కుటుంబంలోని వారికి రెండు నియోజకవర్గాల్లో ఓటు ఎలా ఇస్తారు? రెండు నియోజకవర్గాల పరిధిలో ఫామ్-6 దరఖాస్తుల ద్వారా ఓటు హక్కు పొందే అవకాశం సామాన్యులకు దొరుకుతుందా? అది కేవలం సజ్జల కుటుంబానికే సాధ్యం. ముఖ్యమంత్రికి సన్నిహితుడు, క్యాంప్ క్లర్క్ అయితే ఎన్నికల అధికారులు ఆయనకు దాసోహమైపోతారా? ఫామ్ : 6 లో ఇచ్చిన సెల్ఫ్ డిక్లరేషన్లో సజ్జల తప్పుడు సమాచారం ఇచ్చిఉంటే, వెంటనే ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై సెక్షన్ : 30 ప్రకారం చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ధూళిపాళ్ల విజ్ఞప్తి చేశారు.

### ఇంటినెంబర్ల స్థానంలో ఓటర్ల పేర్లా..

పొన్నూరు నియోజకవర్గ ఓటర్ల జాబితా పరిశీలిస్తే ఈ.ఆర్.వోలు ఎంత దారుణంగా ప్రవర్తిస్తున్నారో, అధికారపార్టీకి ఎంతగా దాసోహమంటున్నారో అర్థమవుతుంది. ఆ జాబితాను పరిశీలిస్తే సజ్జల రామకృష్ణారెడ్డి సతీమణి లక్ష్మి సీరియల్ నెంబర్ 799 అయితే, ఆమె ఇంటినెంబర్‌గా ఎస్.లక్ష్మి అనే పేరు ఉంటుంది. అలానే రామకృష్ణారెడ్డి సీరియల్ నెంబర్ - 800 అయితే, ఆయన ఇంటి నెంబర్‌గా ఎస్.రామకృష్ణారెడ్డి అని ఉంటుంది. భార్గవ్ రెడ్డి సజ్జల సీరియల్ నెంబర్ 801 అయితే ఆయన ఇంటి నంబర్ గా ఎస్.భార్గవ అని ఉంది. అధికారులు..ఈఆర్వో లు ఎంతగా దాసోహమైతే మాత్రం ఓటర్ల పేర్లనే వారి ఇంటినెంబర్లుగా చూపుతారా? మంగళగిరి నియోజకవర్గంలోని బూత్ నెం:132లో సజ్జల కుటుంబానికి ఓట్లు కేటాయించారు. వారికి కేటాయించిన ఓటర్ల సీరియల్ నెంబర్లు.. 1089 నవ్యమోతే, 1090 లక్ష్మీ సజ్జల, 1091 రామకృష్ణారెడ్డి సజ్జల, 1105 భార్గవ సజ్జల.



ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చోద్యం చూస్తున్నారు. సామాన్యులు న్యాయంగా అర్హత ప్రకారం ఓటు హక్కు పొందడానికి దరఖాస్తు చేస్తే ముప్పుతిప్పలు పెట్టే అధికారులకు సజ్జల ఆయన కుటుంబం చేసిన తప్పులు కనిపించడం లేదా? క్యాంప్ క్లర్క్ గా ఆయన దొంగఓటు పొందడమే గాకుండా, ఆయన చుట్టూ ఉండే వారికి కూడా దొంగఓట్లు సృష్టించాడని ధూళిపాళ్ల తప్పుబట్టారు.

### కొన్ని తేదీల సమాచారం దాచేశారు

పొన్నూరు నియోజకవర్గంలో ఓటు హక్కు పొందడానికి చేసుకున్న దరఖాస్తుల వివరాలు ఇవ్వమని ఎన్నోసార్లు ఈఆర్వోను అడిగాను. అలా అడిగాక ఎప్పటికో మాకు గత ఏడాది అక్టోబర్ 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలిచ్చి, 12, 13 తేదీల్లో వచ్చిన దరఖాస్తుల సమాచారం ఇవ్వకుండా, మరలా 14వ తేదీనుంచి ఇచ్చారు. 13వ తేదీన సజ్జల కుటుంబం ఓటు కోసం దరఖాస్తు చేసుకోవటం గమనార్హం. అదే విధంగా ఓటర్ల జాబితా ముసాయిదా జాబితాలో కూడా తొలగించిన, కొత్తగా చేర్చిన ఓట్ల వివరాలు లేకపోతే మేం దానిపై ఈఆర్వోను ప్రశ్నించాం. దానికి ఆయన "ఆ వివరాలు నా లాగిన్‌లో ఉన్నాయి.. నేను అన్నీ చేయలేకపోయాను" అని సమాధానం దాటవేశాడు. మాకిచ్చిన సమాచారాన్ని బట్టే స్థానిక ఈఆర్వో దొంగ ఓట్లు చేర్చడంలో ఒక పథకం ప్రకారం కుట్రకు పాల్పడ్డారని అర్థమవుతోంది.

### టీడీపీపై బురద జల్లడమేంటి?

తెలుగుదేశం నాయకుల కళ్లు పచ్చగా ఉన్నాయని సజ్జల అంటున్నారు. వైసీపీ నేతల కళ్లు నీలి రంగులో ఉన్నాయా? అందుకే నిజాలు చూడలేకపోతున్నాయా? సజ్జల ఓట్ల దొంగ అని మేం ఆధారాలతో సహా బయట పెడితే, దానిపై ఎన్నికల సంఘానికి సమాధానం చెప్పుకోకుండా మాపై, టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎలా? తెలియక చేశానని.. పొరపాటు జరిగిందని ఒప్పుకుంటే పరవాలేదు. కానీ సజ్జల చెప్పేది చూస్తే ఆయన కావాలనే రెండు నియోజకవర్గాల్లో ఓటు హక్కుకి దరఖాస్తు చేసుకున్నాడని తేలిపోయింది. సజ్జల తనకు తానుగా ఇచ్చిన పత్రికా ప్రకటనలో ఏం చెప్పారంటే.. "తాను నివాసముండే రెయిన్ ట్రీ అపార్ట్‌మెంట్లు పొన్నూరు నియోజకవర్గ పరిధిలో ఉంటే, విల్లాలు మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని రెండు చోట్ల ఓటుకి దరఖాస్తు చేశాను." అని స్వయంగా చెప్పారు. రెండుచోట్ల కావాలనే ఓటుకి దరఖాస్తు చేశానని సజ్జల రామకృష్ణారెడ్డే తనకు తానే ఒప్పుకున్నాడు. నిజాలు చెబితే తమ తలలు పగిలిపోతాయనే శాపం సజ్జల రామకృష్ణారెడ్డికి, ఆయన కొడుకు భార్గవ్ రెడ్డికి ఉంది. అందుకే వారు అన్నీ అబద్ధాలే చెబుతున్నారని ధూళిపాళ్ల దుయ్యబట్టారు.

### ఎన్నికల సంఘం తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలి

రెండు నియోజకవర్గాల్లో కావాలనే సజ్జల కుటుంబం ఫామ్-6 దరఖాస్తులు పెట్టింది. రెండు దరఖాస్తులకు మధ్య 15 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ట్విట్టర్ లో మాత్రం ఓట్ల తొలగివపునకు ఫామ్-7 దరఖాస్తు జనవరి -31న పెట్టినట్టు చెబుతూ ఆ దరఖాస్తుని అప్‌లోడ్ చేశాడు. ప్రభుత్వ సలహాదారు అయిన సజ్జలకు తన ఓటు ఎక్కడుందో నిజంగా తెలియదా? తన వ్యవహారం బయటకు వస్తుందని తెలిశాకే సజ్జల జనవరి 31న ఒక చోట ఓటుని డిలీట్ చేయాలని దరఖాస్తు పెట్టాడు. సజ్జలకు అన్నీ తెలుసు, తెలిసే తప్పుచేశాడు. ఎవరికి తెలుస్తుందిలే అన్న ధైర్యంతోనే సజ్జల..ఆయన కుటుంబం ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చింది. ఉద్దేశ పూర్వకంగా తప్పు చేసిన సజ్జలపై సెక్షన్ : 30 ప్రకారం తక్షణమే ఎన్నికల సంఘం కఠినచర్యలు తీసుకోవాలి. అలానే పొన్నూరు, మంగళగిరి ఈఆర్వోలు, ఎన్నికల విధుల్లో ఉన్న ఇతర అధికారులపై కూడా కఠినంగా వ్యవహరించాలని ధూళిపాళ్ల డిమాండ్ చేశారు.

### ఆస్తులు కాపాడుకోవడానికే

జగన్ రెడ్డి నిజంగా ఏపీకి ముఖ్యమంత్రా..లేక వేరే రాష్ట్ర ముఖ్యమంత్రా? ఎన్నికల కు ముందు ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను.. అమరావతే రాజధాని అని ప్రజల్ని నమ్మించాడు. ముఖ్యమంత్రి అయ్యాక మూడు రాజధానులని చెప్పిఅన్ని ప్రాంతాల ప్రజల్ని వంచించాడు. హైదరాబాద్ సహా చుట్టుపక్కల ఉన్న తమ ఆస్తుల్ని కాపాడుకోవడానికే జగన్ రెడ్డి, అతని పార్టీ వాళ్లు ఇప్పుడు హైదరాబాద్ జపం మొదలెట్టారు. 5 ఏళ్లు అధికారంలో ఉండి చేసిన పాపాలకు..చేసిన దోపిడీకి జగన్ అండ్ కో ఎక్కడ దాక్కున్నా వారి పాపాలు పండటం ఖాయం. వైసీపీకి ఓటేస్తే చెత్తబుట్టలో వేసినట్టే అని వైవీ సుబ్బారెడ్డి చెప్పకనే చెప్పాడు. మేం కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు. పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని హైదరాబాదే. ఆ సమయం కూడా అయిపోయింది. ఇంకా హైదరబాదే రాజధాని అనడం పిచ్చితనం కాక మరేమిటి? అధికారం కోల్పోతున్నామని వైసీపీ నేతలే ఒప్పుకుంటున్నారు. సజ్జల రామకృ ష్ణారెడ్డి దొంగఓట్లు సృష్టిస్తుంటే, వైవీ సుబ్బారెడ్డేమో రాజధానులు మారుస్తూ ప్రజల్ని నమ్మించడానికి నాటకాలు ఆడుతుంటాడని అని ధూళిపాళ్ల ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

# జగన్ హయాంలో గిరిజన ప్రాంతాలపై తీవ్ర నిర్లక్ష్యం

*- సాలూరు టీడీపీ ఇన్‌ఛార్జి గుమ్మడి సంధ్యారాణి*

సాలూరు: జగన్‌రెడ్డి హయాంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోకుండా, తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని టీడీపీ సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బుధవారం సాలూరులో జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు కారణంగా మన ప్రాంతానికి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాలేదు.. అందువల్ల ఈ రోజు లోకేష్ శంఖారావం పేరుతో మన ముందుకు వచ్చారన్నారు. సాలూరు అనగానే ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరు రాజేశ్వరరావు, స్వచ్ఛమైన ప్రకృతి, గిరిజనులు గుర్తుకువస్తారు. చంద్రబాబు హయాంలో రైతులు సుభిక్షంగా ఉండేవారు, ఉత్తరాంధ్రలో మూడు ప్రాజెక్టులున్న ఏకైక నియోజకవర్గం సాలూరు. పెద్దగెడ్డ, వెంగళ రాయసాగర్, ఆంధ్ర ప్రాజెక్టులు ఉంటే, అయిదేళ్లగా ఒక్క ప్రాజెక్టులోనూ పూడిక తీసిన పాపాన పోలేదు. నియోజకవర్గంలో ఉన్న 3 ప్రాజెక్టుల అధునీకరణకు మనప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేయాలి. జగన్ పాలనలో గిరిజన ఉత్పత్తులైన చింతపండు, పసుపు వంటి ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవకాశం లేకుండా పోయింది. ఇక్కడి పర్యటనకు వచ్చినపుడు పరదాలు కట్టుకొని



వెళ్లాడు సిగ్గులేని జగన్మోహన్‌రెడ్డి. వందపడకల ఆసుపత్రికి టీడీపీ హయాంలో శంకుస్థాపన చేస్తే పూర్తిచేయాలన్న ఇంగితం డిప్యూటీ సీఎం, సీఎంకు లేదు. గిరిజన యూనివర్సిటీకి టీడీపీ హయాంలో ఎస్.కోటలో భూమి కొన్నాక, కోట్లరూపాయల కమీషన్ల కోసం మరోచోట శంకుస్థాపన చేశారు. ఈ రోజు గిరిజన యూనివర్సిటీ ఎక్కుడుందో తెలీదు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న స్కూళ్లను మన ప్రభుత్వం వచ్చాక తెరిపించాలని లోకేష్‌కు విన్నవిస్తున్నాం.

గిరిజన శాఖామంత్రి గిరిజనులకు చేసిందేమీ లేదు, రోడ్లు, వసతులు లేకపోయినా ఆయనకు పట్టదు. గిరిజనులను వైద్యం కోసం డోలీలతో తీసుకురావాల్సిన పరిస్థితి కల్పించిన సైకో సీఎం జగన్. 45 సంవత్సరాలకే పెన్షన్ అని చెప్పిన జగన్‌రెడ్డి, చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లను కూడా తీసేశారు. సాలూరు నియోజకవర్గంలో మోటారు కార్మికులకోసం చంద్రబాబు హయాంలో ఆటోనగర్ ఏర్పాటుచేశారు. ఆ రోజు మేం అడిగితే పన్ను రాయితీ కూడా ఇచ్చారు. ఈ రోజు గ్రీన్ ట్యాక్స్ పేరుతో ఒక్కో వాహనానికి 20వేలు వసూలు చేస్తున్నాడు సైకో సీఎం. జగన్ పాలనలో ఐటీడీఏని పాడుబెట్టారు, నిధుల్లేక అక్కడ ఉద్యోగులు ఈగలు తోలుకునే పరిస్థితి వచ్చింది. సాలూరు పట్టణంలో 1756 టిడ్కో ఇళ్లు టీడీపీ హయాంలో పూర్తిచేస్తే, వాటిలో ఒక్కటి కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదు, సిగ్గులేకుండా బొత్స సత్యనారాయణ 3వ సారి ప్రారంభోత్సవం చేయడానికి వస్తున్నారు. సాలూరు నియోజకవర్గంలో 2,500 కుటుంబాలు జూట్ మిల్లుపై ఆధారపడి జీవిస్తున్నాయి. జగన్ వచ్చాక మిల్లు మూసేశారు, మన ప్రభుత్వం వచ్చాక ఆ పరిశ్రమను తెరిపించాలని లోకేష్‌కు సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

# జీవితాంతం టీడీపీతోనే రాజకీయ ప్రయాణం

*- బొబ్బిలి టీడీపీ ఇన్‌చార్జి బేబీనాయన*

బొబ్బిలి: యువనేత లోకేష్‌ను కలిశాక జీవితాంతం టీడీపీతోనే రాజకీయ ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నానని బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బేబీనాయన అన్నారు. బొబ్బిలిలో బుధవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో ఓటమి ద్వారా లోకేష్ రూపంలో ఒక ఉక్కు సంకల్పంగల నాయకుడు రాష్ట్రానికి లభించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బొబ్బిలి నియోజకవర్గంలో రోడ్లకు సుమారు రూ. 300 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం రోడ్లను పట్టించుకునే వారే లేరన్నారు. కారాడ - గొల్లపల్లి రోడ్డులో వెళ్తే ఒళ్లు హూనమై ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుంది. బిల్లులు చెల్లించకపోవడంతో కారాడ బ్రిడ్జి పనులను కాంట్రాక్టర్ వదిలేసి వెళ్లిపోయారు. విజయనగరం-పార్వతీపురం జిల్లాలను, ముఖ్యంగా ఏపీ-ఒడిశా రాష్ట్రాలను కలిపే కీలకమైన బ్రిడ్జి పనులను పట్టించుకోకుండా గాలికొదిలేశారు. ఈ ప్రభుత్వ హయాంలో తోటపల్లి కాల్వలకు గండిపడింది, వెంగళ్రాయసాగర్ ఎక్స్‌టెన్షన్ ఆయకట్టును పాడుబెట్టారు. బొబ్బిలి-బాడంగి



మండలాలను అనుసంధానం చేసే బ్రిడ్జిని కూడా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వానికి చదువు ప్రాధాన్యత గల అంశంగా లేదు, అధికారపార్టీ నాయకులకు ఇక్కడి గ్రంథాలయం స్థలంపై కన్నుపడింది. రాష్ట్రంలో అత్యధిక మరణాలు జగనన్న మందు ప్రభావంవల్ల సంభవిస్తుంటే, ఆ తర్వాత క్యాన్సర్‌తో చనిపోతున్నారు. మన ప్రభుత్వం వచ్చాక బొబ్బిలి నియోజకవర్గానికి క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలి. మేము పార్టీలో చేరిన తర్వాత లక్ష్మయ్యనాయుడుతో కలిసిమెలసి పనిచేస్తున్నాము. మా తాతలు ఇచ్చిన ఆస్తులు లేకపోయినా, అంబానీ, అదానీలకు మించి ప్రజాభిమానం మాకు దక్కింది. బొబ్బిలి నియోజకవర్గ ప్రజలకు మేం సర్వదా రుణపడి ఉంటామని బేబీనాయన అన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో విలేకరులపై దాడులు నిత్యకృత్యం

- అడ్డు, అదుపు లేకుండా వైసీపీ నేతల ఇసుక దోపిడీ
- కేంద్ర పర్యావరణ శాఖ నివేదికపై సీఎం ఏం చెబుతారు?
- టీడీపీ నేత నక్కా ఆనందబాబు విమర్శ

అమరావతి: జగన్ రెడ్డి పాలనలో విలేకరులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు విమర్శించారు. అమరావతి ఈనాడు విలేకరి పరమేశ్వరరావుపై వైసీపీ నేతల దాడి దుర్మార్గం అని ఒక ప్రకటనలో ఆనందబాబు ఖండించారు. అక్రమ ఇసుక తవ్వకాల ఫొటోలు తీస్తే దాడులు చేస్తారా? ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్క చేయకుండా వైసీపీ నేతలు ఇసుక మాఫియాను నడుపుతు న్నారు. కానీ కలెక్టర్లు మాత్రం అక్రమ మైనింగ్



జరగటం లేదని ఎన్జీటీకి నివేదిక ఇచ్చేందుకు సిద్ధపడటం సిగ్గుచేటు. ఏపీలో ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతుందని హైకోర్టుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా? దీనికి సీఎం ఏం సమాధానం చెబుతారు? వైసీపీ నేతల కనుసన్నల్లోనే రాష్ట్రంలో 500కి పైగా రీచ్ ల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. 5 ఏళ్లలో పేదల పొట్ట కొట్టి 50 కోట్ల టన్నులు తవ్వేశారు. జగన్ రెడ్డి ఇసుక దోపిడీకి 130 మంది భవన నిర్మాణ కార్మికులు బలయ్యారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 48మంది ప్రాణాలు కోల్పోయారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కి శిరోముండనం చేయటం వాస్తవం కాదా? ఇవన్నీ కలెక్టర్లకు కనిపించటం లేదా? ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలు బొక్కిన ఇసుకంతా కక్కిస్తాం. ఈనాడు విలేకరిపై దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని ఆనందబాబు డిమాండ్ చేశారు.

# జగన్‌ది పరిశ్రమలను తరిమేసే విధ్వంసపాలన

*- జనసేన నాయకురాలు లోకం మాధవి*

సాలూరు: విధ్వంస పాలకుడు జగన్‌మోహన్ రెడ్డి పరిశ్రమలను తరిమికొట్టడం, మూసేయడమే పనిగా పెట్టుకొన్నారని జనసేన నాయకురాలు లోకం మాధవి ధ్వజమెత్తారు. సాలూరులో బుధవారం జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ యువతకు బంగారు భవిష్యత్తు కావాలంటే, వలసలు ఆగి పోవాలంటే 2024లో జనసేన - టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు. తల్లిదండ్రులు అప్పులు చేసి తమ బిడ్డలను చదివించుకుంటున్నారు, జగన్ పాలనలో అయిదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇచ్చారా? అదేమంటే 5వేల వాలంటీర్ ఉద్యోగం ఇస్తున్నామంటారు, అవి ఉద్యోగాలా? టీడిపి, జనసేన కార్యకర్తలకు సంక్షేమ పథకాలను తీసేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. డిప్యూటీ సీఎం ఇక్కడ ఉండి జూట్ మిల్ మూతపడటం సిగ్గుచేటు. అరాచక పాలకులను రాష్ట్రంనుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. సంక్షేమం పేరుతో సాగుతున్న జగన్మోసాన్ని జనసేన-టీడీపీ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని మాధవి పిలుపు ఇచ్చారు.

# ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పుడు టీడీపీ పక్షమే

*- సాలూరు మాజీ ఎమ్మెల్యే ఆర్‌పీ భాంజుదేవ్*

సాలూరు: ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసక పాలనకు జగన్‌రెడ్డి తెరలేపారని టీడీపీ నాయకుడు, సాలూరు మాజీ ఎమ్మెల్యే ఆర్‌పీ భాంజుదేవ్ విమర్శించారు. సాలూరులో బుధవారం జరిగిన శంఖారావం సభలో భాంజుదేవ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి తొలినుంచి రివర్స్ పాలన, కుంభకోణాలతో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తుండటంతో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు యువనేత లోకేష్ 3132 కి.మీ.లు యువగళం పాదయాత్ర చేశారు. జగన్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత టీడీపీ-జనసేన కార్యకర్తలపై ఉంది. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదు. అన్నిరంగాల్లో వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి లోకేష్ మన ముందుకువచ్చారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పుడు టీడీపీ పక్షమే, రానున్న ఎన్నికల్లో ఈ ప్రాంతంలో పసుపుజెండా ఎగరడం ఖాయం. ఈ ప్రాంతప్రజలు పొట్టచేతబట్టుకొని ఇతర జిల్లాలు, రాష్ట్రానికి వలసవెళ్లే పరిస్థితులు ఉన్నాయి. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతను ఆదుకోవాలి. టీడీపీ హయాంలోనే సాలూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది. రానున్న రోజుల్లో సాలూరులో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి ఘనవిజయం సాధించడం ఖాయమని భాంజుదేవ్ అన్నారు.

# జగన్‌లో వణుకు మొదలయింది

*- బొబ్బిలి జనసేన ఇన్‌చార్జి అప్పలనాయుడు*

బొబ్బిలి: టీడీపీ-జనసేన అధినేతలను చూస్తే జగన్మోహన్ రెడ్డి వణికిపోతున్నారని బొబ్బిలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి అప్పలనాయుడు అన్నారు. బొబ్బిలిలో బుధవారం జరిగిన శంఖారావం సభలో అప్పలనాయుడు మాట్లాడుతూ మన నాయకుడు పవన్ కళ్యాణ్ హెలీకాప్టర్‌ను భీమవరం రాకుండా అడ్డుకున్నారంటే వారు ఎంత భయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. దుర్మార్గపు ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ అని చెప్పి, ఎన్నికలకు ముందు అతితక్కువ పోస్టులతో నిరుద్యోగులను మోసగించారు. మరికొద్ది రోజుల్లో ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని ప్రజలంతా కలిసికట్టుగా తరిమికొట్టాలి. టీడీపీ అభ్యర్థి బేబీనాయనను 30వేల మెజారిటీతో గెలిపించుకోవాలని అప్పలనాయుడు పిలుపు ఇచ్చారు.

# నిజమైన పెత్తందారు జగనే

*- మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మయ్యనాయుడు*

బొబ్బిలి: పెత్తందార్లకు, పేదవారికి మధ్య పోరాటం అంటున్న జగన్‌రెడ్డి మాటల్లో ఏ మాత్రం వాస్తవం లేదని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మయ్యనాయుడు అన్నారు. బొబ్బిలిలో బుధవారం జరిగిన శంఖారావం సభలో లక్ష్మయ్యనాయుడు మాట్లాడు తూ దేశంలోనే ధనిక సీఎం అయిన జగనే అసలు పెత్తందారని ధ్వజమెత్తారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి ప్రజలను మోసగించాలని చూస్తున్నారు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రానికి టీడీపీ-జనసేన నాయకత్వం అవసరం, భావితరాల భవిష్యత్తు కాపాడాలంటే చంద్రబాబుతో మాత్రమే సాధ్యం అన్నారు.

# జగనన్న బూతుపురాణం!

రేపు జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ పార్టీ అభ్యర్థులను వినూత్నంగా ఎంపిక చేస్తున్నారు. గతంలో ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసేప్పుడు కొన్ని మార్గదర్శకాలను పాటించేవారు. ఆయా అభ్యర్థుల విద్యా అర్హత, కుటుంబ నేపథ్యం, ఆ ప్రాంతంలో సామాజిక సేవలో వారి పాత్ర, సమాజంలో వారికి ఉన్నటువంటి పేరు, ప్రతిష్టలను పరిగణనలోకి తీసుకునేవారు. కానీ జగన్ రెడ్డి అభ్యర్థులను ఎంపిక చేసిన విధానం ఇందుకు భిన్నంగా ఉంది. ఇప్పటివరకు పార్లమెంట్ సభ్యులుగా, శాసన సభ్యులుగా ఉన్నవారిని కొనసాగించడం కోసం కొన్ని నియమ నిబంధనలను పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో ఎంతవరకు అభివృద్ధి చేశారో, ఏ మేరకు ప్రజలతో మమేకం అయ్యారు, ఆయా నియోజకవర్గాల్లో వారికున్న పేరు ప్రతిష్టలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. వారి నేరనేపథ్యం, ఆయా అభ్యర్థులు ఎన్నిసార్లు ప్రతిపక్ష నేతలను తిట్టారు, ఎంతమంది ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టారు, ఎంతమందిని కొట్టారు, కొట్టించారో చూస్తున్నారు. వాటినే అర్హతలుగా భావిస్తున్నారు. అలా తిట్టకపోయినా, కొట్టకపోయినా వారికి టికెట్లు ఇవ్వడం లేదు.

అలాగే గతంలో కలెక్టర్లను కూడా బాగా తిట్టమని, పోలీసులను బాగా కొట్టమని బహిరంగంగానే ఆయా సమావేశాల్లో ఆదేశాలు జారీ చేశారు. కొట్టకపోయినా, తిట్టకపోయినా వారు ముఖ్యమంత్రి కృపకు పాత్రులు కాలేరు. ఉన్నతాధికారులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి పోవాలన్నా, ఆయాచితంగా అర్హతలకు మించి ప్రమోషన్లు రావాలన్నా బూతులు బాగా తిట్టాలి, కొట్టాలి అని సూత్రీకరించారు. తన సొంత పత్రిక విష పుత్రికలో అడ్డగోలుగా రాస్తున్న నీచపు రాతలు, అసత్యాలు, అర్ధసత్యాలను వండి వారిస్తున్నా జగన్ రెడ్డి తృప్తిపడుతున్నట్లు లేదు. అందుకే కొత్తకొత్త ప్రయోగాలు చేస్తున్నారు. తానేదో మంచి చేస్తున్నట్లు, దానిని వక్రీకరించి ఈనాడు, ఆంధ్రజ్యోతి విషపు రాతలు రాస్తున్నాయని, కొన్ని టీవీ ఛానళ్లు మంచిని చెడుగా చూపిస్తున్నాయని దుష్టచతుష్టయంతో పోలుస్తూ ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో వాపోయారు. తనకు తాను అర్జునుడిగా పోల్చు కుంటూ ఈ విషపు వ్యవస్థతో యుద్ధం చేస్తున్నానని నిర్వేదంతో, నిరాశ, నిస్పృహలతో మాట్లాడుతున్నారు. జగన్ రెడ్డి విషపు కౌగిలిలో ప్రజాస్వామ్యం బందీయై రాష్ట్ర ప్రజానీకం కన్నీరు పెట్టుకుంటుందన్న వాస్తవాన్ని గుర్తించలేకపోతున్నాడు.

వ్యవస్థలన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకుని జగన్ రెడ్డి పౌరుల ప్రాథమిక హక్కులను హరించివేస్తున్నారు. సకల శాఖ మంత్రి సజ్జల ఆజ్ఞలను శిరసా వహిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న అనేకమంది ఉన్నతాధికారులు ప్రతిరోజూ కోర్టు బోనుల్లో ముద్దాయిలుగా నిలబడి చీవాట్లు తింటుతున్నారు. టికెట్లు ఇచ్చే సమయంలో బూతులు తిట్టడంలో వారి సామర్థ్యానికి పరీక్షలు పెడుతున్నారు. అందులో ఉత్తీర్ణులైన వారికి టికెట్లు ఇస్తున్నారు. వారికి ఎలా తిట్టాలో, ఎలా కొట్టాలో ఆయన ఆస్థానంలో ఉన్న బూతు పురాణంలో పీహెచ్ డీ చేసిన నిష్ణాతులైన కొడాలి నాని, జోగి రమేష్, విజయసాయిరెడ్డి లాంటి వారితో శిక్షణ ఇప్పిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కరుడుగట్టిన ఫ్యాక్షనిజానికి, నియంతృత్వ భావజాలాన్ని పుణికి పుచ్చుకున్న జగన్ రెడ్డికి మాత్రమే ఇలాంటి తుచ్ఛమైన ఆలోచనలు వస్తుంటాయి.

జగన్ రెడ్డి నిజాలు మాట్లాడటం ఎప్పుడో మర్చిపోయారు. చెప్పేదొకటి, చేసేదొకటి. ఇన్ని అబద్ధాలు మాట్లాడిన వ్యక్తి, ఇన్నిసార్లు మాటతప్పి మడమతిప్పిన వారు భారతదేశ రాజకీయ చరిత్రలో మరొకరు కనిపించరు. పత్రికలు, ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు ప్రభుత్వ తప్పిదాలపై నిర్మాణాత్మకమైన విమర్శలు, సూచనలు చేస్తే.. వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ తప్పులను సవరించుకోకపోగా.. వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొంతమంది మంత్రులు, ఉన్నతాధికారులు తమ స్థాయిని మరచి, తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి ముఖ్యమంత్రి భజన చేయడం వల్ల ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి.

ప్రతిపక్షాలపై బాగా విమర్శలు చేయాలని, ఎదురుదాడి చేయాలని గతంలో ఏ ముఖ్యమంత్రి బాహాటంగా ఇలాంటి సూచనలు చేయలేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డే రెచ్చగొడుతూ దాడులకు ప్రోత్సహించడంతో మంత్రులు, ఉన్నతాధికారులు ఉచ్ఛనీచాలు మరచి బరితెగించి మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడానికి, ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ఆయా మంత్రులు, ఉన్నతాధికారులు పనిచేయాల్సింది పోయి బూతులు, తిట్లు ప్రాక్టీసు చేస్తున్నారు. అంగన్ వాడీలు, మున్సిపల్, పారిశుధ్య కార్మికులు, ఆశావర్కర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే వారి ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. జగన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే అక్రమ కేసులు పెడుతున్నారు.

అమరావతిలో రాజధాని నిర్మిస్తామంటే రైతులు ఉదారంగా తమ భూములు ఇచ్చారు. ఇప్పుడేమో వారిని హింసిస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, నిలదీసినా అక్రమ కేసులు పెట్టి, అరెస్ట్ లు చేసి నిర్బంధిస్తున్నారు. నిజాలు నిర్భయంగా మాట్లాడిన సొంత పార్టీ ఎంపీని సైతం అత్యంత పాశవికంగా చావగొట్టారు. కరోనా సమయంల మాస్క్ లు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై నగ్నంగా నిలబెట్టి బేడీలు వేశారు. అతని చావుకు కారణమయ్యారు. రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛను, పౌరుల స్వేచ్ఛను హరించివేస్తున్నారు.

తాము చేసే అరాచకాలకు వంత పాడే పోలీసు ఉన్నతాధికారులకు జగన్ రెడ్డి ప్రమోషన్లతో పాటు కీలకస్థానాల్లో పోస్టింగ్ లు ఇచ్చారు. ఎస్ బాస్ అనే పలువురు ఐపీఎస్ లను ఎంపిక చేసి... వారిని ఎన్నికల్లో తమకు అనుకూలంగా వినియోగించుకోవాలని చూస్తున్నారు. ప్రతిపక్షాలను అణచివేయడం, ఎన్నికల్లో జగన్ రెడ్డి అక్రమాలకు సహకరించడమే వీరిపని. రిశాంత్ రెడ్డి, ప్రకాశంలో పరమేశ్వర రెడ్డి, ఇంటెలిజెన్స్‌లో ఆనంద్ రెడ్డి తో పాటు విపక్ష నేతలపై గురిపెట్టేలా రఘురామిరెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు తన నియోజకవర్గం కుప్పం వెళ్లకుండా అడ్డుపడిన ఉన్నతాధికారి రిశాంత్ రెడ్డిని ఎర్ర చందనం టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేసినట్లు చూపిస్తున్నా.. ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడమే అసలు లక్ష్యం. చిత్తూరు జిల్లాకు ఎస్పీగా వచ్చిన జాషువా కృష్ణా జిల్లాలో అధికార పార్టీ పట్ల వీరవిధేయత చాటుకున్నారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు ఉన్నా.. ఆయనను అక్కడే కొనసాగిస్తున్నారు. ఏకపక్షంగా పనిచేస్తూ, తాము చెప్పిన వారిని చితకబాదుతూ, సంస్కారహీనంగా బూతులు మాట్లాడే ఉన్నతాధికారులకు మంచి పోస్టులు దక్కాయి.

కేంద్ర సర్వీసు ల్లో ఉన్న కొల్లి రఘురామి రెడ్డిని కావాలనే నిఘా విభాగానికి తీసుకువచ్చారు. చంద్రబాబును అరెస్టు చేసిన ఈయనకు ఏకంగా డీజీ ర్యాంకు చీఫ్ పోస్టు ఇచ్చారు. మాజీ మంత్రి నారాయణకు చెందిన మెడికల్ కాలేజీతో పాటు ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేయించి భయభ్రాంతులకు గురిచేశారు. కర్నూలు డీఐజీగా నియమితులైన విజయారావు నెల్లూరు ఎస్పీగా ఉంటూ వైసీపీ నేతలకు సహకారం అందించారు. అదే రేంజ్ డీఐజీగా నియమితులైన విశాల్‌గున్నీ గుంటూరు జిల్లా ఎస్పీగా ఉన్నప్పుడు అమరావతి దళిత రైతులపై అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారు. ఎస్పీ అన్బురాజన్ వివేకా హత్యకేసులో నిందితుడిని విచారించేందుకు సీబీఐ అధికారులు తీసుకెళుతుంటే, వారిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. దీంతో అనంతపురం ఎస్పీగా మరోసారి నియమించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి రుణం తీర్చుకోవడానికి పోలీసు బాసులందరూ సిద్ధంగా ఉన్నారు.



మన్నవ సుబ్బారావు

ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి.. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో ఓట్ల అక్రమాలకు పాల్పడిన పోలీసులపై ఈసీ చర్యలు తీసుకుంది. ఇప్పటికే ఐఏఎస్ అధికారి గిరీషా, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోగా.. ఇప్పుడు ఇద్దరు సీఐలు, ఓ ఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. గత, ప్రస్తుత అలిపిరి సీఐలను వీఆర్‌కు బదిలీ చేశారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన చంద్రమౌళీశ్వర్ రెడ్డిపైనా ఈసీ వేటు వేసింది. జగన్ రెడ్డి పైశాచిక ఆనందం, ఆయన మెప్పు కోసం నీచంగా దిగజారి అడ్డగోలు పనులన్నీ చేస్తూ పలువురు అధికారులు అడ్డంగా దొరికిపోతున్నారు. తిట్టిన పార్టీ నేతలకు ఏ విధంగా ఉన్నతపదవులు ఇస్తున్నారో అధికారులకు కూడా మేలు చేస్తున్నారు. బూతులు మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులను, అరాచకాలకు పాల్పడుతున్న పోలీసు ఉన్నతాధికారులను ప్రజలు గమనిస్తున్నారు. వారికి ఏవిధంగా శిక్ష పడిందో నేతలకు కూడా అదే గతి పడుతుంది. నిబంధనలు అతిక్రమించి జగన్ రెడ్డికి మేలు చేసేవారికి గుణపాఠం తప్పదు.

# జాబ్ క్యాలెండర్ ఏదీ జగన్మోహన్‌రెడ్డీ...

- మెగా డీఎస్సీ ప్రకటించమంటే అరెస్టులా...
- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుదని గత ఎన్నికల ముందు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించకుండా యువతను మోసం చేశారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు.

అశోక్ నగర్ లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో సోమవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని ముగ్గురుకి చిరువ్యాపారాలు నిర్వహించుకునేందుకు 25 వేల రూపాయాలు విలువ చేసే మూడు సైకిళ్ళను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలు భర్తీ చేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్క జాబ్క్యాలెండర్ కూడా ప్రకటించ లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అరకొరగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించాలని, అభ్యర్థుల వయస్సును పెంచాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు కోరుతుంటే వారిని బలవంతంగా అరెస్టు చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతున్నారని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని మోసాలేనని, చెప్పేదొకటి చేసేది మరోకటి అని అన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి టీడీపీని గెలుపించుకోవాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబునాయుడు వల్లనే సాధ్యమన్నారు.

కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో అనేక మంది సహాయ కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అరకొరగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, అందువల్లనే నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో నియోజకవర్గ ప్రజలకు సహాయం చేస్తూ అండగా నిలబడ్డారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నుంచి సహాయం పొందని కుటుంబం అంటూ లేదని అన్నారు. ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ గెలిచిన రోజు నుంచి లక్షలాది రూపాయాలను ప్రజలకు సహాయ కార్యక్రమాల ద్వారా ఖర్చుచేస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రజలకు ఏదైనా సహాయం కావాలంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహన్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని, 50 వేల ఓట్ల మెజార్టీతో గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా గెలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమములో మాదాల చినతల్లి, పేరేపి ఈశ్వర్, కిలారి శ్రావణ్, చలసాని రమణ, పఠాన్ హయత్ ఖాన్, మొకర అప్పలనాయుడు, గద్దె రమేశ్, బావరాజు నాని తదితరులు పాల్గొన్నారు.



# దోచుకోని.. దాచుకోవడమే వైసీపీ సిద్ధాంతం

- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బుచ్చిరాం ప్రసాద్ మండిపాటు
- స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



విశాఖ (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం అనే సిద్ధాంతంతో పని చేస్తుందని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ మండిపడ్డారు. అబద్ధం, ముఖ్యమంత్రి కవల పిల్లలని మండిపడ్డారు. బుధవారం గ్రేటర్ విశాఖలోని 93వ ప్రహ్లాదపురంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అగ్నికుల క్షత్రియలకు ఒక భవనం కావాలని, ఉపాధి కోసం చేతి వృత్తులను ప్రోత్సహించాలని నైపుణ్య శిక్షణ ఇప్పించాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం వస్తుందని అధికారులకు వచ్చిన వెంటనే స్థానిక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్‌తో కలిసి పరిష్కరించడానికి కృషి చేస్తామని బుచ్చిరాం ప్రసాద్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు గెలుస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పందగా ఉందన్నారు. సుమారు 4 లక్షల మందికి వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో భూ అక్రమణలు, అవినీతి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తగిన బుద్ధి చెప్పాలని టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంగవరపోలు, అగ్నికుల క్షత్రియ, పెందుర్తి నియోజకవర్గ సభ్యులు కన్నె మాధవరావు గాంధీ, వెంకట్, భాను, మహేష్, బుజ్జి, దాసరి శ్రీను, పల్లా రవి, బలిరెడ్డి శ్రీను, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుతో ప్రత్యేక భేటీ**

టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ బుధవారం విజయనగరంలో కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, విజయనగరం టీడీపీ ఇన్ ఛార్జ్ అతిథి గజపతి రాజుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. జిల్లాలో పార్టీ స్థితి, జిల్లలో చేపడుతున్న బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కార్యక్మరాలు, రాబోయే ఎన్నికల్లో గెలుపుపై ఉన్న అవకాశాల గురించి ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరిపాలన దుర్మార్గానికి పరాకాష్ట



- జిల్లాలో మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి
- మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): జగన్ రెడ్డి పరిపాలన దుర్మార్గానికి పరాకాష్టగా మారిందని, అక్రమాలు, ఆరాచాకాలకు పాల్పడటం తప్ప అభివృద్ధి చేయడం చేతకానీ దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ అని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. రాజకీయ జీవితంలో ప్రజలకు సేవ చేయలే తప్ప ప్రజలపై దౌర్జన్యం కాదనే విషయం వైసీపీ నాయకులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. బుధవారం తోటపల్లి గూడూరు మండలంలోని పొట్లపూడిలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసీపీకి చెందిన పలువురు ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేపడుతున్న అరాచకాల్ని సహించలేక నేడు వైసీపీ కార్యకర్తలు, నాయకులు టీడీపీలో చేరుతున్నారని సోమిరెడ్డి అన్నారు. అధికారం అనుభవిస్తూ వైసీపీ నేతలు ప్యాలెసుల్లో ఉంటే... ఓట్లేసిన నిరుపేదలు మాత్రం చెట్ల కింత బతుకుతున్నారని అన్నారు. అన్నారు. టీడీపీ హయాంలో పేదల కోసం కట్టించిన ఇళ్ల బిల్లులను సైతం వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.

జిల్లాలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరాచకాలకు ఎస్సీ,ఎస్టీ, బీసీలు బలవుతున్నారని దోచుకోవడం- దాచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చాక మాటమార్చుతూ మడమ తిప్పారని అన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజాక్షేత్రంలో అవినీతిపరులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, ఇసుకపాలెం సర్పంచి బంగిలాల చైతన్యకుమార్, పాముల హర్షవర్ధన్, శివయ్య నాయుడు, వెంకయ్య, సొరకత్తి శ్రీనివాసులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులుగా వాలంటీర్లు

- సేవ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అరాచకాలు, అకృత్యాలు
- పథకాల ముసుగులో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన
- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్న వారికి సేవ పురస్కారాలా?
- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు అరాచక శక్తులుగా మారారు. ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామనే ముసుగులో గ్రామాల్లో, పట్టణాల్లో కొందరు వాలంటీర్లు మారీచుల అవతారంఎత్తి సాగిస్తున్న అసాంఘిక కార్యకలపాలకు అంతేలేకుండా పోయింది. మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలకు పాల్పడటం, ఇసుక అక్రమ రవాణా, వృద్ధుల పింఛన్ల సొమ్ము కాజేయడం, అక్రమ మద్యం తరలించడం, కాళీగా వున్న స్థలాలు ఆక్రమించడం, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం, మహిళల మెడలో గొలుసు దొంగతనాలు, హత్యలకు పాల్పడటం ఇలా లెక్కకుమించి అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి దుర్మార్గులకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అంటూ ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయాల ప్రజాధనం ఖర్చు చేసి పురస్కారాలు ఇవ్వడం సిగ్గుచేటు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాల్సిన వాలంటీర్లు.. వైసీపీ నాయకుల సేవలో తరిస్తున్నారని, ప్రభుత్వం నుంచి వేతనం తీసుకుంటూ.. అధికార పార్టీకి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు పథకాల చేరవేత కంటే వైసీపీ కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మోహనకృష్ణ మండిపడ్డారు.



"రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లకు వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం.. ఏటా 1,566 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. గడిచిన నాలుగు న్నరేళ్లలో 6వేల 264 కోట్ల రూపాయలు చెల్లించింది. ఏటా పురస్కారాలు, సత్కారాల ఖర్చులు, సెల్ ఫోన్ బిల్లులు, సాక్షి పత్రిక కొనుగోళ్ల కింద చెల్లించే రూ.825 కోట్లు కూడా కలిపితే వీరిపై వెచ్చిస్తున్న మొత్తం 7,089 కోట్ల రూపా యలు. ఇక వాలంటీర్లకు శిక్షణ పేరుతో ముఖ్యమంత్రి జగన్ తన సొంత పార్టీ రాజకీయ వ్యవహారాలు నడిపించేందుకు ఏర్పాటు చేసిన ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీకి నాలుగేళ్లలో కట్టబెట్టిన సొమ్ము 270 కోట్ల రూపాయలు. ఇది కూడా కలిపితే అయ్యే మొత్తం 7వేల 359 కోట్ల రూపాయలు. ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తూ వాలంటీర్లతో జగన్ ప్రజలకు అందిస్తున్న సేవ.. పింఛన్లు ఇవ్వడం, ఇతర పథకాల అమలుకు సహాయకారులుగా వినియోగించడమే. ఇది పైకి కన్పించే వాస్తవం. కానీ సేవ ముసుగులో ఎన్నికల్లో వైసీపీకి ఓటు వెయ్యకపోతే పథకాలు, పింఛన్లు రద్దు చేస్తామని వాలంటీర్ల ద్వారా ఓటర్లను బెదిరిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకొచ్చే భాధ్యతను, ముఖ్యమంత్రి బహిరంగ సభలకు జనాన్ని తరలించడానికి కూడా వాలంటీర్లను ఉపయోగించుకొంటున్నారు. రానున్న ఎన్నికల్లో వీరి ద్వారా పెద్దఎత్తున నగదు పంపిణీ చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్‌రెడ్డి చూస్తున్నారు. దీనిపై ఎన్నికల సంఘం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి." అని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# ఎండిపోతున్న పంటలకు నీరు ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ

పిఠాపురం (చైతన్యరథం): నీరు లేక ఎండిపోతున్న పంటలకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అధికారులు ఇటీవల జరిగిన ఇరిగేషన్ మీటింగ్ లో రెండో పంటకు నీరు అందిస్తామని ప్రకటించారని, కానీ ఇంత వరకు కాలువల ద్వారా నీరు విడుదల కాలేదని అన్నారు. అధికారుల మాటలు నమ్మి రైతులు రెండో పంట వేశారని, ఈ సమయంలో నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పిఠాపురం మండలంలోని పి.దొంతమూరు, వెల్దుర్తి, పి.తిమ్మాపురం, పి.రాయవరం కుమారపురం, ప్రత్తిపాడు, భోగాపురం, రాపర్తి, కందరాడ, నర్సింగపురం గ్రామాలతో పాటు, గొల్లప్రోలు మండలంలోని ఎ.కె.మల్లవరం, ఏ.పీ.మల్లవరం, గొల్లప్రోలు టౌన్, కొత్తపల్లి మండలంలో కొన్ని గ్రామాలలో సుమారు 8వేల ఎకరాలు నీరు లేక పంటలు ఎండిపోతున్నారని అన్నారు. గద్దనాపల్లి నుండి సింహాద్రిరాజా కాలువ వరకూ తూడు పెరిగి పోవడంతో నీటి సరఫరా లేకుండా పోయిందని, అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. రోజుకు 1500 క్యూసెక్కులు చొప్పున ఆయా గ్రామాలకు నీరు విడుదల చేయాలని, లేని పక్షంలో రైతుకు రూ.30 వేలు పరిహారంగా అందించాలని వర్మ డిమాండ్ చేశారు.





## గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో రచ్చబండ

బుధవారం ఉంగుటూరు మండలం గోపీనాధపట్నం గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మన ఇంటికి మన గన్ని కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల మరియు గ్రామ ముఖ్య నాయకులు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమిని గెలిపించండి

- నియోజకవర్గ ప్రజల్ని కోరిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): టీడీపీ, జనసేన కూటమిని గెలిపించాలని, అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని మాజీమంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. బుధవారం శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలోని నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేశారు. అనంతరం భూమా అఖిలప్రియ మాట్లాడుతూ... ఇంటింటికి వెళ్లి బాండ్లను అందించామని, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు రూ.18 వేలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, చదువుకునే విద్యార్థులకు రూ 15వేలు చొప్పున అందిస్తామన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని, మరోసారి ఓట్లకోసం వస్తున్న వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని, వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికొదిలేసిందని భూమా అఖిలప్రియ మండిపడ్డారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు నోటీసులపై కాలవ ఆగ్రహం



రాయదుర్గం (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో నిబంధనలు పాటించకుండా, వెలుగు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. గుమ్మగట్టలో జరిగే ఆసరా కార్యక్రమంలో తనను పాల్గొనరాదంటూ, పోలీసులు నోటీసు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసరా కార్యక్రమంలో మహిళా సంఘాలకు మెట్టు గోవిందరెడ్డి చెక్కులు ఎలా పంపిణీ చేస్తాడని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి ప్రోటోకాల్ లేని మెట్టు గోవిందరెడ్డిని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా ఆహ్వానిస్తారని కాలవ నిలదీశారు. ఇటీవలే ప్రభుత్వం అతన్ని ఏ.పి.ఐ.ఐ.సి చైర్మన్ పదవి నుండి తొలగించిందని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మెట్టు గోవిందరేడ్డి ప్రభుత్వ కార్యక్రమాల్లో అతిథిగా ఎలా పాల్గొంటున్నాడో సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యక్రమాలను వైసీపీ సభలుగా మార్చారని మండిపడ్డారు. అధికార పార్టీకి రాజకీయ ప్రయోజనాలు కలిగించే విధంగా అధికారులు వ్యవహరిస్తురన్నారు. 2004-09 మధ్యకాలంలో మెట్టు ఎమ్మెల్యేగా ఉంటే, తాను 2014-19 ఎమ్మెల్యేగా ఉన్నానని తనని ఎందుకు ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం లేదని వెలుగు అధికారులను వివరణ కోరానని స్పష్టం చేశారు. ఆహ్వానం అందించిక పోగా తనకు పోలీసులు నోటీసులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలకు ఒక గౌరవం, ప్రతిపక్షంలో ఉన్న వారిని మరోలా చూడడం సబబు కాదన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన తీరును నిశితంగా గమనించి, సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## ఆకేపోగు ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సదస్సు

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్**



కొడుమూరు (చైతన్యరథం) : నియోజక వర్గంలోని గూడూరు పట్టణంలో కొడుమూరు టీడీపీ ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ముస్లింలపై దాడులు, ముస్లింల పథకాలు , ముస్లింలకు టీడీపీ పార్టీ గెలిచాక చెయ్యబోయే అభివృద్ధి గురించి మాట్లాడారు. అనంతరం ఇంఛార్జి మాట్లాడుతూ.. ముస్లింలు అరాచక పాలన గద్దె దించాలని రేపు టీడీపీ గెలిచాక కొడుమూరు నియోజక వర్గంలో షాదీఖానా, ఖబరస్తన్ అవసరమైన సమస్యలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ముస్లిం సోదరులను, అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు సలీం, మైనారిటీ ప్రధాన కార్యదర్శి మనన్ బాషా, పట్టణ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు,మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి,అదికార ప్రతినిధి దండు సుందర్ రాజు,శక్షావలి, శాధిక్ అలీ బెగ్, సోఫి బెగ్, మదర్ బాషా, కర్నూల్ మండల అధ్యక్షుడు శివ శంకర్ నాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, చేనేత గ్రామ అధ్యక్షుడు గోవింద్, రఫూఫ్,సులేమాన్, మహిళా నాయకురాలు ముంతాజ్ బేగం, నాగేష్, ఇంతియాజ్, దూద్ వలి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సయ్యద్ బాషా, చిలబండ ఖాదర్ బాషా, బాలాజీ నగర్ అషు,అరిఫ్ తదితర టీడీపీ మైనారిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ వీడి సైకిల్ ఎక్కిన 50 కుటుంబాలు



**- ఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన పులివర్తి నాని**

చంద్రగిరి (చైతన్యరథం): పాకాల మండలం, మద్దినాయినిపల్లి పంచాయితీకి చెందిన 50 వైసీపీ కుటుంబాలు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పులివర్తి నాని గెలుపు కృషి చేస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారు భరోసా ఇచ్చారు.

## పూలగుట్టపల్లిలో కొనసాగుతున్న వలసలు



**- వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరిన 3 దళిత కుటుంబాలు**

గుంతకల్లు (చైతన్యరథం): మండలం పూలగుట్టపల్లి గ్రామనికి చెందిన టీడీపీ నాయకులు పాల మల్లికార్జున,వన్నూరప్ప ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ సమక్షంలో తన క్యాంప్ కార్యాలయం నందు హరిజన అంజనేయులు, హరిజన హనుమేష్, హరిజన అనిల్ కుమార్ వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని దళితులపై దాడులు మరియు గ్రామంలోని వైసిపి నాయకులు ప్రవర్తన నచ్చక పార్టీ మారుతున్నామని తెలియజేసారు.గత కొద్దిరోజులు నుండి పూలగుట్టపల్లి గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీ లోకి వలసలు కొనసాగుతున్నాయని దాదాపు గ్రామంలో వైసీపీ ఖాళీ అయిందని, మరో కొంతమంది పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామ టీడీపీ నాయకులు పేర్కొన్నారు... ఈ కార్యక్రమం లో జింకల జగన్నాథ, చంద్రయ్య, మహాదేవ్, దశరథ రామ్, చికెన్ జగన్, మల్లేష్, తలారి మస్తానప్ప, హనుమంతు, రాయల్ వెంకటేష్ గుంతకల్లు పట్టణం, మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి**



రాయచోటి, రాజంపేట (చైతన్యరథం): తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు విగ్రహా ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలం యర్రగుడి గ్రామములోని బి ఎ నాగిరెడ్డి పల్లె నందు రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహా అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహా అవిష్కరణ చేశారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహా అవిష్కరణ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. రానున్న ఎన్నికలలో ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త పనిచేసి రాయచోటిలో టీడీపీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికలలో రాజంపేట పార్లమెంట్ తో సహా అన్ని అసెంబ్లీ స్థానాలు గెలిచి మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇస్తామని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామ్ ప్రసాద్ రెడ్డి, బీసీ నాయుకుడు శివ ప్రసాద్ నాయుడు (గుట్ట బాబు), మాజీ ఎంపీపీ నాగులు, లక్కిరెడ్డిపల్లె మండల టీడీపీ అధ్యక్షులు జయరామ్,టీడీపీ నాయుకులు తోపి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి ,నాగార్జున రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి,వలి,చాన్ బాషా,రజాక్ ,శివరెడ్డి పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరులో వైసీపీ నుండి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు.!

**- సాదరంగా ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి**



పీలేరు (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా కలికిరి రోజురోజుకు పీలేరు నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి.కలికిరి మండలంలోని చీకటి పల్లి పంచాయతీ రంగనాథపురంలో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోవైసీపీ నుండి టీడీపీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి ఒక్క చాన్స్ అంటూ,అన్ని రంగాల ప్రజలకు మోసం చేయడమే పనిపెట్టుకు న్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి, వ్యవస్థలను అథోగతిపాలు పట్టించి, అధికారులకు పావులుగా వాడుకొని వాళ్ళ జీవితాలు సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పార్టీని నమ్ముకొని వచ్చిన వారందరికి సమస్యలు పరిష్కరించడంతోపాటు,సముచిత స్థానంకల్పిస్తానని భరోసాఇచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి నవశకానికి నాంది పలక నుందన్నారు.ఈ కార్యక్రమం స్వరూప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ : మన్నే సుబ్బారెడ్డి

డోన్ (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసే బాధ్యత తెలుగుదేశంపార్టీ తీసుకుంటుందని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం (డోర్ టు డోర్) డోన్ మండలం, గోసానిపల్లె, కోట్లవారిపల్లె గ్రామాలలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డోన్ నియోజకవర్గ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... జగన్ రెడ్డి ముద్దులు పెట్టి మీ బిడ్డకు ఒక్క ఛాన్స్ ఇమ్మన్నాడు. ఆ ఛాన్స్ ఇచ్చి ముద్దు చేసినందుకు ఇల్లు పీకి పందిరేసా దన్నారు. రాష్ట్రం పాలిట క్యాన్సర్ గడ్డలా తయారయ్యాడు. మళ్ళీ మీ బిడ్డ మీ గడ్డ అంటున్నాడు. ఈసారి కూడా నమ్మి చంకనెత్తుకుంటే ఏం చేస్తాడో ఊహించాలని అన్నారు. ప్రతి ఏడాదీ జాబ్ క్యాలెండర్ అని చెప్పి... దిగిపోడానికి మూడు నెలల ముందు



డీఎస్సీ అంటూ నాటకాలు ఆడుతున్న జగన్ విషయంలో మోసం తప్ప చిత్తశుద్ధి ఎక్కడిది? అది కూడా మెగా డీఎస్సీ అంటూ దగా డీఎస్సీ ప్రకటించాడు. ఏటా జాబ్ క్యాలెండర్ విడు దల చేసే బాధ్యతను టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు తీసుకోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు.

# హైదరాబాద్ రాజధాని అంటూ వైసీపీ కొత్త కుట్రలు : ప్రత్తిపాటి

- రైతుల త్యాగాల్ని హేళన చేస్తున్న వైసీపీ
- భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం నిర్వహించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట (చైతన్యరథం):** సకల హంగులతో ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని అమరావతిని పొట్టన పెట్టుకున్న వైకాపా ప్రభుత్వం ఇప్పుడు కొత్తకుట్రలకు తెరలేపినట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్ర భవిష్యత్ కోసం 33వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతుల త్యాగాల్ని పునాదుల్లో పాతిపెట్టిన జగన్ ప్రభుత్వం హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించాలంటూ కొత్తపల్లవి అందుకోవటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. తన బుర్రలోంచి వచ్చే ఆలోచనలతో అద్భుతనగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న జగన్ అయిదేళ్లలో ఏం చేశారో, 3 రాజధానుల పేరిట ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో ప్రజలందరి కళ్ల ముందే ఉంది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పిచ్చోడి చేతిలో రాయి వాడుకుని రాష్ట్రాన్ని అన్నివిధాలా నాశనం చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను రాజధానిగా మరో రెండేళ్లు కొసాగించాలంటూ ఉద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలనే కుయుక్తులకు పదును పెట్టినట్లు కనిపిస్తోందని మండిపడ్డారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట మార్కెట్ ప్రాంతంలో బుధవారం ఆయన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో తిరిగి రానున్న తెదేపా-జనసేన ప్రభుత్వంలో అమలు చేయనున్న పథకాలను వివరించారు. కూరగాయలు అమ్మే చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి అప్యాయంగా ముచ్చటించారు. పూలు, పండ్ల విక్రయదారులతో మాట్లాడి ఆదాయం ఎలా వస్తోందని అడిగారు. దుకాణాల్లో తిరుగుతూ.. వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. వ్యాపారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మరింత ప్రయోజనం కలిగేలా తెదేపా, జనసేన ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. వ్యాపారులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం నిర్వహించిన వ్యాపార వర్గాలతో సమావేశంలో మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌కు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రమౌళి పేరును తొలగించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే చంద్రమౌళి పేరును పునరుద్ధరించి శాశ్వతంగా ఉండేలా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అబద్ధాలు, మోసాలు, కుట్రలే బాటగా సాగుతున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఏ ఒక్కరూ ఇప్పుడు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి

- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : వరుపుల సత్యప్రభరాజా

ప్రత్తిపాడు (చైతన్యరథం): టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజల్లో సానుకూలత వచ్చిందని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, తమ భవిష్యత్తు బాగుంటుందని నమ్మే నేడు అనేక మంది వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వరుపుల సత్యప్రభరాజా వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గంలోని పంచదారల చిన్న ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యప్రభ రాజా మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని, వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి పల్లెనూ ప్రగతిబాటలో నడిపిస్తా



- సమస్యలకు కేంద్రాలుగా గ్రామాలను మార్చిన జగన్ రెడ్డి
- పోరాడైనా మన పల్లెను మనం బాగు చేసుకునేందుకు తోడుంటా
- గ్రామాల సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని 'పల్లెబాట'లో వర్ల కుమార్ రాజా హామీ

**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, దేశం పురోభివృద్ధి సాధించాలన్నా గ్రామాల అభివృద్ధి అత్యంత ప్రధానం. కానీ, జగన్ రెడ్డి పాలనలో గ్రామాలన్నీ అత్యంత దుర్భరంగా తయారయ్యాయని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. పెదపారుపూడి మండలం మహేశ్వరపురం 10వ రోజు 'పల్లె బాట' కార్యక్రమం నిర్వహించారు. ఒకప్పుడు పచ్చగా ఉండే గ్రామాలను జగన్ రెడ్డి, ఆయన మాఫియా సభ్యుడు కైలే అనిల్ కుమార్ అరాచకాలకు కేంద్రంగా మార్చాడు. అభివృద్ధిని గాలికొదిలి దోచుకోవడమే లక్ష్యంగా నడుస్తున్నాడు. నియోజకవర్గంలో కనిపించిన ప్రతి ఖాళీ స్థలంలో బోర్డు పాతాడు. వందలాది ఎకరాలకు నీరందించే ఊర చెరువుని ఊదేశాడు. మట్టిని కూడా వదలకుండా బొక్కేశాడు. టీడీపీ హయాంలో ఇంకుడు గుంతలు, పారం ఫాండ్స్ తవ్వి వ్యవసాయానికి తోడుగా నిలిచాం.

నేడు ఆ పనుల్ని కూడా తన కమిషన్లతో నాశనం చేశాడు. జగన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుందాం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి రోల్ మోడల్‌గా మార్చి చూపిస్తానన్నారు. మరో 60 రోజుల్లో అధికారంలోకి రాబోతున్నాం. వచ్చాక అభివృద్ధి అంటే ఏంటో ఈ దోపిడీదారులకు చూపిస్తానని వర్ల కుమార్ రాజా సవాల్ చేశారు. జగన్ రెడ్డి పాలనంతా దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదంటూ ఈదులమద్దాలి గ్రామానికి చెందిన ప్రజలు ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలాడు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు పెట్టి ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. ఇలాంటి దగాకోరు రాష్ట్రానికి, నియోజకవర్గానికి అవసరం లేదంటూ దాదాపు 50 కుటుంబాలు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని, కుమార్ రాజాకు తోడుగా ఉంటామని నినదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు,మండల అధ్యక్ష కార్యదర్శులు,జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి



- నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్
- మరో 2సం..లు హైదరాబాద్ రాజధాని అంటూ కొత్త నాటకం
- 57 నెలలుగా ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**తిరువూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత పురాతన అమరావతి ప్రాంతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అయితే బాగుంటుందని, ప్రజాభిప్రాయ ఆమోదంతో అసెంబ్లీలో తీర్మానించి, పార్లమెంట్లో గెజిట్ ఫైల్ నోటీఫై చేసి, ముందుకు వెళుంటే ఒక్క అవకాశమని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అమరావతిని పూర్తిగా నిర్వీర్యం చేశాడని నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్ మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఇన్చార్జి శావల దేవదత్ పత్రికా సమావేశం నిర్వహించారు. పత్రికా సమావేశంలో దేవదత్ మాట్లాడుతూ.. గత 57 నెలలుగా, మూడు రాజధానులు అని మాయమాటలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసి, ఇప్పుడు మరొక కొత్త మోసపు ఆలోచనతో, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను మరొక రెండు సంవత్సరాలు కొనసాగించాలని మాయ మాటలు చెప్పటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేయటమేనని ఆయన విమర్శించారు.

విభజన ఆంధ్రప్రదేశ్‌కు 'అమరావతి' రాజధాని అయితే బాగుంటుందని ఆశించి, 42 గ్రామాల్లో ఉన్న, 29 వేల రైతు కుటుంబాలు, ముఖ్యంగా దళిత రైతులు, ముందుకు వచ్చి 30 వేల ఎకరాలు అమరావతి రాజధాని కోసం త్యాగం చేస్తే, అప్పటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుణ్యక్షేత్రాల నుంచి మట్టి నీరు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని కాంగ్రెస్తో శంకుస్థాపన చేస్తే జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనతో దానిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి రాజధాని కోసం 5 వేల కోట్ల నిధితో కేంద్ర ప్రభుత్వం, 500 కోట్లు విజయవాడ డ్రైనేజీ వ్యవస్థ కోసం, అలానే 500 కోట్లు గుంటూరు డ్రైనేజీ కోసం, మరొక 500 కోట్లు మొత్తంగా 1500 కోట్లు నిధుల విడుదల చేస్తే, ఆ నిధులను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సక్రమంగా వినియోగించి రాజధానిని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న తరుణంలో వైసీపీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టకుండా నిధులు సమకూర్చుకునే సత్తా లేక, కేంద్ర ప్రభుత్వంను అడగలేక, రాజధానిని పూర్తిగా తుంగలో తొక్కి, ఈరోజు ఇంకొక్క రెండు సంవత్సరాలు హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించమని అడగటం వారి చేతగానితనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఏం లాభం చేకూరుతుంది?. మీ ఆస్తులు, జగన్మోహన్ రెడ్డి ఆస్తుల కాపాడుకోవటానికా? లేకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాబోయే ఎన్నికలలో మిమ్మల్ని తరిమి కొడతారన్న ఓటమి భయంతో అక్కడ తలదాచుకోవడానికా? అని ప్రతికా ముఖంగా ఆయన ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ , పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు) , నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పంది శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి రేగళ్ల బాలకోటి రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి మర్సకట్ల కుమార్ , నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కిషన్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి శరత్ , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కామాల రామారావు, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి కిరణ్ , 15 వార్డు అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రా.. కదలిరా భూమి పూజా మహోత్సవం

- పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులు
- రాష్ట్ర స్థితిగతులను మార్చనున్న పర్చూరు నియోజకవర్గం
- భూమి పూజ చేసిన పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి, మాజీమంత్రి కొల్లు రవీంద్ర



పర్చూరు (చైతన్యరథం): నియోజకవర్గ ఇంకొల్లులో రా కదలిరా బహిరంగ సభ వేదిక వద్ద భూమి పూజ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభ బాపట్ల జిల్లా పర్చూరు నియోజికవర్గం, ఇంకొల్లులో ఈనెల 17 న జరగనుంది. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు, ఏలూరి సాంబశివరావు మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర లు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం చేశారు. సభ విజయవంతం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంగణాన్ని 'తారకరామా విజయభేరి సభాస్థలి'గా నామకరణం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు 25 పార్లమెంటు నియోజకవర్గాలలో తలపెట్టిన రాకదిలి రా సభలలో భాగంగా చివరి సభ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. అరాచక వైసిపి ప్రభుత్వం పతనానికి పర్చూరులో నాంది పలికేందుకు పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గడిచిన 4, సంవత్సరాల 9నెలలో వైసిపి అరాచక ప్రభుత్వం కు చరమ గీతం పాడటం కోసం ఈ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలు, జిల్లాలోనే మిగతా అన్ని ప్రాంతాల నుండి సుమారు లక్ష మందితో రా కదిలిరా సభ జరుగుతుందని, దానికి తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామన్నారు . ప్రజలు పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ వైసిపి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తుందన్నారు. మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి తట్టా బుట్ట సర్దుకుని ఇంటికి వెళ్ళటమే మిగిలిందని, తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయ దంకా మోగిస్తుందన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లా ప్రజలు ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు, ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు, బి ఎస్ విజయకుమార్, బాపట్ల తెలుగుదేశం ఇన్చార్జి, వేగేసిన నరేంద్ర వర్మ, ఎంఎం అమర్నాథ్,పిల్లి మాణిక్యాలరావు, సజ్జ హేమలత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, రంగయ్య, శంషుద్దీన్, శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, ఆసోది సుబ్బారెడ్డి, కాసిం,ఆజాద్, సాంబయ్య సురేష్, వెంకట్రావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీకి దోచుకోవటం తప్ప, అభివృద్ధి పట్టదు

- ప్రభుత్వంపై మండిపడ్డ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ నేతలు ఈ రాష్ట్రం మీదపడి దోచుకొని తిన్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర మండిపడ్డారు. బుధవారం గుంటూరు 29వ డివిజన్ ఏటి అగ్రహారంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని నేతృత్వంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, రూ. 20వేలు, నిరుద్యోగులకు యువగళం నిధి ద్వారా నెలకు రూ.3వేలు, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని, టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ సుభాని, మాజీ కార్పొరేటర్ సైదా, రాంప్రసాద్, అమృతరావు, పిన్నబోయిన శివ,అమృత్ రావు, రఫీ,వినయ్ బాబు,మారుతి శ్రీనివాసరావు, రాం బాబు, జనసేన డివిజన్ అధ్యక్షుడు నరసింహారావు, అడపా మాణిక్యాలరావు, వెంకటేస్వరావు తదితరులు పాల్గొన్నారు.



## మూసేసిన క్వారీలో పరిశీలనలా?



- స్మగ్లర్లకు అధికారులు అండగా నిలవడం సిగ్గుచేటని ధ్వజమెత్తిన గురుమూర్తి

విజయవాడ (చైతన్యరథం): ప్రజల కోసం పని చేయాల్సిన అధికారులు ఇసుక స్మగ్లర్లకు వత్తాసు పలికేలా పని చేయడం సిగ్గుచేటని తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. తోట్లవల్లూరులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తొట్లవల్లూరు పరిధిలో అక్రమ ఇసుక క్వారీలపై వరుసగా ఫిర్యాదులు రాగా ఎన్జీటీ సూచనలతో కలెక్టర్ పరిశీలనకు వచ్చారు. ఎక్కడ, ఎవరు తవ్వకాలు జరుపుతున్నారో తెలిసి కూడా గనుల శాఖ అధికారులు ఎప్పుడో మూసేసిన నార్తు వల్లూరు క్వారీని కలెక్టర్‌కి చూపించడం అత్యంత దుర్మార్గం. తోటవల్లూరు మండలం రొయ్యూరులో, కంకిపాడు మండలం చోడవరం లో రాత్రింబవళ్లు తవ్వకాలు జరుగుతున్నాయని చిన్న పిల్లాడినడిగినా సమాధానం చెబుతారు. వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తూ పర్యావరణానికి ముప్పు కల్పిస్తూ, భూగర్భ జలాలకు విఘాతం కలిగిస్తూ, విచ్చలవిడిగా ఇసుకను తవ్వేస్తూ అక్రమా రవాణా చేస్తుంటే, అధికారులు మామూళ్ల మత్తులో నిద్ర నటిస్తున్నారని పెద్దవా చేశారు. కానీ కలెక్టర్‌ని ఆ క్వారీ వైపు వెళ్లకుండా, కనీసం ఆ తవ్వకాలు కనిపించకుండా ముందే సమాచారమిచ్చి పంపించేశారు. కలెక్టర్ ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన వెంటనే మళ్లీ తవ్వకాలు ప్రారంభమైపోయాయి. ఇదేనా అధికారులకు ఉండే చిత్తశుద్ధి? ప్రజల సంపద కొంత మంది వైసీపీ ఇసుక మాఫియా నాయకులు దోచుకుంటుంటే కాపాడాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోరా? ఇసుక మాఫియా దాటికి సమీపంలోని ప్రజలు ఆందోళనలో బతుకుతున్నారు.

రోడ్లన్నీ నాశనం చేశారు, గ్రామాలలో దుమ్ము ధూళితో ప్రజల రోగాల బారిన పడుతుంటే కనీసం వాటరింగ్ కూడా చేయడం లేదని ఆవేదన చెందారు. అయినా అధికారులకు ఆ క్వారీ గురించి తెలియనట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇసుక క్వారీల్లో కార్మికులు లోడింగ్ చేయడం ద్వారా ఉపాధి పొందారని, రైతులు ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తూ ఉపాధి పొందారని అన్నారు. నేడు ఇసుక మొత్తం మాఫియా కనుసన్నల్లోనే పొక్లైన్లు ద్వారా లోడింగ్ చేస్తూ, పెద్ద పెద్ద దంపర్ల ద్వారా రవాణా చేస్తూ, ఇసుక కార్మికులు సన్నకారు రైతుల పొట్ట కొట్టారని అన్నారు.రోడ్లు ధ్వంసం చేసి ఇసుక తవ్వకాలు చేస్తున్నారని. తొట్లవల్లూరు మండలంలో 1000 కోట్లు ఇసుక దోపిడీ చేశారని. మండలంలో ముఖ్యమైన రోడ్లను కూడా వేయలేని అసమర్థత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు.ఇసుక అక్రమాలను అడ్డుకోవలసిన అధికారులు ఇసుక మాఫియాకు, స్మగ్లర్లకు వత్తాసు పలికేలా వ్యవహరించడం తగదని వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు నెక్కలపూడి మురళి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరిపర్తి గోపయ్య ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిరుమామిళ్ల మోహన్ మంజు జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం ఎం దొల నియోజకవర్గం ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి తెలుగు నాని డొక్కు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి చిరు వ్యాపారులకు అండగా నిలిచిన నారా లోకేష్



- 10 మంది వ్యాపారులకు తోపుడు బళ్లు పంపిణీ
- చేయూతనందించిన నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటారని మంగళగిరి పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు అన్నారు. మంగళగిరి పట్టణంలోని 9, 29, 30 వార్డులకు చెందిన పేదవారికి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సొంత నిధులతో తోపుడు బళ్లు తయారు చేయించి స్థానిక నాయకులు ద్వారా బుధవారం ఉచితంగా అందజేయించారు. అద్దె బండ్లు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని, తమకు బళ్లు అందజేయాలని నారా లోకేష్ ని కోరగా వెంటనే స్పందించిన ఆయన నాయకుల చేతుల మీదుగా 10 మందికి ఉచితంగా బళ్లను అందజేయించారు.

తమకు చేయూతనందించిన నారా లోకేష్ కు తోపుడు బళ్లు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దామర్ల రాజు మాట్లాడుతూ.. మంగళగిరి అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే అది నారా లోకేష్ తోనే సాధ్యమన్నారు. మంగళగిరిలో ఎన్నికల స్టంట్ కోసమే వైసీపీ నాయకులు బీసీ కార్డు వాడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడు బీసీలకు సీటు ఇస్తున్నామని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు 2014, 2019 ఎన్నికలలో బీసీలకు ఎందుకు సీటు ఇవ్వలేదని ప్రశ్నించారు. మరో 60 రోజుల్లో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంగళగిరిలో నారా లోకేష్ అత్యధిక మేజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని పేర్కొన్నారు.

## జగన్ పాలనలో మైనార్టీలకు తీరని ద్రోహం : నసీర్



- ఒక్కఛాన్స్ అంటూ మైనార్టీలందరినీ నట్టేట ముంచిన జగన్
- పిడుగురాళ్ల మైనార్టీ ఆత్మీయ సమావేశంలో మహమ్మద్ నజీర్ మండిపాటు

గురజాల (చైతన్యరథం): రాష్ట్రంలో మైనార్టీలను నమ్మించి దగా చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని, జగన్ పాలనలో మైనార్టీలకు తీరని ద్రోహం జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లలో జరిగిన మైనార్టీ ఆత్మీయ సమావేశంలో నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క చాన్స్ ఇవ్వాలంటూ ఎన్నికలకు ముందు హామీల వర్షం గుప్పించిన జగన్... అధికారంలోకి వచ్చాక మైనార్టీలందరినీ నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అమలు చేసిన విదేశీ విద్య పథకాన్ని రద్దు చేశారని, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ నిధులను పూర్తిగా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. దుల్హన్ పథకం కింద రూ.లక్ష ఇస్తామని చెప్పి రెండేళ్ల పాలనలో ఇంత వరకు ఏ ఒక్క ఆడ పిల్లకు ఇవ్వలేదని అన్నారు. ఇమాములు, మౌజన్‌లకు వేతనాలు ఇవ్వకుండా బకాయిలు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. రంజాన్ తోఫాను రద్దు చేసి పేద ముస్లింల పొట్టకొట్టారని అన్నారు. ఎన్నికల్లో మైనార్టీల ఓట్లను పొందేందుకు రూ.1,000 కోట్లతో ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఆ ఊసే ఎత్తకపోవడం వైసీపీ పాలకుల చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏ ఒక్క షాదిఖానాను నిర్మించలేదని, ఉన్న వాటి నిర్వహణను కూడా గాలికి వదిలేశారని, మసీదుల మరమ్మతులు, కబరస్తాల నిర్వహణకు నిధులు కూడా ఆపారని నజీర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో మైనార్టీలంతా ఏకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తద్వారా రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాలు అభివృద్ధికి చొరవ తీసుకోవాలని కోరారు. మైనార్టీ సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇచ్చే ట్రై సైకిళ్లను

# సీజ్ చేయడం దుర్మార్గం

**- అధికారులపై మాజీమంత్రి నారాయణ మండిపాటు**



నెల్లూరు (చైతన్యరథం): నిరుపేదల కోసం ఇచ్చే బ్యాటరీ ట్రై సైకిళ్లను అధికారులు సీజ్ చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదల కష్టాలు నాకు బాగా తెలుసునని... అందుకనే వారి కోసం... నా కుటుంబ సభ్యుల తరపున రూ.25 లక్షలు వ్యయంతో బ్యాటరీ ట్రై సైకిళ్లను ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. బుధవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన... నెల్లూరు నగరంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. టీడీపీ హయాంలో తాము చేసిన అభివృద్ధే తప్ప నగరంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పనిచేపట్టలేదన్నారు. నెల్లూరు నగరం మొత్తాన్ని ఛండీగడ్ మోడల్‌గా తీర్చిదిద్దాలని తాము ఆనాడు ప్లాన్ సిద్ధం చేశామని, కానీ అధికార మార్పిడితో అది జరగలేదన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. కొంత మంది నిరుపేదలు తమకు ట్రై సైకిళ్లు కావాలని అడిగితే పది ట్రై సైకిళ్లను కొనుగోలు చేసి వారి అందించడం జరిగిందని, వాటిని కూడా అధికారులు సీజ్ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల కోడ్ రాకపోయిన తాము అందించిన సైకిళ్లను సీజ్ చేయడం సరైంది కాదన్నారు. సీజ్ చేసిన ట్రై సైకిళ్లను వెంటనే వెనక్కి ఇచ్చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.

అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టాయని, నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రుల్ని, మంత్రుల్ని, ఎమ్మెల్యేలను చూశాను గానీ, శాసనసభలో బూతులు మాట్లాడే వారిని ఇంత వరకు చూడలేదన్నారు. శాసనసభలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని, మంత్రిగా ఉన్న సమయంలో వైసీపీ నేత అనిల్ చర్యలతో నెల్లూరు ప్రజలు తలదించుకునేలా చేశారని అన్నారు.

నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టని వైసీపీ ప్రభుత్వం... నారాయణ పంపిణీ చేసిన ట్రై సైకిళ్లను కూడా సీజ్ చేయడం బాధాకరమన్నారు. కొంతమంది అధికారులు సైతం నాయకులు ఊడిగం చేస్తూ ప్రతిపక్షాలపై లేనిపోని కేసులు పెడుతున్నారని, టీడీపీఅధికారంలోకి వచ్చిన వెంటనే అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇరవై ఏళ్లుగా గుడివాడకు నాని చేసింది శూన్యం



**- నియోజకవర్గం నుంచి కొడాలి నానిని తరిమి కొట్టాలి**

**- పిలుపునిచ్చిన టీడీపీ ఇన్‌ఛార్జ్ వెనిగండ్ల రాము**

గుడివాడ (చైతన్యరథం): గడిచిన ఇరువై ఏళ్లుగా గుడివాడకు కొడాలి నాని చేసింది శూన్యమని, నియోజకవర్గం నుంచి కొడాలి నానిని తరిమికొట్టాలని అప్పుడే నియోజకవర్గం అభ్యుద్ది దిశలో పయనిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. బుధవారం గుడివాడలో నూతనంగా నిర్మించిన ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ కార్యాలయానికి ప్రజా దర్బార్‌గా నామకరణం చేస్తూ- గుడివాడ ప్రజలకు వెనిగండ్ల రాము అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు గుడివాడ అభివృద్ధికి తొలి మెట్టుపడిందని, సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని, కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా తమ కార్యాలయంలో ప్రతి ఒక్కరూ సహాయం పొందవచ్చు అని తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెనిగండ్ల రాము తెలిపారు.

గుడివాడ ప్రజలకు పట్టిన గ్రహణం త్వరలోనే వీడిపోనుందని, గుడివాడకు మంచి రోజులు రాబోతున్నాయని నియోజకవర్గ టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాక్షసుడు, దుర్మార్గుడైన కొడాలి నానిను సాగనంపి, నెహ్రూ చౌక్‌లో వైసీపీని పాతిపెందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కొడాలి నాని వల్ల చనిపోయిన వారి చావులకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు.

నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ... అతి విశాలమైన వాతావరణం, అత్యాధునిక సదుపాయాలతో టీడీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇరవై ఏళ్లుగా ఎమ్మెల్యే నాని ప్రజల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారని అధికారంలో లేకపోయిన ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్న వెనిగండ్ల రాము అందరికి ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ-జనసేన కార్యకర్తలు పాల్గన్నారు.

## టీడీపీలో చేరిన వేమిరెడ్డి సురేంద్రరెడ్డి

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేస్తోందని, ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 లాగేస్తుందని ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని వెంటనే ఇంటికి సాగనంపాలని టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం దేవరపాలెం గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం పసుపుమయం అయిపోయింది. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైసీపీ నేత వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి టీడీపీలో చేరారు. వైసీపీ హయాంలో శ్రీ వేదిగిరి నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి పనిచేశారని, రాజకీయంగా ఆయన మంచి పలుకుబడిందని అలాంటి వ్యక్తి టీడీపీలో చేరడం శుభపరిణామమన్నారు. గత తొమ్మిదేళ్లుగా నియోజకవర్గ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని, ప్రజల మధ్యలోనే ఉంటూ పనిచేస్తున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేయాలి

**- ఈనెల 16న జరిగే గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయండి**

**- రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చ ఆదేశాలతో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఈ నెల 16 న జరిగే గ్రామీణ భారత బంద్, దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేసే నిమిత్తము ఈ రోజు ఉదయం రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డులోని లయన్స్ క్లబ్ ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించి గ్రామీణ భారత్ బంద్ గోడ పత్రికను విడుదల చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని తేవాలని ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన చేయడానికి వస్తున్న పంజాబ్, హర్యాన రైతులపై భాష్పవాయువు గోళాలు, జల ఫిరంగులతో పోలీసులు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు భారతరత్న ఇవ్వడం హర్షణీయమని ఆయన కమిటీ సూచనల మేరకు అన్ని పంటలకు ఉత్పత్తిలో 50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం చేయకపోవడం చాలా దారుణమని, రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలను పునఃపంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గెజెట్ అమలు అయితే శ్రీశైలం ఎగువ భాగాన తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు అమల్లోకి వస్తే శ్రీశైలం దిగువ భాగాన ఆంధ్రప్రదేశ్ లోని అన్ని అనుమతులు ఉన్న ఎస్.ఆర్.బి.సి క్రిందనున్న 2 లక్షలు, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల క్రింద ఉన్న 15 లక్షలు, కృష్ణా డెల్టా క్రింద ఉన్న 13 లక్షలు కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్క నీరు రాక బీడు బారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ తీవ్ర పరిస్థితుల దృష్ట్యా కృష్ణా జలాల పునఃపంపిణీ గెజెట్ ను రద్దు చేయాలని, అలాగే పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితులకు పూర్తి పునరావాసం, నష్ట పరిహారం ఇవ్వటానికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 వ జరిగే గ్రామీణ భారత బంద్ లో రైతులంతా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ సహకారంతో 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు



**– శిక్షణ పొందిన "47"వ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ**

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 47వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ... నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమం నియోజకవర్గ మహిళలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల మహిళల జీవన మనుగడ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం రాజ్యం ఏలుతోందని ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి రాష్ట్రంలోని మహిళలు అంతా ఎదురుచూస్తున్నారన్నారు. మహిళా సంక్షేమం అన్న జగన్ రెడ్డి మహిళా సంహారం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు.

చైతన్యరథం

# ఫ్యాన్స్‌పై రష్మిక ఆగ్రహం



తెలుగు, హిందీ భాషల్లో ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్న రష్మిక మందన గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. బ్లాక్ బస్టర్ హిట్ అయిన యానిమల్ సినిమాతో మరింత పాపులారిటీని సంపాదించుకుంది. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు రష్మిక అసహనం వ్యక్తం చేదింది.

కిషోర్ తిరుమల దర్శకత్వంలో శర్వానంద్, రష్మిక జంటగా వచ్చిన సినిమా ఆడవాళ్లు మీకు జోహార్లు. ఇందులో రాధికా, ఖుష్బూ, ఊర్వశి కీలక పాత్రల్లో నటించారు. 2022లో ప్రేక్షకుల ముందకు వచ్చిన ఈ సినిమా మిశ్రమ స్పందనను సొంతం చేసుకుంది. ఇక ఇందులో రష్మిక నటించడం పట్ల ఓ నెటిజన్ కామెంట్ చేశారు. ఈ సినిమా స్క్రిప్ట్ మీకు నచ్చలేదు. అయినా కిషోర్ తిరుమల, శర్వాల మీద ఉన్న నమ్మకంతో సినిమాకు సంతకం చేసింది అంటూ విచారం వ్యక్తం చేస్తున్న ఎమోజీలను పంచుకున్నారు నెటిజన్.

దీనిపై రష్మిక స్పందిస్తూ.. ఎవరు చెప్పారు మీకు. స్క్రిప్ట్‌పై నాకు నమ్మకం ఉంటేనే సినిమాలు చేస్తానని, ఆ సినిమా బృందంతో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవం. ఇలాంటి నిరాధార వార్తలు ఎక్కడి నుంచి పుడుతాయో ఆశ్చర్యంగా ఉంది అంటూ తలపట్టుకున్న ఎమోజీలతో రష్మిక సమాధానం చెప్పింది.





# వాలంటైన్స్ డే కి సరికొత్త అర్థాన్ని ఇచ్చిన ఉపాసన

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ని ఆయన అభిమానులు ఎంతగా ఆరాధిస్తారో ఆయన ఫ్యామిలీని కూడా అంతే ఇదిగా ఆరాధిస్తారు. ఆయన ఫ్యామిలీకి సంబంధించిన ఏ ఆనందాన్ని అయినా వాళ్ళు తమ ఆనందంగా భావిస్తారు. అలాంటిది ప్రేమకి పవిత్రమైన రోజుగా భావించే వాలంటైన్స్ డే రోజున ఒక పిక్ వస్తే ఇంక అభిమానులకి అంతకు మించిన మధురమైన రోజు ఉంటుందా!

చరణ్ వైఫ్ ఉపాసన వాలంటైన్స్ డే సందర్భంగా ట్విట్టర్‌లో చరణ్ అండ్ క్లీంకార ల కి చెందిన ఒక పిక్ ని షేర్ చేసింది. ఆ పిక్‌లో చరణ్ అండ్ క్లీంకార లు ఒకరి చేయి ఒకరు పట్టుకొని ఉన్నారు. ఉపాసన ఆ పిక్‌కి చరణ్ క్లీంకారల బంధం ఎప్పటికి నిలిచిపోతుందని అర్థం వచ్చేలా కొన్ని ఈమోజీలనీ కూడా పంచుకుంది. ఇప్పుడు ఈ పిక్ సోషల్ మీడియాని ఒక కుదుపు కుదుపుతుంది. తను అలా షేర్ చేసిందో లేదో మెగా ఫ్యాన్స్ అందరు ఆ మధురమైన పిక్‌ని చూసి మురిసిపోతున్నారు. అలాగే చరణ్ క్లీంకారల బంధం ఎప్పటికి నిలిచిపోతుందని అర్థం వచ్చేలా కామెంట్స్ కూడా చేస్తున్నారు. పనిలో పనిగా ఉపాసన చెర్రీలకి వాలంటైన్స్ డే శుభాకాంక్షలు కూడా చెప్తున్నారు. అలాగే ఇప్పుడు ఆ పిక్ సొసైటీలో ఒక కొత్త ట్రెండ్‌ని కూడా క్రియేట్ చేస్తుంది. ప్రేమ అనేది ఎంతో పవిత్రమైనదని ఆ ప్రేమ యొక్క రూపాలు చాలా గొప్పవని ఒక తండ్రి కూతురు మధ్య ఉండే ప్రేమ కన్నా గొప్పది ఏమి ఉండదని చెప్పినట్టయింది. అలాగే వాలంటైన్స్ డే తండ్రి కూతురు ప్రేమకి చిహ్నం అని కూడా చెప్పినట్టయింది.

# ఒక రోజు ముందుగానే రాజధాని ఫైల్స్..




ఎవరు ఎన్ని ఆటంకాలు కలిగించినా మంచి కంటెంట్‌తో తెరకెక్కిన సినిమాని ఎవరు ఆపలేరని మరోసారి నిరూపించిన చిత్రం రాజధాని ఫైల్స్. ఫిబ్రవరి 15న విడుదల కాకుండా ఆపాలని కొంత మంది ప్రయత్నించారు. కానీ అప్పుడు ఒక రోజు ముందుగానే రాజధాని ఫైల్స్ థియేటర్స్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది.

రాజధాని ఫైల్స్ 14న బుధవారం ప్రపంచ వ్యాప్తంగా ప్రీమియర్ షోలతో థియేటర్స్‌లో ఒక నవ శకానికి నాంది పలకింది. కర్నూల్, కడప, అనంతపురం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు, విజయవాడ ఇలా అన్ని చోట్ల ప్రీమియర్ షోస్‌తో రాజధాని ఫైల్స్ తన సత్తా చాటింది.

రాజధాని కోసం భూములిచ్చిన రైతుల ఆర్తనాదాన్ని ప్రపంచానికి తెలియచెయ్యాలనే ఉద్దేశంతో రాజధాని ఫైల్స్ తెరకెక్కింది. నేటికీ ఆ ప్రాంతంలో రైతులు ఎందుకు నిరాహార దీక్ష చేస్తున్నారు? వాళ్ళకి జరిగిన అన్యాయం తాలూకు ఖరీదు ఎంత? వాళ్ళు ఎన్నాళ్ళుగా పోరాటాలు చేస్తున్నారు? ఆ పోరాటాల్లో వాళ్లకి జరిగిన అన్యాయాలు ఏంటి అవమానాలు ఏంటి? ఇలాంటి వాటన్నింటికి రాజధాని ఫైల్స్ సమాధానం చెప్పనుంది. సీనియర్ నటి నటులైన వినోద్ కుమార్, వాణి విశ్వనాథ్ ప్రధాన పాత్రలని పోషించిన ఈ చిత్రంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు అందరు నటించడం విశేషం.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా..

# రోహిత్ శర్మ తొలగింపుపై అభిమానుల ఆగ్రహం



ముంబయి ఇండియన్స్ జట్టు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించడంతో ఆయన అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహిత్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించిన గంట వ్యవధిలోనే.. ఆ జట్టు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను 4 లక్షల మంది అభిమానులు వీడారు.. గుజరాత్ కెప్టెన్‌గా ఉన్న పాండ్యను ముంబయికి రికార్డు స్థాయి ధర చెల్లించి మరీ తీసుకురావడంపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కామెంట్లు పెట్టారు.

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు కెప్టెన్సీలో మార్పులు చేసి ముంబయి ఇండియన్స్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఐదు టైటిళ్లను అందించిన రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను సారథిగా నియమించింది. ముంబయి కోచ్ మార్క్ బౌచర్ వ్యాఖ్యలు, రోహిత్ శర్మ భార్య రితికా సోషల్ మీడియాలో పోస్టులు వైరల్గా మారాయి. హిట్‌మ్యాన్ అభిమానులు కూడా ఆ జట్టు నిర్ణయాన్ని తప్పుబట్టారు. అయితే, క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ మాత్రం ముంబయికి మద్దతుగా నిలిచాడు. కెప్టెన్ను మార్చడానికి గల కారణాలపై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

రోహిత్‌కు 36 ఏళ్లు ఉండడంతో యంగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా జట్టులోకి తీసుకరావడంతో పాటు కెప్టెన్‌ను చేశారని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే రోహిత్ శర్మ టీమిండియాకు మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా ఉండడంతో అతడి ఒత్తిడి ఉంటుందని, ఒత్తిడి తగ్గించడానికే కెప్టెన్సీ నుంచి తొలగించారని పేర్కొన్నాడు. దీంతో రోహిత్ శర్మ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడంతో ఎంఐ జట్టుకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. టాప్ ఆర్డర్ పరుగులు రాబడితే జట్టుకు కలిసి వస్తుందని తెలియజేశారు. హార్దిక్ పాండ్య మూడు లేదా ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయగలడు. అప్పుడు ముంబయి ప్రతి మ్యాచ్‌లోనూ 200పైగా స్కోరు చేసే అవకాశాలు మెండుగా ఉంటాయి" అని గావస్కర్ తెలిపాడు.

# టాప్ ర్యాంక్‌లో మహమ్మద్ నబీ



ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్, అఫ్గానిస్థాన్ ప్లేయర్ మహమ్మద్ నబీ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో మహమ్మద్ నబీ దుమ్మురేపాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దాదాపు 1,739 రోజులపాటు టాప్ ర్యాంక్‌లో ఉన్న షకిబ్ అల్ హసన్‌ను అధిగమించి నబీ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దాంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న ఓల్డెస్ట్ ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. 39 ఏళ్ల ఒక నెల వయసులో మహమ్మద్ నబీ ఈ ఫీట్ సాధించాడు. పెద్ద వయసులో అగ్రస్థానం. దక్కించుకున్న ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం నబీ 39 ఏళ్ల 43 రోజుల వయసులో టాప్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. అంతకుముందు 2015లో తిలకరత్నె దిల్షాన్ (38 ఏళ్ల 8 నెలలు) పేరిట ఈ రికార్డు ఉండేది. గతంలో అఫ్గాన్ ప్లేయర్లు రషీద్ ఖాన్, ముజీబ్ రహ్మాన్ కూడా ఐసీసీ ర్యాంకుల్లో అగ్రస్థానం సాధించినవారే.

బౌలర్ల జాబితాలో కేశ్ మహరాజ్ (716) అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ తరఫున మహమ్మద్ సిరాజ్ (678), జస్ప్రీత్ బుమ్రా (665) నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. వన్డే బ్యాటర్ల విభాగంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ (824) టాప్ర్యాంకులో ఉన్నాడు. శుభ్మన్ గిల్ (801), విరాట్ కోహ్లి (768), రోహిత్ శర్మ (146) వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకుల్లో భారత్ నుంచి విరాట్ కోహ్లి (760) మాత్రమే టాప్-10లో ఉన్నాడు. ప్రస్తుతం ఏడో ర్యాంకులో నిలిచాడు. బౌలింగ్ జాబితాలో జస్ప్రీత్ బుమ్రా (881) అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో భారత స్పిన్ ద్వయం రవీంద్ర జడేజా (416), రవి చంద్రన్ అశ్విన్ (326) తొలి రెండు ర్యాంకుల్లో ఉన్నారు.

# మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైన టీమిండియా..



ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. 10 రోజుల విశ్రాంతి అనంతరం గురువారం నుంచి రాజ్‌కోట్ వేదికగా ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో పర్యాటక ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే ఇరు జట్లు రాజ్‌కోట్ చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టాయి. విజయం కోసం వ్యూహాలు రచిస్తున్నాయి.

వైజాగ్ టెస్ట్‌లో సాధించిన గెలుపు ప్రదర్శననే ఈ మ్యాచ్‌లోనూ కొనసాగించాలని టీమిండియా భావిస్తుండగా.. సీనియర్ల గైర్హాజరీలో బరిలోకి దిగుతున్న ఆతిథ్య జట్టును ఓడించాలని ఇంగ్లండ్ పట్టుదలతో ఉంది. చివరి మూడు టెస్ట్‌లకు విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ దూరమవ్వగా.. మూడో టెస్ట్ నుంచి రాహుల్ తప్పుకున్నాడు. దాంతో టీమిండియా కుర్రాళ్లతో బరిలోకి దిగే పరిస్థితి నెలకొంది. రోహిత్, జైస్వాల్ ఓపెనర్లుగా బరిలోకి దిగనుండగా.. శుభ్‌మన్ గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. నాలుగో స్థానంలో గత మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన రజత్ పటీదార్ ఆడనుండగా.. ఐదో స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. ఆరోస్థానంలో యువ వికెట్ కీపర్ ధృవ్ జురెల్ అరంగేట్రం చేయనున్నాడు.

# రైతుల 'ఢిల్లీ చలో' కార్యక్రమంలో ఉత్కంఠ

- మరోసారి అన్నదాతలపై బాష్పవాయు ప్రయోగం
- శంభు సరిహద్దు వద్ద మోహరించిన పోలీసులు
- పంజాబ్ నుండి ఇంకా వస్తున్న ట్రాక్టర్లు
- చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వం





**ఢిల్లీ:** తమ డిమాండ్ల సాధన కోసం అన్నదాతలు చేపట్టిన ట్రాక్టర్‌ల మహా యాత్ర 'ఢిల్లీ చలో' కార్యక్రమంలో ఇంకా ఉత్కంఠ నెలకొని ఉంది. పంజాబ్, హర్యానా మధ్య గల శంభు సరిహద్దు వద్ద పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు మొహరించాయి. మరోవైపున అన్నదాతల ట్రాక్టర్లతో సహా వచ్చి అక్కడ ఉండి నిరసన తెలుపుతున్నారు. ఇప్పటికే వేలాది మంది శంభు సరిహద్దు వద్దకు చేరుకోగా ఇంకా పెద్ద సంఖ్యలో రైతులు పంజాబ్ నుండి బయల్దేరి వస్తున్నారు. వీరిని అడ్డుకునేందుకు హర్యానా గ్రామాల్లో పోలీసులు కందకాలు తవ్వారు. కాగా బుధవారం నాడు మరోమారు సరిహద్దు దాటేందుకు రైతులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. డ్రోన్ల ద్వారా స్మోక్ బాంబులను వదిలారు. డ్రోన్లను రైతులు పంతగులు ఎగురవేసి అడ్డుకున్నారు. మంగళవారం శంభు సరిహద్దు వద్ద రణరంగం చోటుచేసుకుంది. పోలీసులు వేసిన కంచెను దాటుకోని వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు పెద్ద ఎత్తున టియర్‌గ్యాస్, లాఠీ ఛార్జ్ చేశారు. పరస్పర ఘర్షణల్లో అటు రైతులు, ఇటు పోలీసులు ఇద్దరూ గాయపడ్డారు. బుధవారం నాడు కూడా రైతులు కంచె దాటేందుకు ప్రయత్నించారు. కొద్ది పాటి ఘర్షణే చోటుచేసుకుంది.

ఆందోళనల్లో పాల్గొనేందుకు మరింత మంది రైతులు రానున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు గ్రామాల మీదుగా పెద్ద వాహనాలు వెళ్లకుండా అధికారులు రోడ్డుపై కందకాలు తవ్వారు. ఢిల్లీలో 144 సెక్షన్ అమలు, రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్ల ఏర్పాటు నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దుకు చేరుకున్న రైతులు రాత్రంతా రోడ్లపైనే గడిపారు. ఆందోళనల్లో పాల్గొనేందుకు వచ్చిన వారి కోసం బుధవారం ఉదయం టీ, అల్పాహారాన్ని వడ్డించారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా... తమ డిమాండ్లు నెరవేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని రైతు సంఘాల నాయకులు తెలిపారు. అయితే, రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని, వాటిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని వారికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న అవార్డు గ్రహీత స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల ఆందోళనలపై స్పందించారు. "తమ డిమాండ్ల పరిష్కారం కోసం 'ఢిల్లీ చలో' చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయి. వాళ్లేం నేరస్థులు కాదు, అన్నదాతలు. వారితో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని తెలిపారు.

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అర్జున్ ముండా తెలిపారు. బుధవారం మరోసారి పంజాబ్ నుంచి హరియాణాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "చర్చలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని రైతు సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. వారి ఆందోళనల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి" అని మంత్రి తెలిపారు. మరోవైపు 'ఢిల్లీ చలో' కార్యక్రమంలో పాల్గొనే రైతులపై కొందరు తప్పుడు అభిప్రాయాలను కలగజేస్తున్నారని రైతు సంఘం నాయకుడు సర్వణ్ సింగ్ పంధేర్ తెలిపారు. కేంద్రంతో ఘర్షణ పడేందుకు తాము రాలేదన్నారు. ప్రధాని మోదీ పెద్ద మనసుతో ఎమ్‌ఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆహ్వానంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆందోళనలో భాగంగా గాయపడిన రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందన్న ఆయన, రైతులపై దాడిని ఖండించారు. వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

## రాజ్యసభ ఎన్నికలకు సోనియా గాంధీ నామినేషన్

- రాజస్థాన్‌లో నుండి బరిలోకి
- ఇక ప్రియాంకకు రాయబరేలీ లోక్‌సభ స్థానం



**జైపూర్:** రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ బుధవారం నామినేషన్ వేశారు. రాజస్థాన్ రాష్ట్రం నుండి ఈమె బరిలో నిలుస్తున్నారు. ఇక్కడ మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఒక దాంట్లో కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలవనుంది. ఆ ఒక్క స్థానంలో 77 ఏళ్ల సోనియా గాంధీ పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలీ లోక్‌సభ స్థానం నుండి ఎంపీగా ఉన్న సోనియా గాంధీ వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆమె రాజ్యసభ ఎన్నికల రేసులో నిలిచారు. మన్మోహన్ సింగ్ పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో ఆమె రాజ్యసభకు వెళ్తున్నారు. కాగా రాయబరేలీ స్థానం నుండి ఈసారి ప్రియాంకా గాంధీ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. సోనియాగాంధీ రాజ్యసభకు నామినేషన్ వేసిన సందర్భంగా ఆమె వెంట రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, పీసీసీ చీఫ్ గోవింద్ సింగ్ డోటట్రా, అసెంబ్లీలో విపక్ష నేత టికారాం జులీ తదితరులు హాజరయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు పార్టీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీలోని విపక్ష లాబీలో సోనియాగాంధీ సమావేశమయ్యారు. రాజ్యసభ ఎన్నికలు, తన అభ్యర్థిత్వానికి మద్దతుపై ఈ సమావేశంలో ఆమె చర్చించారు. ఇప్పటి వరకు సోనియా గాంధీ ఐదు సార్లు లోక్‌సభకు ఎన్నికవ్వగా రాజ్యసభ ఎన్నికల్లో గెలిస్తే మాత్రం మొదటిసారి అవుతుంది.

## కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు

- 19న విచారణకు రావాలని ఆదేశం



**ఢిల్లీ:** మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 19వ తేదీన ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటి వరకు ఐదుసార్లు ఈడీ సమన్లు జారీ చేయగా..ఐదు సార్లూ కేజ్రీవాల్ విచారణకు డుమ్మా కొట్టారు. ఈడీ సమన్లు నేపథ్యంలో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. పదే పదే విచారణకు కేజ్రీవాల్ డుమ్మా కొట్టడడంతో ఈడీ కోర్టును ఆశ్రయించింది. శనివారం నాడు విచారణకు హాజరయ్యి వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలు మంచివేనని, ఈడీ సమన్లు ఎలా చట్ట విరుద్ధమో వివరించే అవకాశం తమకు కలుగుతుందని ఆప్ వర్గాలు తెలిపాయి. రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపి కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిందని, అందుకే తప్పుడు కేసుల్లో ఇరికించాలని చూస్తోందని, దీన్ని న్యాయపరంగా ఎదుర్కొంటామని ఆప్ వర్గాలు అంటున్నాయి.

## కాంగ్రెస్ పార్టీలో విలీనం లేదు : సుప్రియా సూలే



**ముంబయి:** శరద్ పవార్ నేతృత్వంలోనే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అవుతుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ నేతలు క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీని ఏ రాజకీయ పార్టీలో విలీనం చేసే ఆలోచన లేదని ఎంపీ, ఎన్‌సీపీ నేత సుప్రియా సూలే స్పష్టం చేశారు. పవార్ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. మహా వికాస్ అఘాడి కూటమిలో భాగంగా శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. తమ వర్గం ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాబోదని.. మహా వికాస్ అఘాడి కూటమిలో భాగంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని సుప్రియా తెలిపారు. శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు అనిల్ దేశ్‌ముఖ్, రాజేశ్ తోపే, ఎంపీలు అమోల్ కోల్హే, శ్రీనివాస్ పాటిల్‌తో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్‌సీపీ విలీనం వార్తలను ఆ పార్టీ నేత ప్రశాంత్ జగ్‌తాప్ తోసిపుచ్చారు. అందుకు ఎలాంటి అవకాశం లేదని.. ఈ విషయంలో ఎలాంటి చర్చలు జరుగలేదని స్పష్టం చేశారు. కొత్త ఎన్నికల గుర్తు ఎంపికపై నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కొత్త గుర్తు, పేరుతో ప్రజల్లోకి వెళ్లనున్న ప్రశాంత్ జగ్‌తాప్ వెల్లడించారు. రాజ్యసభ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం సమావేశం నిర్వహించామని, అలాగే నెల 24న పుణేలో జరిగే ఇండియా కూటమి ర్యాలీపై చర్చించినట్లు జగ్‌తాప్ తెలిపారు. ఇదిలా ఉండగా.. గత ఏడాది జూలైలో అజిత్ పవార్ ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో కలిసి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరడంతో ఎన్‌సీపీలో చీలక ఏర్పడింది. ఈ నెల 6న అజిత్ పవార్ వర్గమే నిజమైన ఎన్‌సీపీ అని ఎన్నికల కమిషన్ పేర్కొంది. అజిత్ పవర్ వర్గానికి గడియారం గుర్తు సైతం కేటాయించింది. ఈసీ నిర్ణయాన్ని శరద్ పవార్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

## ఒకే దేశం-ఒకే ఎన్నికకు మేం వ్యతిరేకం



- తమిళనాడు అసెంబ్లీ తీర్మానం - డీలిమిటేషన్ ప్రక్రియకూ వ్యతిరేకం

**చెన్నై:** ఒక దేశం-ఒక ఎన్నిక అంటూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు అసెంబ్లీ ఖండించింది. దీనికి వ్యతిరేకంగా తీర్మానం చేసింది. భారత దేశంల లాంటి సువిశాల దేశంలో దేశం, రాష్ట్రాలకు విడివిడిగా ఎన్నికలు జరుగతాయని, ఒకేసారి ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు తూట్లు పొడవడమేనని తీర్మానంలో పేర్కొన్నారు. దీంతోపాటు 2026 జనభా ప్రాతిపదికన చేపట్టబోయే డీలిమిటేషన్ ప్రక్రియను కూడా ఆపేయాలంటూ మరో తీర్మానాన్ని కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ సభలో ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ అసాధ్యమైనదే కాక రాజ్యాంగ విరుద్ధమైందని అన్నారు.

దేశంలో లోక్‌సభ, వివిధ రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తన ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేసింది. ఈ కమిటీ జమిలీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సలహాలు, సూచనలు కేంద్ర ప్రభుత్వానికి ఇస్తుంది. ఇప్పటికే ఈ కమిటీ వివిధ రంగాల నిపుణులతో సంప్రదింపులు చేస్తోంది. జమిలీ ఎన్నికలకు లా కమిషన్ సిఫార్సులు కూడా చేసింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని ఇటీవల ఎన్నికల సంఘం కూడా తెలిపింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి.

ఒకేసారి దేశవ్యాప్తంగా అటు పార్లమెంట్ కు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని ప్రతిపక్ష నేతలు ఘాటు విమర్శలు చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు అధికరణలను సవరించాల్సి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ రాజ్యసభలో వెల్లడించారు. ఈ పరిస్థితుల నడుమ ఒకే దేశం-ఒకే ఎన్నికలు విధానాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయడం గమనార్హం.

# అబుధాబీలో హిందూ దేవాలయాన్ని ప్రారంభించిన మోదీ



**అబుధాబీ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని నగరం అబుధాబీ సమీపంలో నిర్మించిన హిందూ ఆలయాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆయన యూఏఈకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బోచాసనవాసీ అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయంలో పూజారులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూ దేవతలకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని మోదీని చూసేందుకు భారత పౌరులు పెద్దఎత్తున తరలి వచ్చారు. వారికి అభివాదం తెలియజేశారు. బాలీవుడు నటుడు అక్షయ్ కుమార్, ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దుబాయ్ - అబుధాబీ మార్గంలోని షేక్ జాయెద్ హైవే పక్కన ఈ ఆలయాన్ని నిర్మించారు. యూఏఈ ప్రభుత్వమిచ్చిన 27 ఎకరాల భూమిలో 2019లో నిర్మాణాన్ని ప్రారంభించగా.. రాజస్థాన్, గుజరాత్‌ల నుంచి వచ్చిన నిపుణులు దాదాపు మూడేళ్లు శ్రమించి ఈ అద్భుత కట్టడంలో భాగస్వాములయ్యారు. దుబాయ్‌లో మరో మూడు హిందూ ఆలయాలున్నా, ప్రధాని ప్రారంభించిన అబుధాబీ మందిరం గల్ఫ్ ప్రాంతంలోకెల్లా అతి పెద్దది. అరబ్ ఎమిరేట్స్‌లోని ఏడు ఎమిరేట్లకు ప్రతీకగా ఈ ఆలయానికి ఏడు గోపురాలు ఉంటాయి. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాయిని నిర్మాణంలో వినియోగించారు. దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆలయానికి రెండు వైపులా భారత్ నుంచి భారీ కంటైనర్లలో తీసుకువచ్చిన పవిత్ర గంగా, యమునా నదీజలాల ప్రవాహాన్ని ఏర్పాటు చేశారు. ఇది వారణాసి ఘాట్లను తలపించేలా ఉంది.



## యుద్ధంలో ఓడితే పుతిన్‌ను చంపేస్తారు



### - ఎలన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్: ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని కొనసాగించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పైన చాలా ఒత్తిడి ఉందని, ఒక వేళ ఆ యుద్ధంలో ఓడినా, యుద్ధాన్ని ఆపినా పుతిన్‌ను హతమారుస్తారని టెస్లా, స్పేస్ ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడిపోదని అన్నారు. తన ప్రాణానికి ప్రమాదం ఉండడంతో గెలిచేంత వరకు పుతిన్ యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంటాడని అన్నారు. 'ఎక్స్' స్పేసెస్ వేదికపై రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులతో జరిగిన చర్చలో మస్క్ ఈ అభిప్రాయాలను వెలిబుచ్చారు. తన ఈ వ్యాఖ్యల నేపథ్యంలో చాలా మంది తనను విమర్శిస్తున్నారని, కానీ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఉక్రెయిన్‌లో రష్యా ఓడిపోయే అవకాశమే లేదని, అలాగే యుద్ధంలో గెలవాలని ఉక్రెయిన్ ఆలోచించడం మూర్ఖత్వమే అవుతుంది, ఎక్కువ కాలం యుద్ధాన్ని కొనసాగిస్తే ఉక్రెయిన్‌కు భారీ నష్టం జరిగే అవకాశముందని చెప్పారు. యుద్ధంలో తాము ఉక్రెయిన్ వైపునే ఉన్నామని, అయితే రెండు వైపుల ప్రాణ నష్టం ఆగాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. రష్యాను అణగత్రొక్కడానికి తమ కంపెనీ చేసినట్లుగా మరో కంపెనీ చేయలేదని చెప్పారు. రష్యా అంతరిక్ష ప్రాజెక్టుల నుండి తాము తప్పుకుంటున్నది గుర్తు చేశారు. అలాగే ఉక్రెయిన్‌కు స్టార్‌లింక్ సంకేతాలను అందిస్తున్నామని, ఉక్రెయిన్‌కు యుద్ధంలో ఇది చాలా ఉపయోగపడుతోందని చెప్పారు.

## 800 మంది ఉద్యోగులను తొలగించిన అమెరికా మీడియా గ్రూపు పారమౌంట్ గ్లోబల్

Paramount

**వాషింగ్టన్:** ప్రముఖ అమెరికా మీడియా గ్రూపు పారమౌంట్ గ్లోబల్ తన ఉద్యోగుల్లో 800 మందిని తొలగించింది. మొత్తం తన ఉద్యోగుల సంఖ్యలో 3 శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు మంగళవారం ఇంటర్నెల్ మెమోలో పారామౌంట్ గ్లోబ్ సిఈఓ బాబ్ బాకిష్ పేర్కొన్నారు. పారమౌంట్ సంస్థ ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు ఆదాయాలు పెంచుకోవడానికి ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ఈ మీడియాగ్రూపు కింద పారమౌంట్ పిక్చర్స్ మూవీ స్టూడియోతోపాటు సిబిఎస్ న్యూస్, ఎంటీవీ, కామెడీ సెంట్రల్, నికిల్ ఓడియన్, బ్రిటన్‌కు చెందిన ఛానల్ 5 వంటి టీవీ నెట్‌వర్క్, స్ట్రీమింగ్ యాప్‌లు అయిన పారమౌంట్ ప్లస్, ప్లూటో ఉన్నాయి. ఈ సంస్థలో 37 దేశాల్లో 24,500 మంది ఫుల్ అండ్ పార్ట్ టైమ్ ఉద్యోగులు, వివిధ ప్రాజెక్టుల కింద 5,800 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ నిర్ణయం కాస్త కష్టపెట్టేదేఅని, కానీ కంపెనీ భవిష్యత్ రీత్యా తీసుకోక తప్పలేదని బాబ్ బాకిష్ పేర్కొన్నారు.

## దక్షిణ కొరియా అధ్యక్షుడి సన్నిహితుడి ఈ-మెయిల్ హ్యాక్

### - సమాచారాన్ని దొంగలించిన ఉత్తర కొరియా

**సియోల్:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సన్నిహిత సిబ్బందిలో ఒకరి ఈమెయిల్ ఖాతాను ఉత్తర కొరియా హ్యాక్ చేసింది. గతేడాది నవంబర్‌లో యోల్ యూకే పర్యటన నాటి వరకు దీని నుంచి సమాచారం చౌర్యం కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని సియోల్ అధికారులు కూడా ధ్రువీకరించారు. సదరు సిబ్బంది వ్యక్తిగత ఈమెయిల్‌ను అధికారిక కార్యక్రమాల కోసం వినియోగించాడని వెల్లడించారు. అధ్యక్షుడి పర్యటన వివరాలు మొత్తం ముందుగానే హ్యాకర్లకు చేరినట్లు వెల్లడించారు. స్థానిక పత్రికలు మాత్రం అధ్యక్షుడు యోల్ పంపించిన రహస్య సందేశాల వివరాలు కూడా హ్యాకర్లు తస్కరించినట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విషయాన్ని అధ్యక్ష కార్యాలయం ధ్రువీకరించలేదు. ఉ.కొరియా సైబర్ బృందాలు తొలిసారి ద.కొరియా అధ్యక్ష బృందంలోని కీలక వ్యక్తి వివరాలను దక్కించుకోగలిగాయి. మరోవైపు దీనిపై యోల్ కార్యాలయం స్పందించింది. అధ్యక్ష కార్యాలయ భద్రతా వ్యవస్థ బాగానే పనిచేస్తోందని పేర్కొంది. "నియమాలను పాటించడంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన చోటు చేసుకొంది. సదరు వ్యక్తి అధికారిక కార్యకలాపాలకు కమర్షియల్ ఈమెయిల్‌ను వాడాడు" అని ఒక




ప్రకటనలో పేర్కొంది. ఉత్తర కొరియా వద్ద శక్తిమంతమైన సైబర్ బృందాలున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశానికి విదేశీ మారకద్రవ్యం రాక చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఇక్కడి హ్యాకర్లు ప్రపంచ వ్యాప్తంగా సంస్థలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడుతుంటారు. ఈ బృందాలు 2016లో ఏకంగా 8 బిలియన్ దాలర్లను చోరీ చేశాయి. ఈ హ్యాకర్లను వాడి ఆయుధ రహస్యాలను కూడా ఉత్తరకొరియా చోరీ చేస్తుంది. తాజాగా హ్యాక్ కారణంగా తమ దేశాధ్యక్షుడి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ద.కొరియా అధికారులు చెబుతున్నారు.

## అమెరికాలో భారతీయ కుటుంబం అనుమానాస్పద మృతి

### - కుటుంబ కలహాలే కారణం? - ఇటీవలే విడాకులకు దరఖాస్తు



**కాలిఫోర్నియా:** అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భారతీయ కుటుంబం అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. కుటుంబంలోని భార్యభర్తలతో పాటు, నాలుగేళ్ల వయస్సు కల్గిన ఇద్దరు పిల్లలూ మృతి చెందారు. కేరళకు చెందిన ఆనంద్ సుజాత్, ఆయన భార్య ఆలిస్ బెంజిగర్, వారి ఇద్దరు పిల్లలుగా మృత దేహాలను గుర్తించారు. ఆ ఇంటి నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటిలోని అన్ని తలుపులు మూసి ఉన్నాయి. ఒక్క కిటికీ మాత్రం తెరిచి ఉంది. దాంట్లో నుండి పోలీసులు లోపలికి వెళ్లారు. వారి బాత్‌రూమ్‌లో దంపతుల శవాలు కనిపించాయి. వారిపై తుపాకీ గాయాలు ఉన్నాయి. పక్కనే 9ఎంఎం తుపాకీ, తూటాలను స్వాధీనం చేసుకున్నారు. బెడ్‌రూమ్‌లో పిల్లల శవాలు కనిపించాయి. వారిపై ఎటువంటి గాయాలు లేవు. అంటే వారికి విష ప్రయోగం చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవలే ఆనంద్ సుజాత్ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కుటుంబ కలహాలే ఆ మరణాలకు కారణమై ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆనంద్ సుజాత్ తొమ్మిదేళ్ల క్రితం అమెరికాకు వచ్చాడు. మెటా,గూగుల్ వంటి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పని చేశారు. లాగిట్స్ అనే కృత్రిమ మేధ కంపెనీని ఇటీవలే స్వంతంగా ప్రారంభించారు. ఆనంద్ సుజాత్ కొద్ది కాలం క్రితమే 18 కోట్ల రూపాయల పెట్టి కొత్త బంగ్లాను కొనుగోలు చేశారు. ఇప్పుడు అదే బంగ్లాలో మరణించారు.

## హమాస్ అగ్రనేత ఆచూకీ వీడియో విడుదల

**గాజా:** హమాస్ అగ్రనేత, ఇజ్రాయెల్‌పై దాడుల వెనుక మాస్టర్ మైండ్ యాహ్యా సిన్వర్ ఆచూకీని తెలిపే వీడియోను ఐడీఎఫ్ దళాలు విడుదల చేశాయి. సిన్వర్ దక్షిణా గాజాలోని ఖాన్‌యూనిఎస్ ప్రాంతంలోని సొరంగాల నెట్‌వర్క్‌లో ఆయన ఉన్నట్లు ప్రకటించాయి. ఒక సొరంగంలో సిన్వర్ తన కుటుంబం, సోదరుడుతో కలిసి నడుస్తున్న వెళ్తున్న వీడియోను ఐడీఎఫ్ విడుదల చేసింది. సొరంగాల్లో ఉన్న సీసీటీవీల ద్వారా ఈ ఫుటేజ్‌ను సంపాదించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. అక్టోబర్ ఏడు నాటి దాడులకు సిన్వరే మాస్టర్ మైండ్ అని చెబుతున్న ఇజ్రాయెల్ అతణ్ని పట్టుకోవడం కోసమే ఈ యుద్ధం చేస్తోంది. తమకు లభించిన వీడియో దృశ్యాలు అక్టోబర్ 10వ తేదీ నాటివని ఐడీఎఫ్ ప్రతినిధి డానియల్ హగారి తెలిపారు. ఇజ్రాయెల్‌పై దాడి చేయగానే అతను అక్కడ నుండి సొరంగ మార్గాల ద్వారా సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు హగారి చెప్పారు. ఓ సమాధి కింద ఉన్న ఈ సొరంగంపై తమ దళాలు ఇప్పటికే దాడులు చేశాయని, అక్కడ బెడ్‌రూమలు ఉన్నాయని, సిన్వర్‌ను పట్టుకునే వరకు తమ వేట కొనసాగుతుందని తెలిపారు. డిసెంబర్‌లో ఒక సారి సిన్వర్ ఇంటిని ఐడీఎఫ్ బలగాలు చుట్టుముట్టాయి. కానీ, నాడు తప్పించుకున్నాడు. ఇప్పటికే ఐడీఎస్ వద్ద అతడికి సంబంధించిన



తాజా సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు సమాచారం. అతడికి అత్యంత సమీప బంధువులు, కీలక వ్యక్తులను ఈ నెల ఐడీఎఫ్ బలగాలు అరెస్టు చేశాయి. వీరిలో హమాస్ రఫా బ్రిగేడ్ అధిపతి కూడా ఉన్నారని హగారీ వెల్లడించారు. హమాస్ మరో అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హజెం హనియే ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మృతి చెందినట్లు సమాచారం. శనివారం జరిగిన వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియా తో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వచ్చాయి.